ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 10.11.2025 | సంపుటి :12 సంచిక : 110 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv JANAMSAKSHI
JANAMSAKSHI TV

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## దేశాన్ని విభజించేందుకు భాజపా, ఆరెస్సెస్‌ల కుట్ర

**ఓట్ల చోరీని అడ్డుకుంటే.. బీహార్‌లో మాదే అధికారం: రాహుల్**

పాట్నా(జనంసాక్షి):భాజపా,ఆరెస్సెస్‌లు దేశాన్ని విభజించేందుకు యత్నిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. 'ఇండియా' కూటమి మాత్రం దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు కృషి చేస్తోందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజు కిషన్‌గంజ్‌లో నిర్వహించిన సభలో ఈమేరకు ప్రసంగించారు. రాష్ట్రంలో ఓట్ల చోరీని అడ్డుకుంటే.. 100 శాతం 'ఇండియా' కూట మిదే అధికారమని పేర్కొన్నారు."కర్ణాటక, మహా రాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీపై ఆధారాలు చూపించాం. కానీ.. ప్రధాని మోదీ కేంద్ర మంత్రి అమిత్ షా సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌లు సమాధానం ఇవ్వలేక పోయారు. ఎందుకంటే.. వాస్తవాలన్నీ ఇప్పుడు ప్రజల ముందుకు వచ్చాయి. మోదీ, అమిత్ షాలు దేశంలో ఎక్కడికెళ్లినా.. చివరకు 'ఓట్ల చోరీ' విషయంలో దొరికిపోతారు" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఓట్ల చోరీని అడ్డుకుంటే బిహార్‌లో 'ఇండియా' కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.

మిగతా 2లో..

# నక్సలైట్ల ఆలోచనా విధానాన్నే అమలు చేస్తున్నాం

## దున్నేవాడికే భూమి ఇచ్చాం

- అభివృద్ధి నమూనా కాంగ్రెస్ ఎజెండా
- జూబ్లీహిల్స్‌లో మా గెలుపు ఖాయం



"బీజేపీ, బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధం. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ తెచ్చుకుంటే బీజేపీ దేశం మొత్తం గెలిచినట్లే. మరో 8 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం.నేను చెప్పేది రాసి పెట్టుకోండి. 2034 జూన్ వరకూ కాంగ్రెస్సే అధికారంలో ఉంటుంది. జూబ్లీహిల్స్ నియోజవర్గానికి ఏటీసీ మంజూరు చేస్తాం.ఫార్ములా వన్ కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయడానికి గవర్నర్ అనుమతి కోరాం. 3 నెలలు గడుస్తున్నా అందుకు అనుమతి ఇవ్వలేదు. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించినా ఇంతవరకూ ఆ సంస్థ ఎందుకు విచారణ ప్రారంభించలేదు.. - సీఎం రేవంత్

- 2034 వరకూ కాంగ్రెస్ పార్టీదే అధికారం
- అన్ని రంగాల్లోనూ కేసీఆర్ ప్రభుత్వం విఫలం..
- కేటీఆర్ అరెస్ట్‌కు గవర్నర్ అనుమతివ్వలేదు
- కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగించినా ఎందుకు విచారణ ప్రారంభించలేదు?
- భాజపాకు డిపాజిట్ వస్తే దేశమంతా గెలిచినట్లే
- తన కళ్లముందే బీఆర్ఎస్ కూలిపోతుంటే కేసీఆర్ మౌనంగా కుమిలిపోతున్నారు
- మీట్ ది ప్రెస్'లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఐటీ, ఫార్మా రంగాలను వారు ఎంతో ప్రోత్సహించారని చెప్పారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. అనంతరం

మిగతా 2లో..

# ప్రచారానికి తెర.. ప్రలోభాలకు ఎర

- ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వం
- రేపే ఉపఎన్నిక .. మూగబోయిన మైక్‌లు
- విస్తృతంగా ప్రచారం చేసిన రాజకీయ పార్టీలు
- పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అధికారుల ఏర్పాట్లు

### అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

**జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్**



2లో..






హైదరాబాద్(జనంసాక్షి):జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీల ప్రచారం ముగిసింది. బరిలో ఉన్న అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించేందుకు ఇక ఓటరు తీర్పే మిగిలి ఉంది. ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు మొత్తం 58 మంది పోటీ పడుతున్న ఈ ఉపఎన్నికల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేస్తున్న ట్లుగా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణణ్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 4 లక్షలకుపైగా ఓటర్లు ఉండగా 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సాధారణ ఎన్నికల్లో కంటే ఈ ఉపఎన్నికలో ఓటింగ్ శాతం పెరుగు తుందని ఎన్నికల సంఘం భావిస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఖాళీ అయిన ఆ స్థానంలో ఉపఎన్నిక నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఇందుకోసం జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు జరిగాయి. ఈ ఉపఎన్నికలో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు పెద్దసంఖ్యలో స్వతంత్రులు, రైతులు, వివిధ పార్టీల నాయకులు పోటీపడుతున్నారు.మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా నియోజక వర్గ పరిధిలో మొత్తం 4,01365 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో

మిగతా 2లో..

# ఐదు రాష్ట్రాల్లో కీలక ఆపరేషన్

**81 మందిని అరెస్టు చేసిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో**

- నిందితులపై దేశవ్యాప్తంగా 754 కేసులు
- రూ.95 కోట్ల విలువైన మోసాలు చేసినట్లు గుర్తింపు



హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఐదు రాష్ట్రాల్లో కీలక ఆపరేషన్ చేపట్టింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న 81 మందిని ఏపీ, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకలో పోలీసులు అరెస్టు చేశారు. నిందితులపై దేశవ్యాప్తంగా 754 కేసులు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం రూ.95 కోట్ల విలువైన మోసాలు చేసినట్లు గుర్తించారు. నిందితుల్లో 17 మంది ఏజెంట్లు, ఏడుగురు మహిళలున్నారు. 58 మంది మ్యూల్ ఖాతాదారులున్నట్లు గుర్తించారు. వారి నుంచి 84 సెల్‌ఫోన్లు, 101 సిమ్ కార్డులు, 89 బ్యాంకు పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల ఖాతాలోని రూ.కోట్ల నగదును ఫ్రీజ్ చేశారు. దీన్ని సైబర్ సెక్యూరిటీ బ్యూరో బాధితులకు అందించనుంది.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- పెట్టుబడుల పేరుతో చాలా యాప్‌ల్లో బాధితులు మోసపోతున్నారు
- ఈ విషయంలో ప్రజలు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి
- ఏపీకే ఫైల్స్ వల్ల కూడా మోసాలు జరుగుతున్నాయి: సీపీ సజ్జనార్

2లో..



## భారత్‌లో మోస్ట్ వాంటెడ్.. వీదేశాల్లో అరెస్టు

**జార్జియా, అమెరికాలో ఇద్దరు గ్యాంగ్‌స్టర్లను అదుపులోకి తీసుకున్న అధికారులు**

వాషింగ్టన్(జనంసాక్షి): భారత మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లలోని ఇద్దరు విదేశాల్లో అరెస్ట్ అయ్యారు. అంతర్జాతీయ ఆపరేషన్‌లో భాగంగా జార్జియాలో వెంకటేశ్ గార్గ్, అమెరికాలో భాను రాణాలను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. విదేశాల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న వీరిని పట్టుకునేందుకు ఈ ఆపరేషన్‌లో హరియాణా పోలీసులు కూడా భాగమయ్యారు. వీరిని త్వరలోనే భారత్‌కు తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. భాను రాణా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ లో సభ్యుడని వెల్లడించారు.

మిగతా 3లో..



# బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య లోపాయికారి ఒప్పందం

**ఇది జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సైతం అమలవుతోంది**

- కిషన్‌రెడ్డి, కేసీఆర్ మైత్రి అందరికీ తెలిసిన విషయమే
- జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌కు 50 వేల ఓట్ల మెజారిటీ
- మీడియా సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్

హైదరాబాద్(జనంసాక్షి):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించబోతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. నవీన్ యాదవ్ 30 నుంచి 50 వేల ఓట్ల మెజారిటీతో గెలువబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ప్రజల కష్టాలు పంచుకునే నాయకుడు నవీన్ యాదవ్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసఫ్‌గూడలో విలేకర్లతో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. పదేళ్ల బిఆర్ఎస్ అరాచక పాలనకు.. రెండేళ్ల అభివృద్ధి పాలనకు బేరీజు వేసుకొని ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని పేర్కొన్నారు.కొన్ని చానల్స్‌తో ఫేక్ సర్వేలు చేయించుకొని బీఆర్ఎస్ కుట్రలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని బలి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఎన్ని కుప్పి గంతులు వేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని చెప్పారు. తమ ప్రభుత్వం జూబ్లీ హిల్స్‌లో 15 వేల రేషన్ కార్డులు ఇచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధితో పాటు సంక్షేమానికి పట్టం కట్టబోతున్నారని పేర్కొన్నారు.బిఆర్ఎస్ నేతలు పోర్లు దండాలు పెట్టిన గెలిచేది మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థే అని స్పష్టం చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమం చూసి విపక్షాలలో వణుకు పుడుతోందని చెప్పారు. సినీ కార్మికులకు తమ ప్రభుత్వం అండగా

మిగతా 2లో..

## నా కొడుకు చావుకు కారకులెవరో చెప్పాలి

- మాగంటి మరణం మిస్టరీగా అనిపిస్తోంది
- దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్ తల్లి సంచలన వ్యాఖ్యలు



ఖైరతాబాద్(జనంసాక్షి): దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపై ఆయన తల్లి మహానంద కుమారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గోపీనాథ్ మరణం మిస్టరీగా అనిపిస్తోందన్నారు. ఆయన ఎప్పుడు చనిపోయారన్నది తల్లిగా తనకే తెలీదన్నారు. 'జూన్ 6న చనిపోయారా.. 8న చనిపోయారా?' అన్నదీ సందేహంగానే ఉందన్నారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాగంటి మొదటి భార్య మాలిని, ఆమె కుమారుడు తారక్‌తో కలిసి మహానంద కుమారి మీడియాతో మాట్లాడారు. " కేటీఆర్ వచ్చిన తర్వాత మరణవార్తను బయటకు చెప్పారు. గోపీనాథ్ 3 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై గొప్ప పేరు తెచ్చుకున్నారు. అలాంటి

మిగతా 2లో..



# మునీర్‌కు మరింత 'పవర్'


**పాక్ కొత్త సీడీఎఫ్‌గా నియామకం! ఈ మేరకు రాజ్యాంగ సవరణలు**

9లో..

# గర్జించిన వాయుసేన



- ఈశాన్య భారత్‌లో వాయుసేన పూర్తిస్థాయి వైమానిక ప్రదర్శన
- చికెన్‌నెక్ సమీపంలో మొట్టమొదటిసారిగా నిర్వహణ
- ఇక శత్రువులకు నిద్రలేని రాత్రులే : సీఎం హిమంత బిశ్వశర్మ



*గువాహటి(జనంసాక్షి):ఈశాన్య భారత్‌లో వాయుసేన మొట్టమొదటి పూర్తిస్థాయి వైమానిక ప్రదర్శన నిర్వహించింది. అస్సాంలోని గువాహటి గగనతలంపై ఐఏఎఫ్ యుద్ధవిమానాలు గర్జించాయి. ఈస్టర్న్ ఎయిర్ కమాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎయిర్ షోను అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, సీఎం హిమంత బిశ్వశర్మ, సైనిక ఉన్నతాధికారులు వీక్షించారు. చికెన్ నెక్ కారిడార్ (సిలీగుడీ కారిడార్) సమీపంలో వాయుసేన శక్తిసామర్థ్యాల ప్రదర్శన శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగులుస్తుందని ముఖ్యమంత్రి హిమంత పేర్కొన్నారు. "ఈశాన్య ప్రాంతంలో నిర్వహించిన ఈ మొట్టమొదటి ఎయిర్ షో.. వైమానిక దళ సామర్థ్యాలు, నైపుణ్యాలు, స్ఫూర్తిని కళ్లకు కట్టింది. చికెన్ నెక్, నాలుగు అంతర్జాతీయ సరిహద్దులకు దగ్గరగా నిర్వహించిన విన్యాసాలు.. దేశం లోపల, వెలుపల ఉన్న శత్రువులకు నిద్రలేని రాత్రులను మిగులుస్తుంది. 1962 యుద్ధం సమయంలో దాదాపు వదిలేసిన ప్రాంతం నుంచి నేడు వైమానిక దళ పరాక్రమ సందేశాన్ని చేరవేయడం వరకు.. ఈశాన్య భారతం చాలా అభివృద్ధి చెందింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో*

మిగతా 2లో..

# అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు


- అలా అనుకున్న వాళ్లని ప్రజలు ఇప్పుడు ఇంట్లో కూర్చోబెట్టారు
- బీఆర్ఎస్ నుంచి నన్ను అవమానకరంగా బయటకు పంపారు: కవిత

హైదరాబాద్(జనంసాక్షి): భారత రాష్ట్ర సమితితో రాజకీయంగా తనకు ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హనుమకొండలో ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి అవమానకరంగా నన్ను బయటకు పంపారు. నిజంగా నేను తప్పు చేసి ఉంటే నోటీసు అయినా ఇవ్వాల్సింది. ఏదీ అడగకుండా సస్పెండ్ చేశారు. పార్టీలో ఉన్నప్పుడు

మిగతా 2లో..

# దేశవ్యాప్తంగా భారీ ఉగ్రదాడులకు కుట్ర

- ముగ్గురు నిందితులు అరెస్ట్
- గత ఏడాది నుంచి నిందితులపై నిఘా పెట్టిన ఏటీఎస్
- ఆయుధాలు సరఫరా చేస్తుండగా అదుపులోకి తీసుకున్న అధికారులు
- పలు ఉగ్రకార్యకలాపాల్లో పాల్గొన్నట్లుగా గుర్తింపు



న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశవ్యాప్తంగా ఉగ్రదాడులకు కుట్ర పన్నుతున్న ముగ్గురు ఉగ్రవాదులను అహ్మదాబాద్‌లో గుజరాత్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) అరెస్టు చేసింది. గత ఏడాది నుంచి నిందితులపై నిఘా పెట్టిన గుజరాత్ ఏటీఎస్, ఆయుధాలు సరఫరా చేస్తుండగా ముగ్గురిని

మిగతా 9 లో..

## వైద్య చరిత్రలో అరుదైన ఘనత

- మొదటిసారి మరణానంతరం శరీరంలో రక్తప్రసరణ
- న్యూఢిల్లీలో వైద్యుల అద్భుత ప్రతిభ

9లో..

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
10.11.2025

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- పెట్టుబడుల పేరుతో చాలా యాప్‌ల్లో బాధితులు మోసపోతున్నారు
- ఈ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి
- ఏపీకే ఫైల్స్ వల్ల కూడా మోసాలు జరుగుతున్నాయి: సీపీ సజ్జనార్

**హైదరాబాద్(జనంసాక్షి):** రోజూ రూ.కోట్ల విలువైన సైబర్ నేరాలు జరుగుతున్నాయని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. సిటీ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నియంత్రణపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడుల పేరుతో చాలా యాప్‌ల్లో బాధితులు మోసపోతున్నారని పేర్కొన్నారు. డబ్బులు ఊరికే రావని.. పెట్టుబడులు పెట్టే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏపీకే ఫైల్స్ వల్ల కూడా మోసాలు జరుగుతున్నాయని వివరించారు. సైబర్ నేరాల్లో డబ్బు నష్టపోయిన వెంటనే బాధితులు 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# బీహార్‌లో రెండో దశ ప్రచారానికి తెర

**122 శాసనసభ స్థానాలకు నవంబర్ 11న పోలింగ్**
**చివరిరోజు రాహుల్, తేజస్వీ ముమ్మర ప్రచారం..**



**పాట్నా(జనంసాక్షి):** బిహార్‌లో అసెంబ్లీ రెండో దశ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. 122 శాసనసభ స్థానాలకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను తొలిదశలో 121 స్థానాల్లో పోలింగ్ పూర్తైన విషయం తెలిసిందే. మొదటిదశలో రికార్డు స్థాయిలో 65శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. తెలంగాణాలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం సహా దేశవ్యాప్తంగా ఎనిమిది శాసనసభ స్థానాలకు నవంబర్ 11న ఉప ఎన్నికలు జరగనున్నాయి. బిహార్‌లో ప్రచారం చివరి రోజు ఎన్డీయే, మహాగఠ్‌బంధన్ కూటములకు చెందిన నేతలు ముమ్మర ప్రచారం చేశారు. భాజపా స్టార్ క్యాంపెయినర్లు, సీనియర్ నేతలు, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్‌తోపాటు ఇతర నేతలు బహిరంగ సభల్లో ప్రసంగించారు. సాసారామ్, అర్వాల్‌లలో అమిత్ షా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ భాజపా బలహీనంగా ఉండడంతో అగ్రనేతలు ముమ్మర ప్రచారం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా దాదాపు 14 సభల్లో పాల్గొన్నారు. వీటితోపాటు రోడ్ షోలు నిర్వహించారు.ఆర్జేడీ నేత, మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ అనేక నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ సీమాంచల్ ప్రాంతంలోని కిషన్‌గంజ్, పూర్ణియా జిల్లాల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఇక్కడ ముస్లిం జనాభా ఎక్కువ. మొత్తంగా రాహుల్ గాంధీ 15 సభల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో తొలిసారి ప్రచారం నిర్వహించిన ప్రియాంకా గాంధీ.. దాదాపు పది సభల్లో పాల్గొన్నారు. జన్‌సురాజ్ పార్టీ నేత ప్రశాంత్ కిశోర్.. ఝంఝార్‌పుర్, మధుబనీలలో రోడ్ షోలు నిర్వహించారు.

**ఎనిమిది స్థానాలకు..**

తెలంగాణాలోని జూబ్లీహిల్స్ సహా పలు రాష్ట్రాల్లోని ఎనిమిది శాసనసభ స్థానాలకు నవంబర్ 11న ఉప ఎన్నికలు జరగనున్నాయి. జమ్మూ కశ్మీర్ బద్గాం, నగ్రోటా, రాజస్థాన్‌లోని అంతా, ఝార్ఖండ్‌లోని ఘాట్‌శిలా, పంజాబ్‌లోని తరన్ తారన్, మిజోరాంలోని డంపా, ఒడిశాలోని నౌపాడా నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఆయా స్థానాల్లో ప్రచారానికి నేటితో తెరపడింది.

**జూబ్లీహిల్స్‌లో హోరాహోరీ..**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాగంగా ప్రధాన పార్టీలు హోరాహోరీ ప్రచారం నిర్వహించాయి. మొత్తం 58 మంది అభ్యర్థులు రంగంలో ఉండగా ప్రధానంగా భారాస, కాంగ్రెస్, భాజపాల మధ్య పోటీ నెలకొంది. భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఆయన భార్య మాగంటి సునీత పోటీ చేస్తుండగా.. అధికార కాంగ్రెస్ నుంచి నవీన్‌యాదవ్, భాజపా నుంచి లంకల దీపక్‌రెడ్డి బరిలో ఉన్నారు. మూడు పార్టీలూ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

# పశ్చిమబెంగాల్‌లో మరో దారుణం

**నాలుగేళ్ల చిన్నారి కిడ్నాప్.. ఆపై అత్యాచారం**

**కోల్‌కతా(జనంసాక్షి):** పశ్చిమబెంగాల్‌లో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. అమ్మమ్మ పక్కన నిద్రిస్తున్న నాలుగేళ్ల చిన్నారిని గుర్తు తెలియని వ్యక్తి కిడ్నాప్ చేసి.. ఆపై అత్యాచారానికి పాల్పడ్డాడు. హుగ్లీలో జరిగిన ఈ ఘటన తీవ్ర దుమారం రేపుతోంది. తారకేశ్వర్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో బాధిత కుటుంబం ఆశ్రయం పొందుతోంది. శుక్రవారం రాత్రి ఆ ఇంట్లోని చిన్నారి తన అమ్మమ్మ వద్ద నిద్రించింది. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి పాపను కిడ్నాప్ చేసి.. అత్యాచారానికి పాల్పడ్డాడు. తెల్లవారుజామున బిడ్డ కన్పించకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఆమె కోసం గాలించగా రైల్వేస్టేషన్ పక్కన ఉన్న డ్రెయిన్‌లో రక్తపు మడుగులో గుర్తించారు. దీంతో బాధితురాలిని ఆస్పత్రికి తరలించగా.. వైద్యులు చికిత్స అందించిన అనంతరం డిశ్చార్జ్ చేశారు. అయితే, చిన్నారికి తీవ్ర రక్తస్రావమైందని.. ఆస్పత్రి సిబ్బంది కేసును తప్పుదారి పట్టిస్తున్నారని కుటుంబసభ్యులు ఆరోపించారు. దీనిపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా.. తమను అక్కడి నుంచి పంపించేశారని వాపోయారు. ఈ క్రమంలో పోలీసులు వైద్య పరీక్షల కోసం చిన్నారిని మరోసారి ఆస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ముఖ్యమంత్రి మమతా ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. 'తారకేశ్వర్‌లో నాలుగేళ్ల బాలికపై అత్యాచా రం జరిగింది. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే.. ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. ఆస్పత్రికి తీసుకెళ్లిన చిన్నారిని మరోచోటుకి పంపించారు.




# నక్సలైట్ల ఆలోచన విధానాన్నే అమలు చేస్తున్నాం

మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు."జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారింది. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి పునాది వేసిన ఐటీ రంగం నగర అభివృద్ధికి కీలకంగా మారింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయి. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయి. గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు నగరంలో ఏర్పాటయ్యాయి. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం ఇక్కడికే వచ్చాయి. ప్రపంచాన్నే శాసించే సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయి. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే అందుకు గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలే కారణం. అభివృద్ధి మాత్రమే కాదు.. సంక్షేమంలోనూ వారు తమదైన ముద్ర వేశారు. 2004-2014 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉంటూ హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేశాయి.ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు చేసింది. ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి 4 కోట్ల మంది ప్రజలకు ఇచ్చింది. భారత రాష్ట్ర సమితి హయాంలో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారు. వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారు. కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా? కాళేశ్వరం లేకుండానే మా ప్రభుత్వం అత్యధికంగా వరి పంటను ఉత్పత్తి చేసింది. గత పాలకులు ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులన్నీ పెండింగులోనే పెట్టారు. ఎలాంటి ప్రయోజనం లేని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం మాత్రమే కేసీఆర్ పూర్తిచేశారు. కేటీఆర్ జీవితంలోనే అధికారం అనే రేఖ లేదు. కుమారుడి విషయంలో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారు. కేటీఆర్ దశే బాగాలేకపోతే కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ఏం లాభం? కేటీఆర్ ఎన్నికల ప్రచారం పుష్ప సినిమాలో శ్రీలీల ఐటమ్‌సాంగ్‌ను గుర్తుకు తెస్తోంది. 3 నెలలు అవుతున్నా కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి ఇవ్వలేదు. కేసీఆర్ పెట్టిన ఏ పథకాన్ని కూడా నేను రద్దు చేయలేదు. వాటిని కొనసాగిస్తూ అదనంగా అనేక కొత్తపథకాలు తీసుకొచ్చాను. ఎస్సీ వర్గీకరణపై ఎవరూ చేయని సాహసం చేశాను. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపాను. దేశంలో ఎవరూ చేయని కులగణనను రాష్ట్రంలో చేసి చూపించాను. తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించాను. మహిళలకు ఉచిత ప్రయాణం సహా అనేక ఎన్నికల హామీలు నెరవేర్చాను.రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు గుజరాత్ తరలి వెళ్లేందుకు భాజపా నేతలు కృషి చేస్తున్నారు. సెమీ కండక్టర్ల కంపెనీ ఆ రాష్ట్రానికి తరలించేందుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి యత్నిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాది ఫెవికాల్ బంధం. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించాం. ఇప్పటి వరకు విచారణ ఎందుకు ప్రారంభించలేదు? జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో డిపాజిట్ తెచ్చుకుంటే భాజపా దేశం మొత్తం గెలిచినట్లే. మరో 8 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు వస్తాయి. నేను చెప్పేది రాసి పెట్టుకోండి.. 2034 జూన్ వరకూ కాంగ్రెస్సే అధికారంలో ఉంటుంది"అని రేవంత్ అన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య లోపాయికారి ఒప్పందం



ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నియంతృత్వ పాలన, అవినీతి భరించలేక అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు చీకొట్టినా ఆ పార్టీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని మండిపడ్డారు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి చేసిన అభివృద్ధి జూబ్లీహిల్స్‌లో ఎక్కడ కనిపించడం లేదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల్లో లోపాయికారి గుట్టు.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం నడుస్తుందన్నారు. కిషన్ రెడ్డి, కేసీఆర్ మైత్రి తెలియనిది కాదని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషనులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. దీనికి బీజేపీ అడ్డుపడుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు



ప్రొటోకాల్ పేరుతో నన్ను నిజామాబాద్‌కే పరిమితం చేశారు. ఆ పార్టీతో ప్రస్తుతం నాకెలాంటి సంబంధం లేదు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు. అధికారం శాశ్వతం అనుకున్న వాళ్లని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు. పాలకపక్షం, ప్రతిపక్షాలు జూబ్లీహిల్స్ ప్రచారంలో మునిగిపోయాయి. ప్రస్తుతం ప్రజా సమస్యలపైనే పోరాడతా. రాజకీయం కచ్చితంగా చేస్తా. ఆడపిల్లలు తలచుకుంటే రాజకీయాలు ఎలా చేస్తారో చేసి చూపిస్తా' అని కవిత అన్నారు. ఈ వార్త చదివారా: చంద్రబాబు, వైఎస్ అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం: సీఎం రేవంత్

# నా కొడుకు చావుకు కారకులెవరో చెప్పాలి

వ్యక్తి ఆస్పత్రిలో ఉంటే.. ఒక్క రోజు కూడా చూడటానికి టైమ్ ఇవ్వలేదు. ఒక్క అటెండర్‌ను కూడా పెట్టలేదు. గోపీనాథ్ జూన్ 8న చనిపోయారని చెప్పారు. లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో మొదటి భార్య, బిడ్డలు, నా పేరు కూడా లేదు. మొదటి భార్యతో విడాకులు కూడా కాలేదు. నేను గోపీనాథ్‌తో సునీత పెళ్లి చేయలేదు. ఫ్యామిలీ సర్టిఫికెట్‌లో మా పేరు లేదు. కేటీఆర్ వెంట పరుగెత్తి నాకు జరిగిన అన్యాయం గురించి చెప్పాలి అనుకుంటే ఆయన కూడా వినలేదు. ఇది డబ్బు సమస్య కాదు. మాకు గుర్తింపు లేదు. అందుకే మీడియా ముందుకొచ్చాం. తల్లిగా ఎంతో బాధపడుతున్నా. సునీతకు టికెట్ ఇచ్చేటప్పుడు కేటీఆర్ మాకు కనీసం సమాచారం ఇవ్వలేదు.గోపీనాథ్ మొదటి భార్య, కుమారుడికి గుర్తింపు ఉండాలి కదా. మాలిని ఎంతో బాధపడుతోంది. ఎన్నో అవమానాలు పడింది. వద్దు అనుకుంటే మొదటి భార్యతో ఎప్పుడో విడాకులు తీసుకునేవాడు. అలా జరగలేదు అంటే.. సాఫ్ట్ కార్నర్ ఉన్నట్లే కదా. నలుగురిలో నిరూపించుకోవాలనే బయటకు వచ్చాం. నా పెద్ద కొడుకు కూడా టికెట్ కోసం ప్రయత్నించాడు. గోపీనాథ్ తల్లిగా నాకు అడగాల్సిన హక్కులేదా? లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో మా పేర్లు లేవని ఆగస్టు 11 నుంచి తహసీల్దార్ కార్యాయానికి వెళ్లి వస్తున్నాం. ఈ సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు" అని అన్నారు.

**మాకు గుర్తింపు లేదు: తారక్:** తమకు లీగల్‌గా ఎలాంటి గుర్తింపు లేదని గోపీనాథ్ మొదటి భార్యకుమారుడు తారక్ ఆవేదన వ్యక్తం చేశారు. " మా అమ్మతో చట్టపరంగా విడాకులు కాలేదు. తారక్ అంటే ఎవరో తెలియదన్న మాగంటి సునీత.. జూన్ 6న నాకు మొదటి సారి ఫోన్ చేశారు. ఎవరో తెలియకపోతే.. ఎందుకు ఫోన్ చేసినట్లు? గ్రాడ్యుయేషన్ డేకి రావాలని మా నాన్న అనుకున్నారు. కానీ, హఠాత్తుగా చనిపోయారు. సునీత నాకు ఫోన్ చేసి.. నువ్వు ఇండియా రావాల్సిన అవసరం లేదు. రెజ్యూమె పంపించు కేటీఆర్ అంకుల్ కంపెనీస్‌లో ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. మా పెద్దనాన్న మీద అనవసర ఆరోపణలు చేస్తున్నారు. జూన్ 25న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం అప్లై చేశారు. అప్పుడు అఫిడవిట్‌లో ఎవరి పేర్లు పెట్టారో నాకు తెలియదు. మా అమ్మ, నాన్నమ్మ, నా పేర్లను లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో పెట్టాలి" అని కోరారు.

# దేశాన్ని విభజించేందుకు భాజపా, ఆరెస్సెస్‌ల కుట్ర

దీని కోసం యువత, రైతులు, కార్మికులంతా కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.' 'దేశంలో ప్రధాని మోదీ, బిహార్‌లో సీఎం నీతీశ్ కుమార్ ఉపాధిని నాశనం చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కోరుకోవడం లేదు. స్థానికంగా అనేక పంటలు పండుతాయి. కానీ, 20 ఏళ్లలో ఒక్క ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయలేదు. ఎప్పుడైనా ప్రజలతో మాట్లాడితేనే కదా.. వారి అవసరాలు తెలుసుకునేది" అని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రంలో విద్యారంగాన్ని మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.

## జపాన్‌లో భారీ భూకంపం..

**సునామీ హెచ్చరికలు జారీ**

**టోక్యో (జనంసాక్షి):** జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. శనివారం ఉదయం సంభవించిన భారీ భూకంపం ఆ దేశవ్యాప్తంగా భయాందోళనకు కారణమైంది. రిక్టర్ స్కేల్‌పై 6.7 తీవ్రతతో నమోదైన ఈ భూకంపం తూర్పు తీర ప్రాంతాలను తీవ్రంగా ప్రభావితం చేసింది.జపాన్ వాతావరణ శాఖ ప్రకారం, భూకంప కేంద్రం హొక్కైడో ప్రాంతానికి సమీపంలో సముద్ర మట్టానికి దిగువన నమోదైంది.భూకంపం అనంతరం జపాన్ వాతావరణ శాఖ తూర్పు తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికను జారీ చేసింది. ప్రజలను తక్షణమే లతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.భూకంపం ప్రభావంతో హొక్కైడో, టోహొకు, మియాగి వంటి ప్రాంతాల్లో భవనాలు కంపించాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిచిపోయినట్లు సమాచారం. ఇప్పటివరకు ప్రాణ నష్టం, ఆస్తినష్టంపై అధికార సమాచారం లేదు. అయితే, పలు రైలు సేవలు నిలిచిపోయాయి. విమానయాన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# ప్రచారానికి తెర.. ప్రలోభాలకు ఎర

2 లక్షల 85 వేల 61 మంది పురుషులు, లక్ష 92 వేల 779 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 25 మంది, సర్వీసు ఓటర్లు 18, ఎన్?ఆర్ఐ ఓటర్లు 123, దివ్యాంగులు 1,908 ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్లు ఉన్న ఓటర్లు 6,859 మంది ఉండగా 80ఏళ్లు పైబడిన వారు 6,053 మంది 85ఏళ్లు పైబడిన వారు 2,134 మంది ఓటర్లు ఉన్నారు. ఇప్పటికే వృద్ధులకు సంబంధించిన ఓటింగ్ లో దరఖాస్తు చేసుకున్న 103 మంది తమ హక్కు వినియోగించుకున్నారు.

**ఓటింగ్ శాతం పెంపునకు కృషి**

గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలో 3 లక్షల 85 వేల 265 మంది ఓటర్లు ఉండగా ఉపఎన్నికకు సంబంధించి ఓటరు తుది జాబితా ప్రకారం ఈసారి 2, 383 ఓట్లు పెరిగాయి. పెరిగిన ఓట్లలో యువత, మహిళా ఓట్లే అధికంగా ఉండటంతో ఓటింగ్ శాతం పెంపుకోసం ఎన్నికల సంఘం మొదటి నుంచే జోరుగా ప్రచారం చేస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 47.58 శాతం మాత్రమే పోలింగ్ నమోదు కాగా ఈసారి 50 శాతం దాటే అవకాశం ఉందని జిల్లా ఎన్నికల అధికారులు భావిస్తున్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రేపు యూసఫ్‌గూడలోని విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఎన్నికల సామగ్రిని పంపిణీ చేస్తామని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఉపఎన్నిక బరిలో మ్తొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నారని 139 ప్రాంతాల్లో తొలిసారి డ్రోన్లతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఉపఎన్నిక కోసం 407 పోలింగ్ కేంద్రాల సిద్ధం చేశామని అందులో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని ఆర్వీ కర్ణన్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఐదోసారి జరుగుతున్న ఎన్నికల్లో 58మంది పోటీ చేయడం ఇదే తొలిసారి. 2023లో జరిగిన ఎన్నికల్లో 19మంది అభ్యర్థులు పోటీపడగా ప్రధాన పార్టీల మధ్య త్రిముఖ పోరు హోరాహోరీగా జరిగింది.

# అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

**జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్**

**హైదరాబాద్(జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. నేటితో ఎన్నికల ప్రచార గడువు ముగిసిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల బరిలో మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు. "మొత్తం 4 బ్యాలెట్ యూనిట్లు ఉంటాయి. సోమవారం కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఎన్నికల సామగ్రి పంపిణీ చేస్తాం. నియోజకవర్గంలో మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ ఉంటుంది. ఈ సారి కొత్తగా డ్రోన్ల ద్వారా నిఘా ఉంటుంది" అని ఆర్వీ కర్ణన్ తెలిపారు.

# భారీ ఉగ్రదాడులకు కుట్ర

అదుపులోకి తీసుకుంది. విచారణ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉగ్రదాడులకు వీరు ప్రణాళిక చేస్తున్నట్లు గుర్తించింది. నిందితుల వద్ద నుంచి రెండు గ్లోక్ పిస్టల్స్, ఒక బెరెట్టా పిస్టల్, 30 బుల్లెట్లు, 4 లీటర్ల ఆముదం నూనెను స్వాధీనం చేసుకుంది.నిందితుల్లో ఒకడైన అహ్మద్ మొహియుద్దీన్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి అని గుజరాత్ డీఐజీ సునిల్ జోషి తెలిపారు. మరో ఇద్దరు నిందితులు ఆజాద్ సులేమాన్ షేక్, మొహమ్మద్ సుహెల్ సలీంఖాన్ ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందినవారని పేర్కొన్నారు. అహ్మద్ మొహియుద్దీన్ ఇప్పటికే పలు ఉగ్రకార్యకలాపాల్లో పాల్గొన్నాడని తెలిపారు. అహ్మదాబాద్‌కు అతడు వస్తున్నట్లు సమాచారం అందడంతో నిఘా పెట్టారు. అదాలజ్ టోల్ ప్లాజా సమీపంలో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.36 ఏళ్ల వయసున్నఅహ్మద్ మొహియుద్దీన్ చైనాలో ఎంబీబీఎస్? చేసినట్లు పోలీసులు తెలిపారు. దేశంలో పెద్ద ఎత్తున నష్టం కలిగించే ఉగ్రదాడి చేయాలని అహ్మద్ మొహియుద్దీన్ భావిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. పలువురు విదేశీయులతోనూ టచ్‌లో ఉన్నట్లు గుర్తించారు. టెలిగ్రామ్ ద్వారా ఓ ఉగ్రసంస్థతో అతడు సంబంధాలు కొనసాగిస్తున్నాడు. ఆముదం గింజలను ప్రాసెస్ చేసిన తర్వాత మిగిలిపోయిన వ్యర్థ పదార్థాల నుంచి రైసిన్ అనే విషాన్ని తయారు చేస్తున్నట్లు గుర్తించారు.గుజరాత్‌లోని కాలోల్ నుంచి ఆయుధాలు తీసుకుని మరో ప్రాంతానికి వెళ్తుండగా అహ్మద్ మొహియుద్దీన్ చిక్కినట్లు పోలీసులు చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మరో ఇద్దరు ఉగ్రవాదులను గుజరాత్‌లోని బనస్కాంతలో అరెస్టు చేశారు. ఉగ్రవాదానికి వీరు బాగా ప్రభావితమైనట్లు గుర్తించారు. వీరిద్దరు కూడా విదేశాల్లోని పలువురితో టచ్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఉగ్రదాడుల కోసం ఇప్పటికే దిల్లీ, అహ్మదాబాద్, లఖ్‌నవూలో రెక్కీ నిర్వహించినట్లు తెలిపారు. కశ్మీర్‌లోనూ వీరి కదలికలు నమోదైనట్లు చెప్పారు. నిందితులతో సంబంధం ఉన్న వారిని సైతం గుజరాత్ ఏటీఎస్ విచారిస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలో అల్ ఖైదా ఉగ్రసంస్థతో సంబంధం ఉన్న ఐదుగురిని గుజరాత్ ఏటీఎస్? అరెస్టు చేసింది. నిందితుల్లో బెంగళూరుకు చెందిన ఓ మహిళ సైతం ఉంది. ఆన్‌లైన్ వేదికగా ఆ మహిళ టెర్రర్ మాడ్యూల్‌ను నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. పాక్?లోని ఉగ్రసంస్థలతో సంబంధాలున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా పాక్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో జమ్మూకశ్మీర్?లోని కథవా జిల్లాలో ఇద్దరు ఎస్పీవోలపై అధికారులు వేటు వేశారు. ఉగ్రవాదుల కార్యకలాపాలకు వీరు సాయం చేస్తున్నట్లు తేలడంతో విధుల నుంచి తొలగించామని అధికారులు పేర్కొన్నారు. ఎస్పీవోలైన అబ్దుల్ లతీఫ్, మహ్మద్ అబ్బాస్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం దోడా జైలుకు తరలించినట్లు తెలిపారు.మరోవైపు జమ్మూకశ్మీర్‌లో వరుసగా రెండో రోజు కౌంటర్ ఇంటెలిజెన్స్ కశ్మీర్ పోలీసులు సోదాలు కొనసాగిస్తున్నారు. శనివారం 59 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఆదివారం రాంబన్, కిష్త్‌వాడ్, దోడా, కఠువా, రియాసి, పూంఛ్, రాజౌరి జిల్లాలు సహా 12 చోట్ల తనిఖీలు చేస్తున్నారు. జమ్మూకశ్మీర్ పోలీసులతో పాటు, సైన్యం, సీఆర్?పీఎఫ్?, ఎస్?ఓజీ సిబ్బంది సోదాల్లో పాల్గొన్నారు. పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. గుర్తింపు కార్డులు, బ్యాంకు లావాదేవీలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఉగ్రవాదంలోకి ఆకర్షించేందుకు ఓ టెర్రర్ మాడ్యుల్ చేసిన ప్రయత్నాన్ని ఇటీవల జమ్మూకశ్మీర్ పోలీసులు భగ్నం చేశారు. పలు జైళ్లలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. సరిహద్దుల్లో ఎత్తైన ప్రదేశాల్లో ఉండే ఉగ్రవాదులు శీతాకాలం కావడంతో మైదానా ప్రాంతాల్లో సురక్షిత ప్రదేశాల కోసం వెతుకుతున్నారని నిఘా వర్గాల ద్వారా పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సోదాలు కొనసాగుతున్నాయి.

# బీహార్ మోడల్‌ను అనుసరించండి

**బెంగాల్ బీఎల్‌వోలకు ఈసీ హెచ్చరిక**

న్యూఢిల్లీ(జనంసాక్షి):పశ్చిమ బెంగాల్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన బూత్ లెవల్ అధికారులకు భారత ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ప్రకటించింది. ఇంటింటికీ వెళ్లి ఫార్మ్స్ పంపిణీ చేయాల్సి ఉండగా.. టీ స్టాళ్లు, లోకల్ క్లబ్బులు, ఇతర ప్రదేశాల నుంచి ఫార్మ్స్ ఇవ్వడంతో ఎనిమిది మంది బీఎల్ఓలకు నోటీసులు జారీ చేసింది.రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈసీ అన్ని జిల్లా ఎన్నికల అధికారులు జిల్లా కలెక్టర్లుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. బీఎల్ఓలు ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ఫారాలు పంపిణీ చేసి, తిరిగి సేకరించాలనే నియమాన్ని కచ్చితంగా పాటించాలని సూచించింది. బిహార్ మోడల్‌ను అనుసరించాలని ఈసీ రాష్ట్ర అధికారులకు ఆదేశించింది. ఆ మోడల్ ప్రకారం బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఫారాలను పంపిణీ చేసి సేకరించాలి. అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పనిసరి అని ఈసీ తెలిపింది. ప్రత్యేక సవరణపై పర్యవేక్షణను బలోపేతం చేయడానికి ప్రతి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి 10 బూత్‌లకు ఒక బీఎల్ఓ సూపర్‌వైజర్‌ను నియమించాలని ఈసీ ఆదేశించింది. అదనంగా, ఓటర్ల ఫిర్యాదులను స్వీకరించేందుకు హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా ప్రారంభించింది.




# గర్జించిన వాయుసేన

ఇది సాధ్యమైంది" అని సీఎం హిమంత ట్వీట్ చేశారు.వాయుసేన 93వ వార్షికోత్సవం పురస్కరించుకుని 'ఫ్లయింగ్ డిస్‌ప్లే 2025' పేరిట ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రఫేల్, సుఖోయ్-30, మిగ్-29, మిరాజ్, ఐఎల్-78 రీఫ్యూయలర్, సీ-17 గ్లోబ్‌మాస్టర్, ఆంటనోవ్ ఏఎన్-32, సీ-130 హర్క్యూలస్ వంటి సైనిక విమానాలు, అపాచీ, ఎంఐ-17, ఏఎల్‌హెచ్-ఎంకే1 వంటి హెలికాప్టర్లతో నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శన వీక్షించేందుకు నగరవాసులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఎయిర్ షో అనంతరం ఏర్పడిన ట్రాఫిక్ రద్దీలో సీఎం హిమంత, గవర్నర్ కూడా చిక్కుకున్నారు.



# వచ్చే ఏప్రిల్‌లో తమిళనాడు ఎన్నికలు

- నయినార్ నాగేంద్రన్ కీలక వ్యాఖ్యలు



**ధర్మపురి (జనంసాక్షి):** తమిళనాడు ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది మే 10తో ముగియనున్న విషయం తెలిసిందే. ఇక్కడ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈసీ నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాకముందే.. ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు నాగేంద్రన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏప్రిల్ 10న రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయని ఓ కార్యక్రమంలో చెప్పడం గమనార్హం. ధర్మపురిలో నిర్వహించిన ఓ సభలో ఆయనతో పాటు అన్నాడీఎంకే మాజీ మంత్రి కేపీ అన్బళగన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నయినార్ మాట్లాడుతూ.. "రాష్ట్రంలో వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ఎన్నికలు జరగనున్నాయి. ఎడప్పాడి పళనిసామి ఎన్డీయే అభ్యర్థి. ఇది బలమైన కూటమిగా నిలుస్తుంది. కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో పళనిసామి చేతులు కలిపితేనే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పనిచేస్తుంది. కేంద్రం నుంచి నిధులు వస్తాయి. గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ప్రజల కోసం సీఎం స్టాలిన్ ఏమీ చేయలేదు. గడిచిన 11ఏళ్లలో ప్రధాని మోదీ రాష్ట్రానికి రూ.14లక్షల కోట్లు ఇచ్చారు. డీఎంకే పాలనను గద్దె దించేందుకు భాజపా-అన్నాడీఎంకే కూటమి ఏర్పడిరది. ఏప్రిల్ 10న ఎన్నికలు.. అంటే 140 రోజులకు కౌంట్‌డౌన్ మొదలైంది. డీఎంకే ప్రభుత్వానికి పళనిసామి ముందుమాట రాస్తే.. భాజపా దానికి ముగింపు ఇస్తుంది" అని పేర్కొనడం ఆసక్తిగా మారింది.

# హెచ్‌సీఏలో సెలక్షన్ల తీరుపై బండి సంజయ్ ఆగ్రహం


**హైదరాబాద్(జనంసాక్షి):** హెచ్‌సీఏ (హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్)లో జరుగుతున్న జూనియర్, సీనియర్ సెలక్షన్లపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "గ్రామీణ స్థాయి క్రికెటర్లకు అవకాశం కల్పించట్లేదని క్రీడాకారుల తల్లిదండ్రులు నన్ను కలిశారు. త్వరలో హెచ్‌సీఏపై చర్యలు ఉండబోతున్నాయి. బీసీసీఐకి కూడా ఫిర్యాదు చేస్తాం. సెలక్షన్ కమిటీలోని కొందరు రూ.లక్షలు తీసుకున్నట్లు తల్లిదండ్రులు చెప్పారు. గతంలో బాగా ఆడేవారిని కూడా ఎంపిక చేయలేదని వారు ఆరోపించారు" అని బండి సంజయ్ తెలిపారు.

# భారత్‌లో మోస్ట్ వాంటెడ్.. విదేశాల్లో అరెస్టు

వెంకటేశ్ గార్గ్ హరియాణాలోని నారాయణ్‌గఢ్‌కు చెందిన వ్యక్తి. ఇతడిపై దేశంలో 10కి పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయి. గురుగ్రామ్‌లో బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) నాయకుడి హత్య కేసులో ఇతడు నిందితుడిగా ఉన్నారు. గార్గ్ హరియాణా, రాజస్థాన్, దిల్లీతో పాటు ఉత్తరాది రాష్ట్రాల నుంచి అనేక మంది యువకులను తన క్రిమినల్ నెట్వర్క్‌లో చేర్చుకున్నట్లు అధికారులు తెలిపారు. విదేశాల్లో ఉన్న మరో గ్యాంగ్‌స్టర్ కపిల్ సంగ్వాన్‌తో కలిసి ప్రస్తుతం.. దోపిడీలకు పాల్పడుతున్నట్లు వెల్లడిరచారు. అక్టోబరులో ఓ బిల్డర్ నివాసం, ఫామ్‌హౌస్‌పై కాల్పులకు సంబంధించిన కేసులో సంగ్వాన్‌కు చెందిన నలుగురు సహచరులను దిల్లీ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. అమెరికాలో అదుపులోకి తీసుకున్న భాను రాణా స్వస్థలం హరియాణా లోని కర్నాల్. ఇతడు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో కీలక సభ్యుడు. హరియాణా, పంజాబ్, దిల్లీలో పలు నేర కార్యకలాపాల్లో ఇతడి పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలో పంజాబ్‌లో జరిగిన గ్రనేడ్ దాడి దర్యాప్తు నేపథ్యంలో భాను పేరు బయటకు వచ్చిందని ఓ అధికారి వెల్లడిరచారు. ఇతడి సూచనల మేరకే ఆ దాడి జరిగిందన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయగా.. వారి నుంచి గ్రనేడ్లు, తుపాకులు, మందుగుండు లభ్యమయినట్లు పేర్కొన్నారు.

# కొల్లూరులో జూబ్లీహిల్స్ 'జల్లు'

- డబుల్ బెడ్ రూమ్ టౌన్ షిప్‌లో ఉప ఎన్నికల సందడి
- జూబ్లీహిల్స్ ఓటర్ల కోసం టౌన్ షిప్‌కు క్యూ
- సమావేశాలు నిర్వహిస్తున్న మంత్రులు
- ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన మాజీ మంత్రి హరీష్ రావు
- మద్దతు ఇవ్వండి.. సమస్యలు పరిష్కరిస్తామని హామీలు



**చాడ వేణుగోపాల్ రెడ్డి (ప్రత్యేక ప్రతినిధి, జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడచూసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీద చర్చ జరుగుతుంది. భవిష్యత్తు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేసే ఎన్నిక చెప్పుకుంటున్న ఈ ఉపఎన్నికను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గెలుపు కోసం ఏ చిన్న అవకాశంను కుడా వదలడం లేదు. ప్రతి ఓటర్ కలుస్తూ మద్దతు కొరుతున్నారు. అలా సంగారెడ్డి జిల్లా కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ టౌన్ షిప్ లో కుడా మిని జూబ్లిహిల్స్ ఎన్నిక తరహ ప్రచారం జరుగుతుంది. అసలు కొల్లూరుకు, జూబ్లిహిల్స్ ఉప ఎన్నికకు ఉన్న సంబంధంపై జనంసాక్షి ప్రత్యేక కథనం!

సంగారెడ్డి జిల్లా రామచంద్ర పూర్ మండలం కొల్లూరులో గత బిఅర్ఎస్ ప్రభుత్వం అవుట్ రింగు రోడ్డుకు అనుకోని జిహెచ్ఎంసీ పరిధిలో ఇండ్ల లేని నిరుపేదల కోసం ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ కాన్సెప్ట్ తో భారీ బహుళ అంతస్తులతో అపార్ట్ మెంట్ తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేశారు. మొత్తం 145 ఎకరాల్లో 117 బ్లాకులలో సుమారు 15వేల పైచిలుకు డబుల్ బెడ్ రూమ్స్ నిర్మాణం చేశారు. 2023 ఎన్నికల ముందు లాటరీ పద్ధతిలో జిహెచ్ఎంసీ పరిధిలోని నియోజకవర్గాల నుండి లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించారు. అలా జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి చెందిన సుమారు 3000 కుటుంబాలకు ఇండ్లు లేని నిరుపేదలకు కొల్లూరు టౌన్ షిప్ లో ఇండ్లను కేటాయించారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఇంకా జూబ్లిహిల్స్ ఓటర్లుగానే కొనసాగుతున్నారు. సుమారు 5000 మంది జూబ్లిహిల్స్ నియోజకవర్గ ఓటర్ల కొల్లూరు టౌన్ షిప్ లో ఉన్నట్టు అంచనా ఉన్నది. దీంతో కొల్లూరు టౌన్ షిప్ లో నివాసం ఉంటున్న జూబ్లిహిల్స్ నియోజకవర్గ ప్రజలను గుర్తించి, వారిని ప్రసన్నం చేయడానికి అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఅర్ఎస్ పార్టీ ప్రత్యేక దృష్టిపెట్టి మరీ ప్రచారం చేస్తున్నారు. రెండు పార్టీలు ఉప ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోటి సమావేశలు, ఆత్మీయ సమ్మేళనలను కొల్లూరు టౌన్ షిప్ కేంద్రంగా నిర్వహిస్తున్నారు.

### పరిష్కార హామీలు.. ఆత్మీయ మీటింగులు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామెదర రాజనర్సింహ 3న అధికారులతో వచ్చి కొల్లూరు టౌన్ షిప్ లో క్షేత్రస్థాయిలో పర్యటించి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకొని, పరిష్కరం కోసం హామీ ఇచ్చారు. మాజీ మంత్రి హరీష్ రావు డబుల్ బెడ్ కాలనీ వాసుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో ప్రచారం నిర్వహించాడు. మళ్లీ నిన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజాహరుద్దీన్ కొల్లూరు టౌన్ షిప్ వాసులతో సమావేశం నిర్వహించారు. వారం రోజుల క్రితం కాలనీవాసులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పూర్తిచేసి, సమావేశం నిర్వహిస్తున్నమని, భవిష్యత్తులో కొల్లూరు టౌన్ షిప్ సమగ్ర అభివృద్ధి చేస్తమని, అదేవిధంగా జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కొల్లూరు కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీకి మద్ధతుగా ఉండాలని కోరారు.

### ప్రసన్నం చేసుకొవడమే లక్ష్యంగా..

మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు.. కెసీఅర్ ప్రభుత్వం ఇండ్లను కట్టి ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో నిరుపేద ఇండ్లను కూల్చుస్తుందని, జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి బుద్ధిచెప్పాలని కొల్లూరు ఆత్మీయ సమ్మేళనం చెప్పాడు. ఇలా కొల్లూరు టౌన్ షిప్ లో నివాసం ఉంటున్న జూబ్లిహిల్స్ ఓటర్లను ప్రసన్నం చేసుకొవడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిఅర్ఎస్ పార్టీలు ప్రత్యేక వ్యూహలతో ప్రచారం చేస్తున్నారు. వేలాది కుటుంబాలు నివాసం ఉంటే కొల్లూరు టౌన్ షిప్ లో జూబ్లిహిల్స్ ప్రాంతనికి చెందిన వారి గుర్తింపు కష్టంగానే ఉన్నా.. రెండు పార్టీల ప్రత్యేక శ్రద్ధ పెట్టి జూబ్లిహిల్స్ ఓటర్లను గుర్తించడం దృష్టి పెట్టారు. సుమారు 5వేల మంది వరకు జూబ్లిహిల్స్ నియోజకవర్గ ఓటర్లు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ఓటర్లను గుర్తించివారిని ప్రత్యేకంగా కలుస్తూ.. వారిని ప్రసన్నం చేసుకోనే పనిలో రెండు పార్టీలు ఉన్నాయి. వారి మద్ధతు అడగడంతో పాటు వారికి అన్నిరకాల పోల్ మెనెజ్ మెంట్ కోసం ప్రయత్నం చేస్తున్నాయి. సాధారణ ఎన్నికలను తలపించేలా కొల్లూరులో ఉప ఎన్నికల సందడి కన్పిస్తుంది.





# పద్మశ్రీ డాక్టర్ దత్తాత్రేయుడు నోరిని కలిసిన ఉప్పల



**హైదరాబాద్ (జనంసాక్షి) :** పద్మశ్రీ డాక్టర్ దత్తాత్రేయుడు నోరిని బంజారా హిల్స్ లోని తాజ్ కృష్ణ హోటల్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేన్సర్ సేవల కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి అడ్వైజరీ గా మరో ప్రతిష్ఠాత్మక నియామకం పొందినందుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. తెలుగింటి బిడ్డ హైద్రాబాద్ లో విద్యాభ్యాసం చేసి అందరికీ ఆదర్శం గా నిలిచి అసాధారణ నైపుణ్యం, నిస్వార్ధ సేవాభావం, జీవితాంతం కేన్సర్‌పై పోరాడుతూ ప్రాణాలను రక్షించాలనే మీ తపనకు ప్రతీక అని ఆయన అన్నారు. మీ నాయకత్వం రెండు తెలుగు రాష్ట్రాల్లో కేన్సర్ సేవల భవిష్యత్తును నిశ్చయంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని, ఈ మహత్తర దౌత్యంలో మీకు నిరంతర శక్తి, ఆరోగ్యం, మరింత విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆయన అన్నారు.

# విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు

- పూర్తిగా గతితప్పిన ఆటోమేటిక్ వ్యవస్థలు
- విమానాల రద్దు.. ప్రయాణికుల ఆందోళన

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మూడు రోజుల నుంచి భారత్‌లోని పలు విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఢిల్లీలోని ఏటీసీ ఆటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. దీంతో వందల విమానాలు రద్దు చేయాల్సి వచ్చింది. మధ్యాహ్నానికి ముంబైలో అదే పరిస్థితి ఏర్పడింది. ఇంకా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే కొలిక్కి వస్తున్నాయి. ఇప్పుడు తాజాగా హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఇలా వరుసగా విమానాశ్రాయాల్లో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశంలోని వివిధ విమానాశ్రయాల్లోని ఏటీసీ అటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. 36 గంటలు దాటిన తర్వాత ఢిల్లీ, ముంబై, శివమొగ్గ ఎయిర్‌పోర్టుల్లో పరిస్థితులు కంట్రోల్‌లోకి వస్తున్నాయి. అందుకే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రాంతాలకు వెళ్లే విమానాలను రద్దు చేశారు. ఈ విషయాన్ని ప్రయాణికులకు చెప్పకుండా రద్దు చేయడం గందరగోళానికి కారణమైంది. తమకు ముందస్తు సమాచారం లేకుండా ఇలా చేయడం ఏంటని ప్రయాణికులు ఆందోళనబాట పట్టారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌లో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కౌలాలంపూర్, వియత్నాం, గోవా వెళ్లే విమానాలను అర్ధాంతరంగా రద్దు చేశారు. సాంకేతిక కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఢిల్లీ, ముంబై, శివమొగ్గ వెళ్లే విమానాలను కూడా రద్దు చేశారు. దీనికి మాత్రం అక్కడ ఏటీసీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. అర్థరాత్రి వేళలో ఇలా నిర్ణయం తీసుకోవడంతో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఎందుకు ఇలాంటి పని చేశారని సిబ్బందిని ప్రశ్నిస్తే రూడ్‌గా సమాధానం చెప్పారని మండిపడ్డారు. గంటల తరబడి ఎదురు చూస్తున్నా వారి నుంచి సరైన స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో




ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్సాంకేతిక సమస్య పరిష్కారమైందనివిమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ప్రకటించింది. పరిస్థితి ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటుందని అందులో పేర్కొంది. ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ఇచ్చిన ప్రకటనలో ఇలా ఉంది , "ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విమాన ప్రణాళిక ప్రక్రియకు సహాయపడే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ ను ప్రభావితం చేసే సాంకేతిక సమస్య క్రమంగా మెరుగుపడుతోంది. ఢిల్లీ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. సంబంధిత అధికారులందరూ అసౌకర్యాన్ని తగ్గించడానికి పనిచేస్తున్నారు. తాజా విమాన సంబంధిత సమాచారం కోసం ప్రయాణీకులు తమ విమానయాన సంస్థతో సన్నిహితంగా ఉండాలని సూచించారు." గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఢిల్లీ విమానాశ్రయంలో 800 కంటే ఎక్కువ విమానాలు ప్రభావితమయ్యాయి. సాంకేతిక సమస్య కారణంగా మూసివేశారు.

# జాతీయ పండుగ గుర్తించాలని కేంద్రానికి లేఖ రాస్తాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ (జనంసాక్షి) :** కోటి దీపోత్సం కార్యక్రమాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్రాని లేఖ రాస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భక్తి టీవీ నిర్వహిస్తున్న కోటి దీపోత్సం కార్యక్రమానికి ఆదివారం ముఖ్య అతిథిగా హాజరైన ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి దీపోత్సంను రాష్ట్ర పండుగానే గుర్తించడంతో పాటు జాతీయ పండుగా గుర్తించేందుకు కేంద్రానికి లేఖ రాస్తామని తెలిపారు. కోర్టు దీపోత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేసిన ప్రకటనను మరొక్కసారి ఆయన ఈ వేదికపై పునరుద్ఘాటించారు. అజ్ఞానమనే గాఢాంధకరంలోంచి మనల్ని బయటకు తీసుకువచ్చి మన జీవితాల్లో వెలుగులు నింపే అద్భుతైన కార్యక్రమం దీపోత్సం అని అన్నారు. దీపాలు వెలిగించడం మన సంస్కృతి సంప్రదాయాల్లో అనేక శతాబ్దాలుగా వస్తోంది. పరమ పవిత్రమైన దీపాలను దేవుడి ముందు వెలిగించి ఆరాధన చేయడం తరతరాలుగా ఆచారంగా వస్తోంది. తెలంగాణ మొత్తం సమాజ క్షేమం కోసం చేస్తున్న ఈ కోటి దీపోత్సవ కార్యక్రమం నిజంగా పరమ పుణ్యప్రదమైందిగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే ఒక మహత్తరమైన కార్యక్రమం ఇది. ఇంతటి పరమ పవిత్రమైన కార్యక్రమం రాష్ట్ర పండుగగానే కాకుండా జాతీయ పండుగగా ఉండాలని ఈ ప్రభుత్వం అభిలషిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత నిష్టతో, శ్రద్ధాభక్తులతో నిర్వహిస్తుండడంపై తెలంగాణ ప్రజలు, ప్రభుత్వం తరఫున అభినందనలు తెలియచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# పాతబస్తీలో హిందూ మైనర్‌లపై డ్రగ్స్ రాకెట్ పంజా

- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** పాతబస్తీలో మజ్లిస్ అండతో డ్రగ్స్ రాకెట్ హిందూ మైనర్ అమ్మాయిలను టార్గెట్ చేసి కిడ్నాప్, అత్యాచారాలు చేస్తూ వాళ్ల జీవితాలను నాశనం చేస్తున్నాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంత జరుగుతున్నా పాతబస్తీ పోలీసులు కనీసం విచారణ జరపడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయం తెలిసినా మజ్లిస్ కు ఒత్తిళ్లతో చూసీ చూడనట్లు వ్యవహిస్తోందని విమర్శించారు. పాతబస్తీలోని హిందు అమ్మాయిలు అత్యధికంగా చదువుకునే స్కూల్ టార్గెట్ చేస్తూ డ్రగ్స్ ముఠా అరాచకాలు చేస్తున్నా ఇప్పటి వరకు ఒక్క చర్య కూడా తీసుకోలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని యుద్ధ ప్రాతిపదికన డ్రగ్స్ ముఠా అంతు చూసి మైనర్ బాలికల జీవితాలను కాపాడకపోతే పాతబస్తీలో వేలాది మంది హిందు యువకులతో రక్షక దళాలలను రంగంలోకి దింపుతామని స్పష్టం చేశారు. అవసరమైతే చట్టానిక లోబడి కేంద్ర దళాలలను కూడా పాతబస్తీలో మోహరింపజేయాల్సి ఉంటుందన్నారు. అవసరమైతే తానే స్వయంగా పాతబస్తీలో పాగా వేసి డ్రగ్స్ ముఠా అంతు చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని చెప్పారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేఎల్పీ ఉపనాయకుడు పాయల శంకర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, గోషామహల్ అధ్యక్షులు ఉమా మహేందర్, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, రాష్ట్ర నాయకులు జి.మనోహర్ రెడ్డి తదితరులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ డ్రగ్స్ రాకెట్ అరాచకాలపై మాట్లాడారు. బర్త్ డే పేరుతో పిలిపించి కేక్‌లో డ్రగ్స్ పెట్టి ఇస్తున్నారని ఆరోపించారు. పాతబస్తీలో డ్రగ్స్ ముఠాలు పెరిగిపోయాయని అన్నారు. మత్తులో మైనర్ అమ్మాయిలను ట్రాప్ చేస్తున్నారని ఆరోపించారు. కేరళ ఫైల్స్ సినిమా తరహాలో హైదరాబాద్ ఫైల్స్ సినిమా జరుగుతోందని ఆరోపించారు. చార్మినార్ మాటున అంతులేని అరాచకాలు జరుగుతున్నాయని అన్నారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు వేస్తే ఎంఐఎంకు వేసినట్లే అని చెప్పారు. హైదరాబాద్‌ను కాపాడుకోవాలంటే.. బీజేపీ ఓటు వేయాలని కోరారు. పొరపాటున కూడా మళ్లీ ఆ రెండు పార్టీలకు ఓటు వేస్తే.. జూబ్లీహిల్స్‌లోని పార్కులను కూడా దోచుకుంటారు జాగ్రత్త అని హెచ్చరించారు. కేటీఆర్‌తో కలిసి గోపీనాథ్ ఆస్తుల్లో వాటాకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర పన్నారని ఆరోపించారు. అందుకే గోపీనాథ్ మరణం మిస్టరీపై, ఆస్తులపై విచారణ జరిపించడం లేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఓడించాలని పిలుపునిచ్చారు.

# ఫ్రీ లోన్‌లతో మహిళలకు వ్యాపారాలు పెట్టిస్తాం

- మహిళా సంఘాలలో చేరిన ప్రతి మహిళకు ఉచితంగా రుణాలు
- మహిళలకు ఊహించని విధంగా ఆర్ధిక భరోసా
- అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ అజెండా : మంత్రి సీతక్క



**హైదరాబాద్ (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలం మరింతగా పెరుగుతోంది. తాజాగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పలువురు స్థానిక నేతలను మంత్రి సీతక్క పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క ముఖ్య వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రజల పక్షం అని ఇతర పార్టీలు మతాలు, కులాలు, ప్రాంతాల పేరుతో రాజకీయాలు చేస్తుంటే, కాంగ్రెస్ అజెండా మాత్రం అభివృద్ధి మాత్రమే అని సీతక్క స్పష్టం చేశారు. మూడు సార్లు బీఆర్ఎస్‌కి గెలుపు ఇచ్చినా ప్రాంతంలో అభివృద్ధి జరగలేదని ఆమె విమర్శించారు. ఇప్పుడు స్థానికుడు, పక్కా లోకల్ నాయకుడు నవీన్ యాదవ్‌కి ఒక్క అవకాశం ఇవ్వాలని, ప్రజల సమస్యలు పరిష్కరించే సత్తా ఆయనకుందని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగంగా అమలవుతున్నాయని సీతక్క తెలిపారు. గత ప్రభుత్వంలో కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కానీ మేము రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. సన్నబియ్యం అందిస్తున్నామని, ప్రతి మహిళ మహిళా సంఘంలో చేరాలన్నారు. ఫ్రీ లోన్ ఇచ్చి మీ చేత వ్యాపారాలు పెట్టిస్తామని, ఆర్టీసీలో అద్దె బస్సులను మహిళా సంఘాలకు అప్పగించామని ఆమె వివరించారు. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించినది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేస్తూ.. ఈ రిజర్వేషన్ల వల్లే ఎంతోమంది మైనార్టీ విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారు, ఉద్యోగాలు పొందారు.. అని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కూడా మైనార్టీలకు కోటా కల్పిస్తున్నామని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4 వేల ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వర్గం అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ప్రజల అండతో నవీన్ యాదవ్‌ను గెలిపించాలని, జూబ్లీహిల్స్ అభివృద్ధికి దోహదపడాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

## అన్నీ కోల్పోతాను



అన్నీ కోల్పోతాను
నువ్వు చెయ్యివేయగానే అన్నీ కోల్పోతాను
నీళ్లతోడి గదులుచిమ్మి అలసిన నేను
అంట్లుతోమి వంటచేసి నిరసించిన నేను
అన్నీ కోల్పోతాను
నువ్వు బుగ్గల్ని తాకగానే అన్నీకోల్పోతాను
స్కూటర్ ఎక్కి ఆఫీసుకు పోతే
గృహనిర్బంధానికి గురై
శ్రమకి మానసికవేదనకి బలైన నేను
అన్నీ కోల్పోతాను
నిన్ను చూడగానే నీతో మాటాడగానే
నువ్వు ముఖం కడుక్కొని నా పైటకొంగును
తుండుగుడ్డగా మార్చగానే
అన్నీ కోల్పోతాను
నీ చక్కిలిగింతలో నా శరీరం వేయిరాగాల
సంగీతమవుతుంది
నీ కౌగిలింతలో నా శరీరం లక్షకెరటాల
ఆనంద సాగరమువుతుంది
అన్నీ కోల్పోతాను
నీ స్పర్శలో అన్నీ కోల్పోతాను
ప్రతిరాత్రీ పాదరసం తప్ప నువ్వేం కోల్పోతావ్

**(భావాలు ఆమెవి అక్షరాలునావి)**

**కోటం చంద్రశేఖర్**
**9492043348**

## గొంతెమ్మకోరిక

నీతి పాలన
అందరి అభిమతం
ఆశల తోట

కథా భూషణం
సత్యహరిశ్చంద్రుడు
నిత్య స్మరణం

స్వచ్ఛత న్యాయం
గంతలులేని రాజ్యం
ధర్మ పతాకం

**రేడియమ్**
**9291527757**

# ఇది రాజ్యాంగబద్ధ, చట్టబద్ధ దేశమేనా?

**మన దేశంలో చట్టం గురించీ, చట్టబద్ధ పాలన గురించీ, న్యాయవ్యవస్థ గురించీ అమాయకుల కళ్లు తెరిపించే ఆశ్చర్యకరమైన, ఆసక్తికరమైన విషయాలు రెండు ఈ వారం సుప్రీం కోర్టులో జరిగాయి. వాటిలో ఒకటి పౌరుల ప్రాథమిక హక్కులకు, ముఖ్యంగా పోలీసుల అక్రమ అరెస్టులకు సంబంధించినది కాగా, మరొకటి చట్టాన్ని అన్వయించడంలో న్యాయమూర్తులందరూ సమానం కాదనే వాస్తవాన్ని స్వయంగా ప్రభుత్వమే చెప్పకనే చెప్పిన దానికి సంబంధించినది.**

పోలీసులు ఒక వ్యక్తిని అరెస్టు చేసేటప్పుడు ఆ అరెస్టుకు కారణాలేమిటో ఆ అరెస్టుకు గురవుతున్న వ్యక్తికి తెలిసిన, అర్థం చేసుకోగల భాషలో లిఖిత పూర్వకంగా ఇవ్వాలని, అలా ఇవ్వకపోతే ఆ అరెస్టు "చట్టవ్యతిరేకమైనది" అవుతుందని, అలా అరెస్టయిన వ్యక్తిని తక్షణమే విడుదల చేయాలని సుప్రీం కోర్టు చరిత్రాత్మకమైన తీర్పు చెప్పింది. నిజంగా ఈ తీర్పు స్ఫూర్తి దేశంలో అమలయితే కొన్ని వేల, లక్షల అరెస్టులు చట్టవ్యతిరేకమని రుజువవుతుంది. జైళ్లలో మగ్గిపోతున్న లక్షల మందిని తక్షణమే విడుదల చేయవలసి వస్తుంది. ఈ తీర్పు, దానికి దారితీసిన కేసు కాస్త వివరంగా పరిశీలించవలసినవి. ముంబయిలోని వర్లీ ప్రాంతంలో 2024 జూలైలో ఒక ఖరీదైన బిఎండబ్ల్యూ కారును మితిమీరిన వేగంలో నడుపుతున్న మిహిర్ షా ఒక ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ఆ ద్విచక్రవాహనం మీద ఉన్న భార్యాభర్తలలో భార్య ఎగిరి కారు బానెట్ మీద పడినా కారు ఆపకుండా పరుగెత్తించినప్పుడు ఆమె కారు చక్రాలకిందికి జారిపడి అక్కడికక్కడే మరణించింది. భర్త తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. డ్రైవింగ్ సీటులో ఉన్న మిహిర్ షా మద్యం మత్తులో ఉన్నాడని పోలీసు దర్యాప్తులో తేలింది. మిహిర్ షా శివసేన మాజీ నాయకుడు రాజేష్ షా కొడుకు. వారి కారు డ్రైవర్ రాజర్షి బిదావత్ కూడా ప్రమాదానికి గురైన కారులో ఉన్నాడు. ఈ కేసులో మిహిర్ షాను, డ్రైవర్ బిదావత్ ను, రాజేష్ షా ను కూడా అరెస్టు చేశారు. తమ అరెస్టుకు పోలీసులు కారణాలు చెప్పలేదని, కనుక ఈ అరెస్టులను చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించాలని మిహిర్ షా బొంబాయి హైకోర్టులో పిటిషన్ వేశాడు. మిహిర్ షా మద్యం మత్తులో మితిమీరిన వేగంతో వాహనం నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం మాత్రమే కాక, బాధితుల పట్ల కనీస సానుభూతి చూపలేదని, మానవ ప్రాణం పట్ల కనీస గౌరవం ఉందని చూపుకోలేదని, తన చర్య పర్యవసానాలు ఏమిటో స్పష్టంగా తెలిసే అలా ప్రవర్తించాడని, కనుక అరెస్టు సమంజసమేనని, అరెస్టు జరిగిన పద్ధతిలో లోపాలు ఉన్నప్పటికీ, జరిగిన ఘోరమైన చర్య పర్యవసానాలను బట్టి ఆ లోపాలను మినహాయింపుగా చూస్తున్నామని, వారిని విడుదల చేయడానికి వీలులేదని బొంబాయి హైకోర్టు నవంబర్ 2024లో తీర్పు ఇచ్చింది. ఆ తీర్పు మీద మిహిర్ షా సుప్రీం కోర్టుకు వెళ్లాడు. మిహిర్ షా చేసినది ఘోరమైన నేరమే అయినప్పటికీ, న్యాయవ్యవస్థ ఆ నేరాన్ని చూసి ప్రతీకార వాంఛతో తీర్పు చెప్పగూడదు. ఎటువంటి తీర్పు అయినా భావోద్వేగాలకు గురికాకుండా చట్టాన్ని కచ్చితంగా పాటిస్తూ వెలువడాలి. ప్రస్తుతం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి, మరొక న్యాయమూర్తి జస్టిస్ ఎజి మసీహ్ ఇచ్చిన తీర్పు కేసు వివరాలలోకి, నేర వివరాలలోకి వెళ్లకుండా, అరెస్టు జరిగిన తీరు చట్టబద్ధంగా ఉందా లేదా అని మాత్రమే చర్చించింది. చట్టబద్ధత అనేది మనుషులందరికీ సమానమైన ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అది నిర్ణయాధికారం ఉన్నవారి ఇష్టాయిష్టాలను బట్టి, రాగద్వేషాలను బట్టి నిర్ణయం కాగూడదు. అలా జరిగితే ఇక న్యాయం అనే మాటకే అర్థం లేదు. ఎవరి న్యాయం వారికి ఉంటుంది. నిజానికి ఒక్క మనిషికే ఒక క్షణికావేశంలో న్యాయం అనిపించినది, తర్వాత నింపాదిగా ఆలోచించగా న్యాయం కాదేమో, మరేవైనా కోణాలున్నాయేమో అనిపించవచ్చు. కనుక ఇష్టాయిష్టాలను, రాగద్వేషాలను, ప్రతీకార వాంఛలను పక్కన పెట్టి, ఒక వస్తుగత ప్రమాణం ఉండాలి, ఆ ప్రమాణం అందరికీ సమానంగా వర్తించాలి అనే ఉద్దేశంతోనే చట్టాల రచన జరిగింది. ఒకరిని అప్పటికప్పుడు అరెస్టు చేయాలని, శిక్షించాలని ఒకరికి అనిపించవచ్చు. మరొకరికి అసలు అక్కడ అరెస్టు చేయదగిన నేరమే లేదనిపించవచ్చు. శిక్ష అవసరం లేదనిపించవచ్చు. అందుకే ఎంత కరుడుగట్టిన నేరస్తులనైనా చట్టం నిర్దేశించిన పద్ధతిలో, నిస్సందేహమైన సాక్ష్యాధారాలతో విచారణ జరపాలి. న్యాయం జరగడం మాత్రమే కాదు, జరిగిందని అనిపించేలా కూడా జరగాలని భారత న్యాయ తత్వశాస్త్రం చెపుతుంది.

**జనమే సాక్షి**

ప్రస్తుత సుప్రీంకోర్టు ధర్మాసనం ఉపయోగించినది అటువంటి నిర్దిష్టమైన, కచ్చితమైన చట్టబద్ధ ప్రమాణం. ఆ ప్రమాణం ప్రకారం ఎంతటి ఘోరమైన నేరం చేసిన వ్యక్తినైనా సరే పద్ధతి ప్రకారం అరెస్టు చేశారా లేదా, పద్ధతి ప్రకారం విచారణ జరిపారా లేదా, పద్ధతి ప్రకారం శిక్ష విధించారా లేదా అనే చట్టబద్ధ ప్రశ్నలు మాత్రమే న్యాయస్థానం ముందు ఉంటాయి. ఈ న్యాయస్థానం నడవవలసింది రాజ్యాంగ స్ఫూర్తితో. రాజ్యాంగంలో అధికరణం 22 (1) ఎవరినైనా అరెస్టు చేసేటప్పుడు వీలయినంత త్వరగా ఆ అరెస్టుకు కారణాలు చెప్పాలని, అరెస్టు సమయంలో ఆ వ్యక్తి కోరుకున్న న్యాయవాదిని పిలిపించి పక్కన ఉండేలా చూడాలని రాసింది. నూటికి తొంబై తొమ్మిది సందర్భాలలో పోలీసులు ఇది పట్టించుకోవడం లేదు. అసలు రాజ్యాంగం అనేది ఒకటి ఉందని, తాము చేసే ప్రతి పనీ రాజ్యాంగబద్ధంగా మాత్రమే ఉండాలని పోలీసులలో ఎంతమందికి తెలుసునో అనుమానమే. అందుకే దేశంలో




జరుగుతున్న లక్షలాది అరెస్టులు ఇటువంటి చట్టపరమైన నిబంధన పాటించకుండానే, ఉల్లంఘిస్తూనే జరుగుతున్నాయి. ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పు "రాజ్యాంగ అధికరణం 22 (1) కేవలం లాంఛనప్రాయమైన నిబంధన కాదు. అది తప్పనిసరిగా పాటించవలసిన రాజ్యాంగబద్ధ విధ్యుక్త రక్షణ చర్య" అని ప్రకటించింది. అంత మాత్రమే కాదు, అధికరణం 22 ప్రాథమిక హక్కుల అధ్యాయంలో ఉంది గనుక దాని ఉల్లంఘన ప్రాథమిక హక్కుల ఉల్లంఘన అవుతుందని చెప్పింది. ఈ అధికారణాన్ని ఉల్లంఘించడమంటే, జీవించే హక్కు ఇస్తున్న అధికరణం 21 ని ఉల్లంఘించడం కూడా అని చెప్పింది.

ఈ పునాది మీద, అరెస్టుల విషయంలో పాటించవలసిన పద్ధతి గురించి నాలుగు ఆదేశాలు ప్రకటించింది. 1. అరెస్టు ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ల కిందనైనా, ఇప్పుడు భారత న్యాయ సంహిత కిందనైనా, లేదా ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ ఆక్ట్, అన్ లా ఫుల్ ఆక్టివిటీస్ ప్రివెన్షన్ ఆక్ట్ వంటి ప్రత్యేక చట్టాల కిందనైనా, నేరారోపణలు ఏవైనా, ప్రతి అరెస్టుకూ తప్పనిసరిగా కారణాలు చెప్పాలనే నిబంధన వర్తిస్తుంది. 2. ఆ కారణాలు చెప్పడం అనేది ఏదో తూతూ మంత్రంగా కాదు, నిందితులు అర్థం చేసుకోగల భాషలో, లిఖిత పూర్వకంగా ఉండాలి. 3. ఒకవేళ అరెస్టు చేస్తున్నప్పుడు గాని, అరెస్టు చేశాక గాని, కారణాలు లిఖితంగా ఇవ్వడానికి వీలు కాకపోతే, అప్పటికప్పుడు మౌఖికంగానైనా చెప్పాలి. మెజిస్ట్రేటు ముందర హాజరు పరిచేలోపు (ఇరవై నాలుగు గంటల లోపు) వీలయినంత త్వరగా లిఖిత పూర్వకంగా ఇవ్వాలి. మెజిస్ట్రేటు ముందర హాజరు పరచడానికి కనీసం రెండు గంటల ముందు ఆ కారణాల లిఖిత పత్రం అరెస్టయిన వ్యక్తికి అందాలి. 4. ఈ పద్ధతి పాటించకపోతే, అరెస్టు, దాని పర్యవసానమైన రిమాండు చట్ట విరుద్ధం అవుతాయి. అలా అరెస్టు చేసిన, రిమాండ్‌కు పంపిన వ్యక్తిని వెంటనే విడుదల చేయాలి.

మనుషుల మీద, ఇళ్ల మీద పడి, దౌర్జన్యంగా, బలప్రయోగంతో కారణాలు చెప్పకుండానే ఎత్తుకుపోయి, మెజిస్ట్రేటు ముందర భౌతికంగా హాజరు పరచకుండానే బైట వ్యాన్ లో కూచోబెట్టి, మెజిస్ట్రేటుతో రిమాండ్ ఆదేశాల మీద సంతకాలు చేయించుకుని రావడం సర్వసాధారణంగా జరుగుతున్నది. మెజిస్ట్రేటులు తమ అధికారాలను, బాధ్యతలను మరిచిపోయి, పోలీసుల ఒత్తిడితో అటువంటి సంతకాలు చేస్తున్నారు. అటువంటి స్థితిలో, దేశంలో పోలీసుల పనితీరు గురించి, మెజిస్ట్రేటు వంటి కింది స్థాయి న్యాయవ్యవస్థ పనితీరు గురించి తెలిసిన ఎవరికైనా ప్రస్తుత సుప్రీం కోర్టు ఆదేశాలు ఎంత ముఖ్యమైనవో తెలుస్తుంది. అందుకే ఈ తీర్పు ప్రతిని దేశంలోని అన్ని హైకోర్టులకు, మెజిస్ట్రేట్ కోర్టులకు పంపించాలని కూడా తీర్పులో ప్రత్యేకంగా రాశారు. ఇది అమలులోకి వస్తుందా? చెప్పలేం. నాలుగు దశాబ్దాల కింద రాష్ట్రంలో విచ్చలవిడిగా, చట్ట విరుద్ధంగా, ఎడాపెడా అరెస్టులు జరుగుతున్నప్పుడు, అరెస్టు చేసే సందర్భంలో పోలీసులు నడుచుకోవలసిన పద్ధతి గురించీ, అరెస్టుకు గురవుతున్న వ్యక్తుల హక్కుల గురించీ వివరిస్తూ న్యాయవాది, పౌరహక్కుల నాయకులు బొజ్జా తారకం 'పోలీసులు అరెస్టు చేస్తే' అని పుస్తకం రాశారు. అది అనేక రూపాలలో వేలాది కాపీలు అచ్చయి ప్రచారంలోకి వచ్చింది. తమను అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసులకు ఎందరో ఆ పుస్తకం చూపి తమ హక్కులు అడగబోగా, పోలీసులు వాళ్ల కళ్లముందరే ఆ పుస్తకాలు చింపేసి, వారిని ఈడ్చుకుపోయి చట్టవిరుద్ధంగా అరెస్టులు చేసిన ఉదంతాలు కొల్లలుగా ఉన్నాయి.

సుప్రీంకోర్టులో ఈ వారంలోనే రెండుసార్లు జరిగిన మరొక ఉదంతం న్యాయవ్యవస్థ పట్ల ప్రభుత్వ వైఖరికి అద్దం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం 2021లో తెచ్చిన ఒక చట్టం మీద అనేక మంది అభ్యంతరాలు లేవనెత్తిన ఫలితంగా విచారణ జరుగుతున్నది. నాలుగు సంవత్సరాలుగా విచారణ క్రమంలో ఎప్పుడూ విచారిస్తున్న ధర్మాసనం గురించి తన అభ్యంతరం చెప్పని ప్రభుత్వం, ఇప్పుడు వాదనల చివరి దశలో, దాదాపు తీర్పు వెలువడబోయే ముందు, "ఈ బెంచీ కాదు, ఇంకా విస్తృతమైన బెంచ్ ఈ కేసు చేపట్టాలి" అని నవంబర్ 1న అఫిడవిట్ దాఖలు చేసింది. ఆ అఫిడవిట్ వాదించడానికి నవంబర్ 3న స్వయంగా భారత అటార్నీ జనరల్ వచ్చారు. 'అంటే నేను ఈ కేసు విని, తీర్పు చెప్పగూడదని మీ ప్రభుత్వ ఎత్తుగడనా' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి ఆయనను నేరుగా ప్రశ్నించారు. ఈ కేసులో తాను తీర్పు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేనట్టు ఉందని అన్నారు. ఆ వాదనను ఒప్పుకోబోనని, వాదనలన్నీ అయిపోయి, తీర్పు రాసే దశలో ఉన్నామని చెప్పి, నవంబర్ 7కు వాయిదా వేశారు. నవంబర్ 6న అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా వచ్చి 'అటార్నీ జనరల్ కు నవంబర్ 7 వీలు కావడం లేదు, కనుక వాయిదా వేయండి' అని అడిగారు. 'ఏం, నవంబర్ 24 తర్వాతకు వాయిదా వెయ్యమంటారా" అని ప్రధాన న్యాయమూర్తి వ్యంగ్యంగా అడిగారు. నవంబర్ 24న ఆయన పదవీ విరమణ చేయనున్నారు గనుక ఈ ప్రశ్న! విచారణలు, తీర్పులు, మొత్తంగా న్యాయవ్యవస్థ పని తీరు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా ఉండవలసి ఉండగా, చట్టంతో సంబంధం లేకుండా అక్కడ ఉన్న న్యాయమూర్తుల వ్యక్తిత్వాలు, ఇష్టాయిష్టాలు, భావజాలాలు తీర్పుల మీద ప్రభావం చూపుతున్నాయనే మాట నిజమో కాదో ఎవరికి వారు ఆలోచించుకోవలసిందే గాని, ఇప్పుడు భారత ప్రభుత్వమే స్వయంగా ఆ మాట అంటున్నది. తీర్పులు చట్టప్రకారం రావని, బెంచ్ మీద ఒక న్యాయమూర్తి ఉంటే ఒకరకంగా, మరొక న్యాయమూర్తి ఉంటే మరొకరకంగా వస్తాయని స్వయంగా భారత ప్రభుత్వమే భావిస్తున్నదన్నమాట. ఇంకా ఈ న్యాయవ్యవస్థ మీద, ప్రభుత్వాల చట్టబద్ధత మీద నమ్మకం ఉన్న అమాయకులు ఎవరైనా ఉన్నారా?



**ఎన్ వేణుగోపాల్**

# మారుతున్న తెలుగు సాహిత్యం

తెలుగు సాహిత్యం అనాదిగా ఒక మహోన్నత ప్రవాహం. నాటి పద్య కవితా వైభవం నుండి ఆధునిక వచన కవిత్వం, కథానిక, నవలల వైవిధ్యం వరకు తెలుగు సాహిత్య ఖజానా అపారమైనది. అయితే, నేటి డిజిటల్ యుగంలో, సమాచార విప్లవం, పాశ్చాత్యీకరణ ప్రభావాల నేపథ్యంలో, తెలుగు సాహిత్యం వెనుకబాటుకు గురవుతోందా? అసలు 'వెనుకబాటు' అంటే ఏమిటి? నాణ్యతలో కొరవడటమా, లేదా పాఠకుల ఆదరణ తగ్గటమా? ఈ ప్రశ్నలకు సమాధానం వెతకడం వర్తమాన సామాజిక, సాంస్కృతిక పరిశీలన అవసరాన్ని తెలియజేస్తుంది. తెలుగు సాహిత్య పఠన సంస్కృతి క్షీణిస్తోందనే ఆవేదన సాహితీ వర్గాలలో బలంగా వినిపిస్తోంది.

**సాహిత్యం వెనుకబాటుకు గల ప్రధాన కారణాలు:** తెలుగు సాహిత్య పూర్వ వైభవం వర్తమానంలో కొంత మందగించడానికి పలు అంశాలు దోహదం చేస్తున్నాయి. ఈ కారణాలు కేవలం సాహిత్య ప్రపంచానికి మాత్రమే పరిమితం కాకుండా, సమాజంలో వచ్చిన పెనుమార్పులను ప్రతిబింబిస్తాయి. పాఠకుల ఆసక్తి పఠన వేదికల్లో మార్పులు: నేటి యువతరం, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల పాఠకులు, సమాచారాన్ని వేగంగా, సులభంగా అందిపుచ్చుకోవడానికి అలవాటు పడ్డారు. నవలలు, దీర్ఘ కథలు చదవడానికి అవసరమైన ఏకాగ్రత, సమయం కొరవడుతోంది. దీని స్థానంలో సోషల్ మీడియా, వీడియోలు, చిన్నపాటి వ్యాసాలు (బ్లాగులు) తక్షణ వినోదాన్ని అందించే ఇతర డిజిటల్ వేదికలు ఆక్రమించాయి. తెలుగు సాహిత్య పఠనం ఒక 'సాంస్కృతిక ఆవశ్యకత'గా కాకుండా ఒక ఐచ్ఛిక అంశంగా మారింది. అంతర్జాలంలో విపరీతమైన కంటెంట్ లభ్యత వలన, పాఠకులు తెలుగు సాహిత్యం కంటే ఆంగ్ల రచనలు, లేదా ఇతర ప్రపంచ భాషల అనువాదాలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

**సాహిత్యానికి లభించని ఆర్థిక, సాంస్కృతిక ప్రోత్సాహం:** సాహితీ సృజనకు, పరిశోధనకు తగిన ఆర్థిక మద్దతు లేకపోవడం మరొక కీలక కారణం. తెలుగు రచయితలు తమ రచనలపై మాత్రమే ఆధారపడి జీవించడం దాదాపు అసాధ్యంగా మారింది. దీనివలన రచయితలు తమ సమయాన్ని, ప్రతిభను జీవనోపాధి కోసం కేటాయించవలసి వస్తుంది. ప్రచురణ రంగంలో కూడా, నాణ్యత కంటే మార్కెట్ విలువలకు అధిక ప్రాధాన్యత లభిస్తోంది. ప్రభుత్వం నుండి, లేదా ప్రైవేటు సంస్థల నుండి సాహిత్య పరిశోధనలకు, వినూత్న రచనలకు లభించే ప్రోత్సాహకాలు (ఫెలోషిప్‌లు, గ్రాంట్లు) చాలా తక్కువగా ఉన్నాయి. ఈ ఆర్థిక ప్రోత్సాహం లేమి వలన, యువతరం సాహిత్యాన్ని వృత్తిగా ఎంచుకోవడానికి వెనుకాడుతోంది.

**విద్యారంగంలో మాతృభాష ప్రాధాన్యత సన్నగిల్లడం:** తెలుగు సాహిత్యం వెనుకబాటుకు మూల కారణం విద్యా వ్యవస్థలోనే ఉంది. పాఠశాలలు, కళాశాలల్లో తెలుగును కేవలం ఒక పాఠ్యాంశంగా మాత్రమే పరిగణిస్తున్నారు తప్ప, జ్ఞాన సముపార్జనకు ఒక వాహికగా చూడటం లేదు. మాతృభాషలో పఠించడం, రాసే ప్రాముఖ్యత క్రమంగా తగ్గుతోంది. తెలుగు సాహిత్యాన్ని కేవలం పరీక్షా కేంద్రీకృత పాఠ్యాంశంగా మార్చడం వలన, విద్యార్థులు సాహిత్య లోతైన ఆస్వాదనకు దూరమవుతున్నారు. ఆధునిక తెలుగు కవులు, రచయితల రచనలను పాఠ్యప్రణాళికలో చేర్చకపోవడం వలన, యువతరం వర్తమాన సాహిత్యానికి పరిచయం కావడం లేదు. సాహిత్య విమర్శ- సమీక్షా వేదికల కొరత: ఏదైనా సాహిత్యం సజీవంగా ఉండాలంటే, దానికి బలమైన, నిష్పక్షికమైన విమర్శ అవసరం. తెలుగులో సమగ్రమైన, సైద్ధాంతికమైన సాహిత్య విమర్శా వేదికలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. పత్రికలలో, అంతర్జాల వేదికల్లో వచ్చే సమీక్షలు కూడా తరచుగా వ్యక్తిగత సంబంధాలు లేదా వాణిజ్య ప్రయోజనాల ఆధారంగా ఉంటున్నాయి. లోతైన విమర్శ లేకపోవడం వలన రచయితలు తమ రచనల నాణ్యతను మెరుగుపరచుకోవడానికి, పాఠకులు మంచి రచనలను ఎంచుకోవడానికి అవకాశం లభించడం లేదు. సాహిత్య విమర్శ లేని సమాజంలో, మంచి రచనలు కూడా మరుగునపడిపోయే ప్రమాదం ఉంది. తెలుగు సాహిత్య పునరుజ్జీవనానికి అవసరమైన పరిష్కారాలు: తెలుగు సాహిత్యాన్ని ఈ మందగమనం నుండి బయటపడేసి, దాని వైభవాన్ని తిరిగి తీసుకురావాలంటే, వ్యవస్థాగతమైన, సాంస్కృతికమైన మార్పులు అనివార్యం.

**డిజిటల్ మాధ్యమాల వినియోగం, వేదికల సృష్టి:** వర్తమాన సమాచార యుగంలో, సాహిత్య ప్రచారం కోసం డిజిటల్ మాధ్యమాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. రచయితలు తమ రచనలను ఈ-పుస్తకాల రూపంలో, శ్రవణ పుస్తకాల రూపంలో విడుదల చేయాలి. తక్కువ ఖర్చుతో, ప్రపంచవ్యాప్తంగా తెలుగు పాఠకులకు చేరువయ్యే అవకాశం దీని ద్వారా లభిస్తుంది. కవిత్వం, కథానికల కోసం ప్రత్యేకమైన, ఆకర్షణీయమైన వెబ్‌సైట్‌లు, యాప్‌లు సృష్టించాలి. యువత ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని పాడ్‌కాస్ట్‌లు, యూట్యూబ్ ఛానెల్‌ల ద్వారా సాహిత్యాన్ని ప్రచారం చేయాలి.

**విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు:** పాఠశాల స్థాయిలో తెలుగు సాహిత్యం పట్ల మమకారం పెంచేలా విద్యా వ్యవస్థను సంస్కరించాలి. తెలుగును కేవలం పరీక్షాంశంగా కాకుండా, సృజనాత్మక భాషా బోధన ద్వారా విద్యార్థులలో పఠనాభిరుచిని పెంచాలి. వర్తమాన రచయితల, వర్తమాన సమస్యలపై రాసిన రచనలను పాఠ్యాంశాలలో చేర్చాలి. పాఠశాలలు, కళాశాలల్లో క్రమం తప్పకుండా సాహిత్య గోష్ఠులు, కవి సమ్మేళనాలు, పుస్తక సమీక్షా కార్యక్రమాలను నిర్వహించాలి. దీనివలన విద్యార్థులలో భాషపై ప్రేమ పెరుగుతుంది.

**డి జయరాం**

# పీడిత ప్రజల ప్రతిఘటనోద్యమ సిద్ధాంతకర్త చంద్ర పుల్లారెడ్డి



Chandra Pulla Reddy

ప్రముఖ మార్క్సిస్టు -లెనినిస్టు నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రతిఘటనోద్యమ సిద్ధాంతకర్త చంద్ర పుల్లారెడ్డి నవంబరు 9వ తేదీకి అమరుడై 41 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి కర్నూలు జిల్లా వెలుగోడు గ్రామంలో 1917 వ సంవత్సరం జనవరి 19వ తేదీన మధ్యతరగతి వ్యవసాయ రైతు కుటుంబంలో జన్మించారు. మార్క్సిజం- లెనినిజం-మావో ఆలోచనా విధానాన్ని భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి విప్లవ మార్గాన్ని రూపొందించునటువంటి నాయకులలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అగ్రగణ్యుడు. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం పైన సమగ్రమైనటువంటి అవగాహన కలిగినటువంటి కమ్యూనిస్టు అగ్ర నాయకుల్లో ఆయన ఒకరు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం స్వీకరించిన నాటి నుండి మనసా, వాచా, కర్మణా ఈ దేశంలో సోషలిస్ట్ వ్యవస్థ స్థాపనకు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణాన్ని చేపట్టినటువంటి కొద్దిమంది ధీరోదాత్త యోధులలో అగ్రగణ్యుడాయన. భారత కమ్యూనిస్టు ఉద్యమ నాయకత్వం రివిజనిజం, నయా రివిజనజానికి గురి అయినప్పుడు మార్క్సిస్టు శాస్త్రీయ సిద్ధాంతం కోసం నిరంతరము అధ్యయనంతో కూడిన ఆచరణశీలి ఆయన.

1940లో గిండీ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతున్నప్పుడు పుచ్చలపల్లి సుందరయ్య తదితరుల పరిచయంతో వామపక్ష, కమ్యూనిస్టు విప్లవ భావాలవైపు ఆకర్షితుడయ్యాడు. జాతీయ ఉద్యమంలో పాల్గొన్నారు. జాతీయ ఉద్యమంలో పాల్గొన్నందుకు ఆరు నెలల పాటు అల్లీపూర్ జైల్లో ఉన్నారు. 1944లో సిపిఐ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. పార్టీ ఆదేశానుసారము నల్లమల అడవులలో గిరిజనుల మధ్యనూ, కర్నూలు సమీప జిల్లా మహబూబ్ నగర్ జిల్లాలోనూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కొరకు పనిచేశారు. తెలంగాణ సాయుధ పోరాటం సాగుతున్న రోజుల్లో ఆ పోరాటానికి ప్రత్యక్ష నాయకత్వం వహించినటువంటి రాష్ట్ర నాయకత్వంలో కామ్రేడ్ పుల్లారెడ్డి ఒకరు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలమంతా కమ్యూనిస్టు పార్టీని నిషేధించారు. ఫలితంగా 1949లో అరెస్ట్ కాబడి 1952 వరకు జైల్లో ఉన్నారు. 1952 సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల ముందు విడుదల అయ్యారు. 1952 సంవత్సరంలో జరిగిన ఉమ్మడి మద్రాస్ శాసనసభ రాష్ట్ర ఎన్నికలలో నందికొట్కూరు నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. మద్రాస్ శాసన సభ్యుడుగా రాయలసీమ ప్రజా సమస్యలపై ఆరు గంటల పాటు అనర్గళంగా మాట్లాడి ముఖ్యమంత్రి చక్రవర్తుల రాజగోపాల్ చారితో సహా అందర్నీ ఆశ్చర్య చకితులను చేశారు. ఆ తదనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ రాయలసీమ సమస్యలపై ఆ కామ్రేడ్ అసెంబ్లీలో చేసిన ప్రసంగాన్ని బుక్ లెట్ గా ప్రచురించింది. తెలంగాణా సాయుధ పోరాటాన్ని విరమించాలని పార్టీ తీసుకున్న ఆదేశాన్ని అనుసరించినప్పటికీ పోరాటాన్ని విరమించడానికి ఆయన వ్యతిరేకి.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నటువంటి సోవియట్ రష్యా కమ్యూనిస్టు పార్టీ, స్టాలిన్ మరణానంతరం కృశ్చేవ్ అధికారంలోకి వచ్చాడు. శాంతియుత సహజీవనం, శాంతియుత పరివర్తన, శాంతియుత పోటీ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి పెట్టుబడిదారీ విధానము నుంచి సోషలిజానికి శాంతియుతంగా సమాజం పరివర్తన చెందుతుందని ఆయన సిద్ధాంతీకరించాడు. దీనిని వ్యతిరేకిస్తూ అంతర్జాతీయ కమ్యూనిస్టు శిబిరానికి చైనా నాయకుడు మావో సేటుంగ్ నాయకత్వం వహించి 9 వ్యాఖ్యానాలు చేశాడు. ఫలితముగా దీనిని సిపిఐ నాయకత్వం వ్యతిరేకించింది. 1964వ సంవత్సరంలో భారత కమ్యూనిస్టు పార్టీ చీలికకు గురైనప్పుడు ఆయన సిపిఐ (ఎం) వైపు నిలిచారు. 1967 వ సంవత్సరం మే నెల 25వ తేదీన పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ జిల్లా, సిలిగురి డివిజన్లో భూమి కొరకు పోరాడుతున్న నక్సల్ బరి గిరిజన రైతాంగ ప్రజలపై రాష్ట్ర కాంగ్రెస్ లో భాగమైన ఒక సెక్షన్తో కూడుకున్న బంగ్లా కాంగ్రెస్తో వామపక్ష మిశ్రమ ప్రభుత్వం పోలీసులు కాల్పులు జరిపి 9 మంది మహిళలను ఒక గిరిజన బాలుడును చంపేశారు. అధికారంలో ఉన్నటువంటి మిశ్రమ ప్రభుత్వం ఈ విధంగా చేయడం అనేది మార్క్సిస్ట్- కమ్యూనిస్టు శ్రేణుల్లో పెద్ద సిద్ధాంత చర్చనీయాంశమైనది. ఈ నక్సల్బరి భూ పోరాటాన్ని బలపరుస్తూ చైనా కమ్యూనిస్టు పార్టీ పెకింగ్ రేడియోలో విస్తృతమైన ప్రచారాన్ని ఇచ్చింది. చైనా పత్రికల్లో భారత భూభాగం పై "వసంతకాల మేఘ గర్జన" అని ఈ పోరాటాన్ని బలపరుస్తూ పతాక శీర్షిక పెట్టి రచించింది. మరొకసారి భారత కమ్యూనిస్టు ఉద్యమంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత పాలకవర్గాల వర్గ స్వభావం పైన కమ్యూనిస్టు పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, ఎత్తుగడల పైన ఒక పెద్ద సిద్ధాంత చర్చ జరిగింది. సిపిఐ (ఎం) కేంద్ర నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ, కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి,కొల్లా వెంకయ్య, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి పార్టీలో సిద్ధాంత చర్చను లేవనెత్తి ప్రత్యామ్నాయ డాక్యుమెంటును ప్రవేశపెట్టారు. 1968 ఫిబ్రవరి నెలలో జరిగిన పాలకొల్లు ప్లీనంలో 231 మంది సభ్యులు హాజరు కాగా 158 మంది వీరిని బలపరిచారు. 52 మంది కేంద్ర డాక్యుమెంట్లను బలపరిచారు. 8 మంది ప్రతినిధులు మాత్రమే తటస్థమయ్యారు. ఇలాంటి ఉన్నతమైన సిద్ధాంత చర్చ, పద్ధతి భారతదేశంలో మరి ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. మార్క్సిజం- లెనినిజం- మావో ఆలోచనా విధానాన్ని భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి కార్యకర్తలకు, సభ్యులకు వివరించి చెప్పటంలో కామ్రేడ్ పుల్లారెడ్డిది ఒక ప్రత్యేకమైన వాడి వేడి బాణి. ఆ సందర్భంగా ఆయన వివిధ జిల్లాలు తిరిగి రాష్ట్ర సెక్రటేరియట్ రూపొందించిన ప్రత్యామ్నాయ డాక్యుమెంటు ను వివరించి చెప్పటంలో ఆయన అందివేసిన చేయి. అదే విధంగా సిపిఐ(ఎం) నాయకత్వంలో జరిగిన ఆలిండియా భరద్వాన్ ప్లీనములో ఏడు గంటల పాటు అనర్గళంగా ఆంధ్ర సెక్రటేరియట్ పెట్టిన డాక్యుమెంట్ను కామ్రేడ్ పుల్లారెడ్డి వివరించి చెప్పాడు.

కామ్రేడ్ పుల్లారెడ్డి భారత చైనా సరిహద్దు సంఘర్షణ సమయంలో 1962 నుండి1964 వరకు జైల్లో ఉన్నారు. ఆ సందర్భంలో ఆయన మానికొండ సుబ్బారావుతో కలిసి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం -దాని పరిణామాలు అనేటువంటి గొప్ప గ్రంధాన్ని రాశారు. భారత కమ్యూనిస్టులకు కమ్యూనిస్టు ఉద్యమం గురించి తెలుసుకోవటానికి అదొక మార్గదర్శక గ్రంథ%శీ%. చారు ముజుందార్ తీసుకున్నటువంటి అతివాద దుస్సాహసిక పంథా వ్యక్తిగత హింస వాదాన్ని తిప్పి కొడుతూ ప్రతిఘటన ఉద్యమ పంధాను రూపొందించాడు. మద్రాసు రాష్ట్రంలో తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు తదితరులు అరెస్టయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ విప్లవ కారుల కమిటీని ఆయన ఏర్పాటు చేశాడు. నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు పాటు పుల్లారెడ్డిని కూడా హైదరాబాద్ కుట్ర కేసులో ప్రభుత్వం ఇరికించింది. కామ్రేడ్ పుల్లారెడ్డి ఆ కేసులో అరెస్టు కాలేదు. 1969 నుండి చనిపోయేంతవరకు ఆయన అజ్ఞాతవాసంలోనే పీడిత ప్రజల మధ్య పని చేస్తూనే వచ్చారు. అదేవిధంగా ఆయన అనేక రచనలు చేశారు.

మౌలికమైనటువంటి సిద్ధాంతపరమైన విషయాల క్రమంలో నేడు దేశంలో ఫాసిజం జడలు విప్పిన నేటి తరుణంలో కామ్రేడ్ పుల్లారెడ్డి లాంటి నాయకులు సిద్ధాంతకర్తలు లేకపోవడం విప్లవోద్యమానికి తీరనిలోటు. సుదీర్ఘ పీడిత ప్రజా ఉద్యమ కాలంలో ఆరోగ్య సమస్యలు వెంటాడినప్పటికీ ఆయన చూపిన విప్లవోద్యమ దీక్ష, పట్టుదల, నిరాడంబరత,ప్రజా ఉద్యమం,నిర్మాణం చేయడంలో చూపిన చొరవ,ఆచరణలో చూసిన కార్యకర్తలు, అనుభవంలో చూసిన పేద ప్రజానీకం మరువజాలరు. ఉద్యమ నిర్మాణ క్రమంలో కలకత్తాకు రైలులో బయలుదేరిన ఆయన రైలులో ప్రయాణంలో ఉండగానే తీవ్రమైనటువంటి గుండెపోటుకు గురై 1984 నవంబర్ 9వ తేదీన కలకత్తాలో అజ్ఞాతవాసంలో మరణించారు. అజ్ఞాతవాసంలో ఉన్న ఆయన పార్థవ దేహానికి వేలాదిమంది సమక్షంలో అంత్యక్రియలు జరిగాయి. సుదీర్ఘ కాలం విప్లవోద్యమంలో వివిధ బాధ్యతలు నిర్వహించి కడదాకా కమ్యూనిస్టు విప్లవకారుడుగా జీవించిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విప్లవోద్యమ వేగుచుక్కై, పీడిత ప్రజా ఉద్యమాలకు మార్గదర్శకుడై ఆదర్శనీయుడై నిలుస్తాడు.

**మన్నవ హరిప్రసాద్,**
**పొలిట్ బ్యూరో సభ్యుడు, సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్**
**82477 28296,**
mannavahariprasad@gmail.com

# యువతకు "సాఫ్ట్‌వేర్" ఎర



- ప్రాజెక్టులు లేకున్నా ల్యాప్‌టాప్‌లు, జీతాలు
- ఐటీ కొలువులిస్తామంటూ రూ.లక్షల్లో వసూళ్లు
- ప్రముఖ కంపెనీల్లో బ్యాక్‌డోర్ ఎంట్రీ అంటూ ఎర
- నిరుద్యోగులను నమ్మించి మోసగిస్తున్న ముఠాలు

**హైదరాబాద్, నవంబర్ 9 (జనంసాక్షి) :** యువతలోని సాఫ్ట్‌వేర్ కొలువుల కలను ఆసరాగా చేసుకొంటున్న కొన్ని భయానక ముఠాలు రంగంలోకి దిగుతున్నాయి. ఒక సొల్యూషన్స్ కంపెనీ పేరిట 800 మంది, ఐటీ టెక్నాలజీస్ కంపెనీ పేరిట 600 మంది ఇలా వేల సంఖ్యలో బాధితులు మోసపోతున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి కంపెనీల నిర్వాహకులు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు ఛైర్మన్లుగా ఉన్న సొసైటీ ఫర్ సెక్యూరిటీ కౌన్సిల్‌లలో చేరకుండా ముందుగానే జాగ్రత్త పడుతున్నారు. సొంత కంపెనీలని చెబుతున్న ముఠాలు మాదాపూర్, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, రాయదుర్గం, పుప్పాలగూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో ముందుగా ఆఫీస్లను తెరుస్తున్నాయి. ఈ కంపెనీలు హైదరాబాద్, సైబరాబాద్ వంటి ప్రాంతాల్లో 1,500 నుంచి 2,000 వరకు ఉంటాయని అంచనా. వీటిల్లో 5 నుంచి 10 శాతం మాత్రమే కంపెనీలను నడిపించే ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్నవిగా నిపుణులు చెబుతున్నారు. మిగిలినవి మాత్రం నిరుద్యోగుల ఆశను ఆసరాగా చేసుకొని మోసాలకు తెర లేపడానికి పెట్టినవేనని స్పష్టం చేస్తున్నారు. ముందుగా ఈ కంపెనీల నిర్వాహకులు బాధితుల్ని నమ్మించేందుకు మినిస్ట్రీ ఆఫ్ కంపెనీ ఎఫైర్స్(ఎంసీఏ)లో తొలుత ఎల్ఎల్‌పీ లేదా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. వెబ్‌సైట్‌లో వివరాలను పొందుపరుస్తుండటంతో వాటిని చూసిన బాధితులు సులభంగా నమ్మేస్తున్నారు.

### ప్రాజెక్టుల్లేకున్నా ల్యాప్‌టాప్‌లు, వేతనాలు

తమ వలకు చిక్కి డబ్బులు చెల్లించిన వారికి ఆఫర్ లెటర్లు, ఐడీకార్డులతోపాటు పూర్తిగా నమ్మించడానికి సెకండ్‌హ్యాండ్ ల్యాప్‌టాప్‌లను సైతం అందజేస్తున్నారు. ట్రైనింగ్ పేరిట ఒకట్రెండు నెలలు కాలం గడుపుతున్నారు. అనంతరం ఉద్యోగంలో చేరారని చెబుతూ మరో ఒకట్రెండు నెలలు రూ.20 నుంచి 30 వేల చొప్పున వేతనాలు సైతం ఇస్తున్నారు. ఏవో ఒకట్రెండు ప్రాజెక్టులు చేతిలో ఉంటే వాటికోసం పని చేయిస్తున్నారు. ఈ లోపు ఇలాంటి వారితోనే మరికొందరిని రప్పించి కంపెనీలో జాయిన్ చేసుకుంటున్నారు. కొన్ని నెలలు గడిచిన తర్వాత ఇంకా తమకు ఏ ప్రాజెక్టులు రాలేదంటూ క్లయింట్లు తమను మోసం చేశారని చెబుతూ ఆకస్మికంగా ప్లేటు తిప్పేస్తున్నారు. ఒకవేళ డబ్బుల కోసం గట్టిగా అడిగితే ఎక్కడైనా కంప్లైంట్ చేసుకోండి. మేం అందరికీ ముట్టజెప్పాం అంటూ మోసగాళ్లే బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నారని బాధితులు వాపోతున్నారు.

### 'బ్యాక్‌డోర్ ఎంట్రీ'

ముఠాలు పక్కా ప్రణాళికతో పకడ్బందీగా వ్యూహాలు రచిస్తున్నాయి. తొలుత కోచింగ్ సెంటర్లలో ఇలాంటి వారి వివరాలను కొనుగోలు చేస్తున్నాయి. అనంతరం వాట్సప్‌లో లేదా ఎస్ఎంఎస్ రూపంలో వారిని మెల్లగా సంప్రదిస్తున్నాయి. తమ కంపెనీలో ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఉద్యోగులు కావాలని నమ్మబలుకుతున్నాయి. లేదంటే బ్యాక్‌డోర్ ఎంట్రీ ద్వారా ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మకంగా చెబుతున్నాయి. ఆయా కంపెనీల హెచ్ఆర్ విభాగం మేనేజర్ తమకు పరిచయమని ఇంటర్వ్యూలో మీకు సహకరిస్తారని మాయమాటలు చెప్పి బుట్టలో వేసుకుంటున్నాయి. అందుకు కొంత ఖర్చు అవుతుందని చెప్పగా, ఉద్యోగంపై ఆశతో ఉన్న నిరుద్యోగులు ఇదంతా నిజమే అనుకొని ముఠాల వలకు చిక్కుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు పక్కా..

- ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**సంగారెడ్డి, నవంబర్ 9 (జనం సాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు పక్కా అని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ డివిజన్ లోని ఎర్రగడ్డ 71, 72, 73, 74 పోలింగ్ స్టేషన్ల లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తరపున క్రాంతి కిరణ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ డివిజన్ లోని ఎర్రగడ్డ, బోరబండ ప్రజలు టిఆర్ఎస్ వైపే ముగ్గు చూపుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు హైదరాబాదులో చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈనెల 11న జరిగే ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునిత కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మునిపల్లి బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశి కుమార్,మండల నాయకులు బండారి పాండు, పిల్లోడి నాగేష్, హైదలాపూర్ విట్టల్ ఉన్నారు.




## శక్తినగర్‌లో సీసీ రోడ్డు ప్రారంభం



**హయత్‌నగర్, నవంబర్ 9 (జనం సాక్షి) :** వనస్థలిపురం శక్తి నగర్ లో రోడ్ నెంబర్ 10/1 సీసీ రోడ్డును వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగు వెంకటేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలసి ప్రారంభించారు.

# జేఎన్‌టీయూ నాచుపల్లి కళాశాలలో ర్యాగింగ్ కలకలం

**జగిత్యాల, నవంబర్ 9 (జనంసాక్షి) :** ర్యాగింగ్ పేరుతో జూనియర్లను వేధింపులకు గురి చేస్తున్నారు కొందరు విద్యార్థులు. తాజాగా జగిత్యాల జిల్లాలోని కోడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ ఘటన కలకలం రేపింది. "ఇంట్రాక్షన్" పేరుతో సీనియర్లు జూనియర్ విద్యార్థులను వేధించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో కాలేజీలో భయానక వాతావరణం నెలకొంది. బాధితుల వివరాల ప్రకారం, కొంతమంది రెండో సంవత్సరం విద్యార్థులు కొత్తగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులను "ఇంట్రాక్షన్" అనే పేరుతో మానసికంగా వేధించారు. విద్యార్థులను అవమానకరమైన ప్రశ్నలు అడగడం, గట్టిగా అరిచి




మాట్లాడడం, భయపెట్టడం వంటి చర్యలకు పాల్పడినట్లు తెలిసింది. ఈ వేధింపుల వల్ల కొందరు జూనియర్ విద్యార్థులు భయంతో తరగతులకు హాజరు కాలేదు. ఘటనపై కళాశాల అధికారులు, యాజమాన్యం స్పందించకపోవడం తల్లిదండ్రుల్లో ఆగ్రహం రేపింది. పిల్లలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని అధికారుల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే కొంతమంది తల్లిదండ్రులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్‌పై ప్రభుత్వం, యూనివర్సిటీ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, ఇలాంటి ఘటనలు ఆగకపోవడం ఆందోళన కలిగిస్తోంది. బాధిత విద్యార్థులకు న్యాయం జరిగేలా, కాలేజీలో భద్రతా చర్యలు పెంచాలని విద్యార్థి సంఘాలు సైతం డిమాండ్ చేస్తున్నాయి.

## కరాటేలో అద్భుత ప్రతిభ కనబరిచిన తూప్రాన్ విద్యార్థులు



**తూప్రాన్, నవంబర్ 9 (జనం సాక్షి) :** తూప్రాన్ మండలం కు చెందిన విద్యార్థులు దేవరకొండలో జరిగిన ఫస్ట్ నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఛాంపియన్షిప్‌లో 9 మెడల్స్ సాధించారని గ్రాండ్ మాస్టర్ గణేష్ గౌడ్ తెలిపారు. దేవరకొండలో జరిగిన "ఫస్ట్ నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఛాంపియన్షిప్‌లో తూప్రాన్ మండలం అద్భుత ప్రతిభ కనబరి ఈ టోర్నమెంట్‌లో దేశం నలుమూలల నుంచి వందలాది క్రీడాకారులు పాల్గొన్నారు. తూప్రాన్ మండలానికి చెందిన విద్యార్థులు మొత్తం 9 మెడల్స్ సాధించారని మాస్టర్ కాశీనాథ్ తెలిపారు. పోటీ లో 7 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్ సాధించినట్లు చెప్పారు. ఈ విద్యార్థులకు కరాటే శిక్షణ కాశీనాథ్ మాస్టర్ గ్రాండ్ మాస్టర్ రంగు గణేష్ గౌడ్ అందించారు. టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ అతిథులుగా చైతన్య ముఖ్య అతిథులుగా సినీ హీరో సుమన్ తల్వార్లు విజేతలకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో కూడా మన జిల్లా పేరు తీసుకురావాలని అన్నారు. గ్రాండ్ మాస్టర్ రంగు గణేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ విజయానికి పిల్లల కష్టపడిన శ్రమతో పాటు వారి పేరెంట్స్ ఇచ్చిన సహకారం ఎంతో గొప్పది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి పిల్లలు చేరుకున్నారు. ఇక ముందు రోజుల్లో ఆడపిల్లలు ఎక్కువ సంఖ్యలో కరాటేలో చేరి, తమ భవిష్యత్తును బలంగా నిర్మించు కోవాలన్నారు. ఆత్మరక్షణతో పాటు ధైర్యం, క్రమశిక్షణ నేర్చుకోవడంలో కరాటే ఎంతో ఉపయోగకరమైన కల అని తెలిపారు.

## కార్మిక సమస్యలపై అవిశ్రాంత పోరాటాలు

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ మల్లికార్జున్

**పటాన్‌చెరు, నవంబర్ 9 (జనం సాక్షి) :** కార్మికుల సమస్యలపై సిఐటియు అలుపెరుగని పోరాటాలు చేస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ మల్లికార్జున్ అన్నారు. ఆదివారం పటాన్ చెరు శ్రామిక భవన్ లో నిర్వహించిన సీనర్జీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంనకు హాజరైన యూనియన్ అధ్యక్షులు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్ మాట్లాడుతూ డిసెంబరు 7, 8, 9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిత్యము కార్మికులకు అండగా సీఐటీయూ నిలబడుతుందని, కార్మికుల సమస్యలపై అనునిత్యం ఉద్యమాలు చేస్తుందని గుర్తు చేశారు. కార్మికుల సమస్యలపై ఐక్య ఉద్యమాలకు నాంది పోసింది సీఐటీయూనేనన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలపై సిఐటియు పోరాడిందని చెప్పారు. అలాగే కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా ఉద్యమించిందని, మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా అనునిత్యం




కార్మికులను సంఘటితం చేసిందన్నారు. లేబర్ కోడుల వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారాని, ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ స్థానంలో శ్రమశక్తి నీతి 20 25 ను తెచ్చిందని వెంటనే ఉపసహరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో యూనియన్ వర్కింగ్ రైటింగ్ కే రాజయ్య మరియు జనరల్ సెక్రెటరీ శాంత కుమారు మాట్లాడారు, ఈ సమావేశంలో హరినాథ్, యాదగిరి ,సత్యనారాయణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు

- మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి



**మొయినాబాద్, నవంబర్ 9 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి పేర్కొన్నారు ఆదివారము జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో సబితా రెడ్డి తో పాటు మదనపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దా రెడ్డి వెంకట్ రెడ్డినాయకులు పాల్గొని ప్రచార ర్యాలీలో టిఆర్ఎస్కు పార్టీకి ఓటు వేసి గెలిపించాలని.. ప్రజలను అభ్యసించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని అన్నారు బిజెపి కాంగ్రెస్ పార్టీలు డ్రామాలు చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు టిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధ్యమైందని మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలంటే పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు కారు గుర్తుకు ఓటు వేసి జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత గోపీనాథ్ గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శం తీర్చిదిద్దుతా..

**కాప్రా, నవంబర్ 9 (జనం సాక్షి) :** ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని వినాయక నగర్ ఫేస్ 3 లో 10 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు ప్రారంభానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాదులో ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. కాలనీలలో ఇలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్, బద్రుద్దిన్, ఇంద్రయ్య మహేష్, గిల్బర్ట్, రవీందర్, చందు, కాలనీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాజేందర్, సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్‌సీఏపై బండి ఆగ్రహం



**హైదరాబాద్, నవంబర్ 9 (జనంసాక్షి) :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏలో జరుగుతున్న జూనియర్ సీనియర్ సెలెక్షన్‌ల పై సీరియస్ అయ్యారు. గ్రామీణ స్థాయి క్రికెటర్లకు అవకాశం కల్పించకపోవడంపై వివరాలు సేకరించారు. సెలక్షన్ కమిటీలో ఉన్న సభ్యులపైన యాక్షన్ ఉండబోతుందని హెచ్చరించారు. రాచకొండ కమిషనర్ కి సైతం సమాచారం ఇచ్చినట్లు స్పష్టం చేశారు. సెలక్షన్ కమిటీ సభ్యులు హైదరాబాద్‌లో ఉన్న నైపుణ్యం లేని క్రికెటర్లకి అవకాశం కల్పిస్తూ వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బీసీసీఐకి కూడా త్వరలో ఫిర్యాదు చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. "సెలక్షన్ కమిటీలో లక్షల రూపాయలు దండుకున్నట్టు తెలుస్తుంది. నైపుణ్యం ఉన్న క్రికెటర్ల తల్లిదండ్రులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. గతంలో మంచి పర్ఫామెన్స్ ఉన్న క్రికెటర్ ను కూడా సెలెక్ట్ చేయలేదని నా దృష్టికి వచ్చింది. దీనిపై నిజ నిజాలు త్వరలోనే బయట పెడతాం" అని బండి సంజయ్ హెచ్చరించారు.

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

- షేక్‌పేట్ డివిజన్‌లో మంత్రి వివేక్‌తో కలిసి నీలం మధు ప్రచారం..

**పటాన్‌చెరు, నవంబర్ 9 (జనం సాక్షి) :** జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నికల ప్రచారానికి చివరి రోజైన ఆదివారం షేక్ పేట్ పరిధిలోని పలు వార్డులు, కుమ్మరి బస్తీ, మున్నూరుకాపు సంఘం, గంగపుత్ర సంఘం వారితో, తదితర ప్రాంతాలలో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇంచార్జీలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప పోరులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అన్నివర్గాల నుంచి అపూర్వ మద్దతు లభిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో జూబ్లిహిల్స్ నియోజకవర్గం లో



14000కి పైగా నూతన రేషన్ కార్డు లను అందించడంతో పాటు 8000 మందికి పైగా లబ్ధి దారులను ఆయా రేషన్ కార్డు లలో చేర్చడం జరిగిందన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. ఉచిత బస్ పథకం ద్వారా జూబ్లిహిల్స్ లో పది లక్షల మందికి పైగా లబ్ధి పొంది సుమారుగా రూ.130 కోట్లను అదా చేసుకోవడం జరిగిందన్నారు. గృహ లక్ష్మీ పథకం ద్వారా 25,925 కుటుంబాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు 19,658 కుటుంబాలకు రూ. 500 వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని వెల్లడించారు. దానికి తోడు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణాలకు టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ మాత్రం నిత్యం బస్తీ ప్రజలకు అందుబాటులో ఉండే బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించిదన్నారు. నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లినా ప్రజలు నవీన్ యాదవ్ కు బ్రహ్మరథం పడుతున్నారని స్పష్టం చేశారు. జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమైందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీగణపతి, సుదర్శన హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, నవంబర్ 9 (జనం సాక్షి) :** కాప్రా డివిజన్ పరిధిలోని అరుణ్ నగర్ లో ప్రసాద్ రాజు ఏర్పాటు చేసిన లక్ష్మి గణపతి, సుదర్శన హోమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భగా ఆ స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ప్రజలందరూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ గౌడ్, బైరీ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం అందించడమే లక్ష్యం

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టీ కార్తీక్ రెడ్డి
- కోర్టు ప్రాంగణం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ

**వనపర్తి బ్యూరో, నవంబర్ 9 (జనంసాక్షి) :** పేద, అణగారిన, వెనుకబడిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, ప్రతి పౌరుడిలో న్యాయ అవగాహన పెంపొందించడమే న్యాయ సేవాధికార సంస్థల ప్రధాన ఉద్దేశమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టీ కార్తీక్ రెడ్డి తెలిపారు.న్యాయ సేవాధికార చట్టం 1987 అమలును స్మరించుకుంటూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత,లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ రజిని సూచన మేరకు నవంబర్ 9వ తేదీన వనపర్తి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రాజీమార్గమే రాజ మార్గం అంటూ కోర్టు ప్రాంగణం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ తీసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ



పేద, అణగారిన,వెనుకబడిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, ప్రతి పౌరుడిలో న్యాయ అవగాహన పెంపొందించడమే న్యాయ సేవాధికార సంస్థల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయమని, కాబట్టి ఈ న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ప్రజలు తమ హక్కుల గురించి, చట్టపరమైన రక్షణా మార్గాల గురించి సేవలు న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా పొందవచ్చని తెలియజేశారు. అలాగే లోక అదాలత్, ఉచిత న్యాయ సలహా కేంద్రాలు,మధ్యవర్తిత్వ విధానాల ద్వారా తక్షణ పరిష్కారం సాధ్యమని వివరించారు.జిల్లా ప్రజలు న్యాయ సేవల ప్రయోజనాలను వినియోగించుకోవాలని, హక్కుల రక్షణ కోసం చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చట్టం, న్యాయం దృష్టిలో ప్రతిఒక్కరూ సమానమేనన్నారు.ప్రతి ఒకరికి ఉచిత న్యాయ సేవలు, న్యాయ సలహాలు అందాలనే ఉద్దేశంతో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో లోక్అదాలత్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం న్యాయ సేవలపై పాటలు, డప్పు ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు,ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సఖి సెంటర్ ప్రతినిధి కవిత, సామాజిక కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి కలెక్టరేట్ ముందు ధర్నా విజయవంతం చేయండి



**మాగనూర్, నవంబర్ 9 (జనంసాక్షి) :** జీఓ 34ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న జిల్లా కలెక్టరేట్ లముందు నిర్వహించే ధర్నాలో దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎం పి ఆర్ డి సంఘం నాయకులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నారాయణ పేట జిల్లా కమిటీ పిలుపు మేరకు ధర్నా పోస్టర్ ను విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రలో జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.వికలాంగుల సంక్షేమ శాఖ ను ప్రత్యేక శాఖ గా మార్చాలనే జీ. వో 34 ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ నెల 10నా నారాయణ పేట కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నా లో మండలంలో ఉన్న వికలాంగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు బాబు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏం. రవి, బి. వెంకటయ్య, ఎస్. నర్సిములు, వాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లింగాయత్‌లు అన్ని రంగాల్లో రాణించాలి

- రాష్ట్రంలో 25 లక్షల లింగాయత్ జనాభా
- రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్



**సంగారెడ్డి, నవంబర్ 9 (జనం సాక్షి) :** వీరశైవ లింగాయత్ లింగ బలిజలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ పిలుపునిచ్చారు. ఆదివారం సదాశివపేట మండలంలోని తంగడపల్లి జంగమయ్య గుట్ట వరకు నిర్వహించిన వీరశైవలింగాయత్ సమాజం పాదయాత్ర, వనభోజనాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ మాట్లాడుతూ... లింగాయతులందరు అన్ని రంగాల్లో రాణించాలని, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 25 లక్షల వీరసేవ లింగాయత్‌లు ఉన్నారని అందరూ ఏకతాటిపైకి రావాలని కోరారు. వీరశైవ లింగాయత్ సమాజం నిర్వహించిన కార్యక్రమాలు నిర్వహించిన సమాజం కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ,గౌరవ అధ్యక్షులు ధనంజయ, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, పార్టీ కోశాధికారి గోవురాజు, శివకుమార్ ,సంగమేశ్వర్, సాగర్, ప్రభులింగం, జగదీశ్వర్,మల్లికార్జున్ శెట్టి, రాయికోడు మండల అధ్యక్షుడు పవన్ కుమార్శేఖర్ పాల్గొన్నారు.

# వెంకటయ్య సేవలు అమోఘం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 9 (జనం సాక్షి) :** ఉపాధ్యాయుడిగా గత 30 సంవత్సరాలు ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడంలో విజయవంతమైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకటయ్య విద్యాభివృద్ధికి అయన చేసిన సేవలు చాలా అమోఘం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ వృత్తికి సచ్చంద పదవీవిరమణ చేసిన సందర్భంగా తిరుమల హిల్స్‌లోని రిషి జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వెంకటయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య మన సమాజానికి వెలుగునిచ్చే శక్తి. ఆ వెలుగును పంచడం అంటే సర్వోత్తమ సేవ అని, 30 ఏళ్లపాటు విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించి, ఎన్నో కుటుంబాలకు ఆశా కిరణంగా నిలిచిన వెంకటయ్య



సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వెంకటయ్య పాత్ర అపూర్వం అని పేర్కొన్నారు. అనంతరం వెంకటయ్య దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, బేస్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మణ్, రిషి విద్యాసంస్థల డైరెక్టర్లు , రిషి విద్యాసంస్థల స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధర దుకాణాల ఆకస్మిక తనిఖీ

- మహబూబ్‌నగర్ రెవెన్యూ అదనపు కలెక్టర్
- డీలర్‌కు షోకాస్ నోటీసు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 9 (జనం సాక్షి) :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పలు చౌకధర దుకాణాలను మహబూబ్ నగర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదివారం తనిఖీలు చేశారు. జిల్లా కేంద్రంలో బండ్లగేరి, వీరన్నపేట్, టి. డి. గుట్ట ప్రాంతాలలో మహబూబ్ నగర్ పట్టణ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌లతో కలిసి 12, 19, 21, 34, 42 దుకాణాలను పరిశీలించారు. దుకాణాలు ఏ సమయంకు తెరుస్తున్నారు, ఎప్పుడు మోస్తున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. షాప్ నెంబర్ 34లో డీలర్ కాకుండా వేరే వ్యక్తితో షాప్ నిర్వహించడం గమనించి షాప్



అసలు డీలర్‌కు షోకాస్ నోటీసు ఇవ్వాలని మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్‌ను ఆదేశించారు. అలాగే అన్ని చౌక ధర దుకాణాలు సమయానుకులముగా ఉదయం సాయంత్రం తప్పనిసరిగా తెరిచి ఉంచాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దారులు, అర్బన్ తహసీల్దారు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## రాయితీపై రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ

- రూ:3 లక్షల విలువ చేసే పైపులు, తుంపర్ల అందజేత



**న్యాల్‌కల్, నవంబర్ 9 (జనం సాక్షి) :** పరీక్షిత్ ఇరిగేషన్ కర్మాగారం శాఖవారి ఆధ్వర్యంలో పలువురు రైతులకు 90శాతం రాయితీపై పైపులు, తుంపర పరికరాలను పంపిణీ చేశారు. శనివారం న్యాల్ కల్ లోని సహకార సంఘం కార్యాలయం ఆవరణలో.. హైదరాబాద్, సంగారెడ్డి, జహీరాబాద్, వికారాబాద్ పరీక్షిత్ ఏరియా మేనేజర్ ఆరేపల్లి వినయ్ కుమార్, స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, జహీరాబాద్ ఆత్మ కమిటీ డైరెక్టర్ విజయకుమార్, అధికార పార్టీ శ్రేణులు సత్యప్ప, శ్రీనివాస్, సురేష్, తదితరులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన రైతులు రమేష్, సంగన్న, విట్టల్ రెడ్డి, ఈరన్న, ఏవన్, బుడ్డెప్ప, మాణయ్య, తదితరులు రూ:7500 చొప్పున..10 శాతం కర్మాగారానికి చెల్లించడంతో.. 12 గురు రైతులకు 90శాతం రాయితీ మేర మంజూరైన పైపులు, తుంపర్లను పంపిణీ చేశారు. ఒక్కో రైతుకు 25 పైపులు, 5 తుంపర్లను అందజేశారు. రబీ సీజన్ ప్రారంభం కావడంతో పంపిణీ చేసిన పరికరాలను రైతులు సద్వినిగం చేసుకోవాలని సహకార సంఘం చైర్మన్ రైతులకు సూచించారు.

## నేరడుగాంలో హకా సెంటర్ ప్రారంభం




**మాగనూర్ నవంబర్ 9 (జనంసాక్షి) :** మాగనూరు మండలం నేరడగం గ్రామంలో ఆదివారం రైతుల సౌకర్యం కోసం హకా సెంటర్ ను నేరడగం మఠ పీఠాధిపతి పంచమసిద్ధ లింగ మహాస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసి నాగప్ప నాయకులు ఎల్ల గౌడ్ ఆనంద్ నాగప్ప హక యజమాని తిప్పన్న, రవి రైతులు పాల్గొన్నారు.

# ఆదర్శనగర్ రోడ్డుకు మహర్దశ

- 'జనం సాక్షి' వార్తా కథనాలకు స్పందన
- త్వరలో ప్రారంభం కానున్న సీసీ రోడ్డు పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీ ప్రజలు

**సంగారెడ్డి, నవంబర్ 9 (జనం సాక్షి) :** ఎన్నో సంవత్సరాలుగా అధ్వాన రోడ్డుతో అవస్థలు పడుతున్న ఆదర్శనగర్ కాలనీ ప్రజలు సిసి రోడ్డు మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యన ఆదర్శనగర్ కాలనీ రోడ్డుపై వలస కథనాలు ప్రచురించడం జరిగింది. జూలై 10న' రహదారులు ఇలా నడిచేది ఎలా వార్తా కథనం అలాగే జూలై 27' ఎన్నాళ్ళీ నరకం ' అనే శీర్షికలు ప్రచురించడంతో స్పందించిన మున్సిపల్ అధికారులు సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల ఆదర్శనగర్ కాలనీలోని 11వ వార్డు ఇస్మాయిల్ అపార్ట్‌మెంట్ నుండి స్పెక్ట్రా స్కూల్ వరకు అలాగే 11 వార్డ్ నేషనల్ హైవే నుంచి ఎస్సీ కాలనీ వరకు యుఐడిఎఫ్ నిధులతో సీసీ రోడ్డు మంజూరు అయినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఆదర్శనగర్ కాలనీ రోడ్లు



రహదారులు ఇలా..నడిచేది ఎలా..



ఎన్నాళ్లీ.. నరకం !

వర్షాకాలం వచ్చిందంటే కాలినడకన వెళ్లాలంటే నాన ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలోనే ఉన్న పాఠశాల విద్యార్థులు పాఠశాలకు వెళ్లి రావాలంటేనే భయపడేవారు. వర్షాకాలంలో కాలనీవాసులు రోడ్లపై నారు వేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకు రోడ్డు వేయించాలని ప్రజావాణిలో కాలనీవాసులు వేడుకోవడం జరిగింది.రోడ్డు మంజూరు కావడంతో కాలనీవాసులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలయాపన చేయకుండా మంజూరు అయిన రోడ్డును త్వరగా పూర్తి చేయాలని సంబంధిత



అధికారులకు కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకిచ్చిన హామీలు అమలు చేయాలి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రాధాకృష్ణ



**వీపనగండ్ల, నవంబర్ 9 (జనం సాక్షి) :** ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వనపర్తి జిల్లా ముఖ్యనాయకుల సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు భగత్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల ఎన్నికల డిక్లరేషన్లో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అన్నారు.గత ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలను విస్మరించిందని, తద్వారా దళిత యువకులు ఉపాధికి దూరమయ్యారని వాపోయారు. నేటి ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలను పునరుద్ధరించి దళిత యువతకు రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.బెస్ట్ అవేలబుల్ స్కూల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రభుత్వం ఫీజులు చెల్లించలేకపోవడంతో పాఠశాల యాజమాన్యం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని, ప్రభుత్వం వెంటనే ఫీజులు చెల్లించి మెరుగైన విద్య అందించాలని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని, ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పైన దాడి చేసిన నిందుతుని వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రాబోయే కాలంలో రాజ్యాంగ పరిరక్షణ కు మహనీయుల స్ఫూర్తితో దళితుల హక్కుల రక్షణ కై కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా సహా కార్యదర్శి వెంకట్రాములు, నాయకులు మురళీ, గట్టయ్య, బిసన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న శ్రీచైతన్య

**వనపర్తి బ్యూరో, నవంబర్ 9 (జనంసాక్షి) :** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల, అనుమతిని రద్దు చేయాలి ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ, జిల్లాలోని విద్యా వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అన్యాయాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా ధిక్కరిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటోందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఆదివారం సెలవు దినంగా ప్రకటించబడినప్పటికీ, ఆ స్కూల్‌లో సెలవు దినాల్లో కూడా తరగతులు నిర్వహించడం జరుగుతోందని, విద్యార్థులకు విశ్రాంతి అవసరం ఉన్న రోజుల్లో కూడా బలవంతంగా స్కూల్‌కు హాజరయ్యేలా చేయడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి, భయాందోళనలకు గురవుతున్నారని, ఇది విద్యా హక్కులకు విరుద్ధమైన చర్య" అని పేర్కొన్నారు. ఈ సంస్థలో విద్యార్థులను భయపెట్టి మా ఇష్టంతో వస్తునం అనేవిధంగా లెటర్ రాయించడం వంటి అమానుష చర్యలు జరుగుతున్నాయి. విద్యార్థులను మానసికంగా హింసించడం, బలవంతపు విధానాలతో చదివించడం అనేది




చట్టపరంగా నేరం. అయినప్పటికీ విద్యా శాఖ అధికారులు ఈ అక్రమాలపై స్పందించక పోవడం దురదృష్టకరమన్నారు. విద్యా శాఖకు బదులు ఈ తరహా సంస్థలు నడుపుతున్న యాజమాన్యమే ప్రభుత్వాన్ని ధిక్కరిస్తున్న స్థాయికి చేరుకుందని, వ్యాఖ్యానించారు. విద్యా శాఖ అధికారులను తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తూ,ఇలాంటి సంస్థలు విద్యార్థుల మనోభావాలను దెబ్బతీస్తూ, లాభాపేక్షతో వ్యవహరిస్తున్నాయని,విద్య అనేది సేవ, అది వ్యాపారం కాదన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం దెబ్బతినే విధంగా తరగతులు నడపడం, భయపెట్టడం వంటి చర్యలు విద్యా నైతికతకు విరుద్ధం. ప్రభుత్వం ఇలాంటి సంస్థలపై తక్షణ విచారణ చేపట్టి, శ్రీ చైతన్య స్కూల్ అనుమతిని రద్దు చేయాలి. బాధ్యులైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ ఎప్పుడూ విద్యార్థుల పక్షాన నిలుస్తుందని, విద్యార్థులపై అన్యాయం జరిగితే, అది ప్రైవేట్ సంస్థ అయినా, ప్రభుత్వ సంస్థ అయినా, మేము నిశ్శబ్దంగా ఉండమన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏ స్థాయిలోనైనా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే, వనపర్తి జిల్లా వ్యాప్తంగా విద్యార్థి ఆందోళనలను చేపడుతామన్నారు. అవసరమైతే జిల్లా విద్యా శాఖ కార్యాలయం వద్ద ధర్నాలు, ముట్టడులు కూడా చేపడతామని హెచ్చరించారు. చివరిగా, అర్జున్ సాతర్ల ,తల్లిదండ్రులు విద్యార్థులను కోరుతూ ,మీ హక్కుల కోసం మీరే ముందుకు రావాలని,విద్య అనేది మానవ హక్కు, దాన్ని ఎవరూ ఉల్లంఘించకూడదన్నారు. విద్యార్థులపై ఒత్తిడి, భయం, శిక్షలతో నడిపే విధానం ఏ పరిస్థితుల్లోనూ అంగీకారయోగ్యం కాదని, విద్యా శాఖ అధికారులు, జిల్లా పాలకులు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, నందు, మహబూబ్, సంతోష్, వంశీ, బలరాం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# కోటగుళ్ల సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చింది

- రాతి నిర్మాణాలు ఎంతో అద్భుతం
- ఇక్కడి శిల్ప సంపద ఎంతో ఆకట్టుకుంది
- ఐఏఎస్ ల శిక్షణ బృందం
- కోటగుళ్ల సందర్శన స్వామి వారికి ప్రత్యేక పూజలు

గణపురం, నవంబర్0 9 (జనం సాక్షి ): కాకతీయులు నిర్మించిన కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చిందని శిక్షణ ఐఏఎస్ బృందం తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఐఏఎస్ శిక్షణ బృందం 12 మంది అనురాగ్ రంజన్, వటాస్ రాజ్, కృష్ణ ఝా, విపశయన తన్వర్, కృష్ణ సి, విశేష్ సింగ్, తుషార్ సింగ్, ఆదిత్య సింగ్, మయాంక్ ఖండేల్వాల్, మణిమాల ఎన్, విశాల్ సింగ్, పవార్ అక్షయ్ విలాస్, రితికా రాత్ కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో సాంప్రదాయబద్ధంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం వారు ఆలయ విశిష్టతను సీనియర్ జర్నలిస్ట్ రచయిత తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు. ఆలయ చరిత్రను తెలుసుకొని వారు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోటగుళ్లను సందర్శించడం ఇక్కడి ఆలయాల నమూనా తమను ఎంతో ఆకట్టుకుందని రాతి కట్టడాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. సుమారు గంటపాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపి ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్ మహా ముత్తారం డీటీ , సందీప్, గణపురం ఆర్ఐ చెక్క దేవేందర్, గుడాల తిరుపతి రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.



# పాలిటిక్స్ పక్కా చేస్తా..

- ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా
- పాలకపక్షం ప్రతిపక్షం పనిచేయటం లేదు
- 20 ఏళ్లు టిఆర్ఎస్ లో పనిచేస్తే అవమానకరంగా బయటికి పంపారు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



వరంగల్ బ్యూరో, నవంబర్ 09 (జనం సాక్షి) : 'నేనుపాలిటిక్స్ పక్కా చేస్తా..ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా .. కానీ దానికి ఇంకా సమయం ఉందని ప్రస్తుతం ప్రజల సమస్యలపైనే పోరాటం చేస్తా'నని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూపాలక పక్షం, ప్రతిపక్షం పనిచేయటం లేదు. ప్రభుత్వాన్ని అడిగే పని జాగృతి చేస్తోంది అన్నారు.కేసీఆర్ తండ్రిగా పిలిస్తే వెళ్తాను. రాజకీయంగా వెళ్లే పరిస్థితి ఇక లేదు అన్నారు. బీఆర్ఎస్ లో నన్ను ప్రోటోకాల్ పేరుతో నిజామాబాద్ కే కట్టడి చేశారు,టీచర్ ను ట్రాన్స్ ఫర్ చేసుకునే పరిస్థితి లేకుండే. ఇంక అవినీతి ఎక్కడ చేస్తాను అన్నారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని రూ.11 వందల కోట్ల నుంచి రూ.17 వందల కోట్లకు పెంచారు అని కవిత వివరించారు. ఒక బినామీ కంపెనీకి పనులు ఇచ్చారు. అది హరీష్ రావు బినామీ కంపెనీ అని అన్నారు. దానిపై విజిలెన్స్ విచారణ వేసిన ప్రభుత్వం ఎందుకు నివేదిక తెప్పించుకొని చర్యలు తీసుకోవటం లేదు? అని ప్రశ్నించారు.తెచ్చుకున్న తెలంగాణ కొందరి తెలంగాణ కాకుండా అందరి తెలంగాణ కావాలి. అసమానతలు లేని తెలంగాణ కావాలన్నదే నా లక్ష్యం.విద్య, వైద్యం విషయంలో తెలంగాణ ప్రజలు గుండె మీద చేయి వేసుకొని నిద్ర పోయే పరిస్థితి ఉండాలి.మహిళలు, విద్యార్థులు, యువతకు రాజకీయాల్లో అవకాశాలు రావాలి. స్టూడెంట్ యూనియన్ ఎన్నికలు మళ్లీ మొదలు పెట్టాలి. అలాంటప్పుడే కొత్త నాయకత్వం వస్తుంది. ప్రజల తరపున అడిగేటోళ్లు లేరు. అందుకు మేము ఆ పని చేస్తున్నాం. బీసీ ల విషయంలో మా కమిట్ మెంట్ కొనసాగుతుంది అన్నారు.బీసీలకు చట్ట సభల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలుగా అవకాశం రావాలన్నదే నా లక్ష్యం.స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు మొదటి అడుగు మాత్రమే. 20 ఏళ్లు బీఆర్ఎస్ లో పనిచేస్తే నన్ను అవమానకరంగా బయటకు పంపించారు అన్నారు.కనీసం నాకు షోకాజ్ నోటీసు కూడా ఇవ్వలేదు అని కవిత వివరించారునేను తెలంగాణ బిడ్డనే. ఆకలినైనా తట్టుకుంటా. అవమానాన్ని మాత్రం తట్టుకోను. పొలిటికల్ గా బీఆర్ఎస్ తో నాకు ఎలాంటి సంబంధం లేదు అని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లా పాత్ర మరవలేనిది. ఉద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చిన జిల్లా. వరంగల్ అనగానే నాకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ గుర్తుకు వస్తారు. సమ్మక్క, సారలమ్మ ల గురించి కచ్చితంగా మాట్లాడుకోవాలి.మా పర్యటన ములుగు జిల్లాకు వెళ్లేసరికి సమ్మక్క, సారలమ్మ జాతర జరుగుతుంది అని కవిత పేర్కొన్నారు. కేంద్రంలో మూడు సార్లు గెలిచిన బీజేపీ తో మనకు పైసా పని కాలేదు. ఒక్క పెద్ద సమస్యను కూడా వాళ్లు తీర్చలేదు.

వరంగల్ అంటే రైల్వే హబ్. అలాంటి వరంగల్ లో కూడా పెద్ద సమస్యను తీర్చలేదు అన్నారు.బీఆర్ఎస్ పదేళ్లలో పాలనలో కొన్ని మంచి పనులు చేసుకున్నాం. కానీ ఇంకా చాలా చేయాల్సి ఉంది. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లు పరిస్థితి ఉంది అని విమర్శించారు. ఇక ఈ మూడేళ్లయిన ప్రభుత్వం అభివృద్ధి పనులు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల లేకుండా చూడాలి అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల హక్కుల కోసం మొకుముత్తాదులతో ఉద్యమిస్తాం

- కల్లు గీత కార్మిక సంఘం నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక




ములుగు ప్రతినిధి, నవంబర్ 09(జనంసాక్షి) : తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ములుగు జిల్లా మహాసభ లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా పులి నర్సయ్య గౌడ్, అధ్యక్షులుగా గుండెబోయిన రవిగౌడ, కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ తో పాటు జిల్లా ఉపాధ్యక్షులుగా రంగు సత్యనారాయణ గౌడ్, పులి రమేష్ గౌడ్, గాజుల ఈశ్వర్ గౌడ్, సహాయ కార్యదర్శిలుగా చిక్క అశోక్ గౌడ్, రుద్రబోయిన మల్లేష్ గౌడ్, ఉయ్యాల మధుకర్ గౌడ్, మామిండ్ల సంపత్ గౌడ్, కమిటీ సభ్యులుగా మునిగాల సురేష్ గౌడ్, తాటి లచ్చులు గౌడ్, గడ్డం రాజ మొగిలి గౌడ్, మూల రత్నాకర్ గౌడ్, బొమ్మగాని గనేష్ గౌడ్, నక్క యాకయ్య గౌడ్ మొత్తం 16మంది తో జిల్లా కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ, కల్లు గీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల హామలు కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు.

# వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి




హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 9 (జనం సాక్షి) : వృత్తి విద్యలో శిక్షణ పొందిన యువతీ, యువకులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మర్కజీ వారు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష వారి సౌజన్యంతో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల హనుమకొండలో జాబ్ మేళాను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదవడం ద్వారా మాత్రమే కాకుండా వృత్తి విద్యలను అభ్యసించడం ద్వారా కూడా యువత నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. అదే విధంగా వివిధ ప్రైవేట్ కంపెనీలు ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యలను అభ్యసించే విద్యార్థుల కొరకు అవకాశాలను ఇచ్చి వారి నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా అవకాశాలను కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 2015 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన ఈ వృత్తి విద్యా కోర్సులు 2030 నాటికల్లా అన్ని పాఠశాలకు విస్తరించనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ డాక్టర్ బి మన్మోహన్ , హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి జి.నెహ్రూ నాయక్, ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి. జగన్నాథం, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఒకేషనల్ టీచర్స్, ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు,ఎన్సిసి క్యాడెట్లు అధిక సంఖ్యలో ఉద్యోగార్థులు పాల్గొన్నారు. వివిధ కంపెనీలకు ఎంపికైన 214 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.

# సంతోషం ప్రాణాంతకం కానివ్వకండి

- బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్




బెల్లంపల్లి, నవంబర్ 9 (జనంసాక్షి) : సంతోష సమయాన్ని ప్రాణాంతకం చేసుకోవద్దని బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డీజేల వాడకం వల్ల గుండెపోటుతో ప్రాణాలు పోతున్న సంగతి మనందరం గమనిస్తున్నామని అయినా డీజేలు వాడుతున్నామని అన్నారు. బతుకమ్మ పండగ సందర్భంగా డీజే శబ్దాలతో రాష్ట్రంలో ఇద్దరు మహిళలు మరణించిన విషయం విధితమే అన్నారు. కరీంనగర్ జిల్లాలో జరిగిన ఒక డీజే కార్యక్రమంలో 70 ఏళ్ల వ్యక్తి డాన్స్ చేస్తూ గుండెపోటు మృతి చెందాడని, ఇలాంటి సంఘటనలు మనందరికి హెచ్చరికగా ఉండాలన్నారు. వైద్యుల హెచ్చరిక ప్రకారం అధిక శబ్దం, లైట్లు, రాత్రివేళల వేడుకలు గుండె, మెదడుకు ఆరోగ్యానికి హానికరం అన్నారు. వృద్ధులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు ఇటువంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. అధిక శబ్దం, లైట్లు గుండెకు ప్రమాదం అన్నారు. ఆనందం కోసం జీవితం పణంగా పెట్టొద్దన్నారు. శబ్దాన్ని నియంత్రించి, ప్రాణాన్ని కాపాడుకోవాలన్నారు. ఆనందం ప్రాణాంతకంగా మారనివ్వద్దని సూచించారు. పెద్ద శబ్దంతో డీజేలు నిర్వహించే వారు చట్టపరమైన చర్యలకు గురవుతారన్నారు. ప్రజలు డీజే శబ్దాలకు దూరంగా ఉండి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు.

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు!

- అక్రమంగా తరలుతున్న కలప దుంగలు...
- గ్రామాల్లో కొనసాగుతున్న దళారుల దందా...
- చోద్యం చూస్తున్న అటవీ శాఖ అధికారులు...





చెన్నారావుపేట, నవంబర్ 9 (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రతిష్టాత్మకంగా హరితహారం, వన మహోత్సవం కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. అంతేకాక రోడ్లకు ఇరువైపుల, వ్యవసాయ భూముల వద్ద మొక్కలను నాటిస్తూ అదేవిధంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేస్తూ వాటిని నాటి బాధ్యతగా సంరక్షించాలని కోరుతూ ఒక వైపు హంగు ఆర్భాటాలతో ప్రచారం చేస్తుంది. అంతేకాక అటవీ శాఖ అధికారులు కూడా పెద్ద మొత్తంలో రోడ్లకు ఇరువైపుల మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు. కానీ అందుకు విరుద్ధంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన కొందరు దళారులు యదేచ్ఛగా పచ్చని చెట్లపై గొడ్డలి వేటును వేస్తున్నారు. ఇదే కాక గ్రామాలలో ఉన్న పచ్చని చెట్లను అక్రమంగా నరికివేస్తూ కర్రను వాహనాలలో తరలించుకుపోతున్నారు. అయినా అక్రమ కలప రవాణాను అరికట్టి నివారించాల్సిన అటవీశాఖ అధికారులు, సిబ్బంది పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తూ 'మామూలుగా' తీసుకుంటున్నారని పలు గ్రామాల ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు.

## గ్రామాల్లో నుండి అక్రమంగా తరలుతున్న కలప...

గ్రామాలలో నుండి కలప అక్రమంగా తరలిపోతుంది. మండలంలోని చెన్నారావుపేట, పాపయ్యపేట, బాపునగర్, ఎల్లయ్యగూడెం, జల్లి, ఉప్పరపల్లి, కోనాపురం, లింగగిరి, అక్కల్ చెడ, ఖాదర్ పేట, బోజేరువు, లింగాపురం గ్రామాలు శివారు తండాలలో నుండి కలపను మిషన్ల సహాయంతో కోస్తూ అక్రమంగా తరలిస్తున్నారు. జామాయిల్, వేప, తుమ్మ, టేకు, చింత ఇతర రకాల చెట్లను కొందరు వ్యాపారులు అటవీశాఖ అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా నరికివేస్తూ కలప దుంగలను ట్రాక్టర్లు, డీసీఎంలు, ఇతర వాహనాల్లో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

## పట్టణాలకు తరలుతున్న కలప...

అక్రమంగా నరికి వేసిన కలపను వాహనాలలో పట్టణాలకు యదేచ్ఛగా తరలిస్తున్నారు. చెన్నారావుపేట నుండి వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, నర్సంపేట, నెక్కొండ పట్టణ ప్రాంతాలకు రాత్రి వేళలో, తెల్లవారుజామున కర్ర కోత మిల్లులకు యదేచ్ఛగా తరలిస్తున్నారు. కొందరు వ్యాపారులు ఇదే వ్యాపారంగా కొనసాగిస్తూ ఒక ట్రిప్పుకు 10వేల నుండి 20వేల వరకు కర్రను బట్టి అమ్మకాలను చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు.

## 'మామూలుగా' తీసుకుంటున్న అటవీశాఖ అధికారులు...

ఒకవైపు గ్రామాలలో నుండి కర్ర అక్రమంగా తరలిపోతున్న అటవీ శాఖ అధికారులు, సిబ్బంది 'మామూలుగా' తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తుమ్మ, వేప, జామాయిల్, టేకు, చింత వివిధ రకాల చెట్లకు సంబంధించిన పెద్ద పెద్ద దుంగలను ట్రాక్టర్లు, డీసీఎంలు ఇతర వాహనాలలో అక్రమంగా తరలిస్తుంటే స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగానే వెంటనే వచ్చి ట్రాక్టర్లు, డీసీఎంలను పట్టుకొని దళార్ల వద్ద మామూల్లు తీసుకొని వదిలి వేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అంతేకాక కొందరు దళారులు అటవీ శాఖ అధికారులకు నెల నెల మామూల్లు ఇస్తూ తమ కర్ర దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్లు బాహాటంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంటనే అటవీశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తమై గ్రామాలలోని పచ్చని చెట్లను గొడ్డలి వేటుకు గురికాకుండా కాపాడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.





# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- 2.70 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ

నెక్కొండ అక్టోబర్ 9 (జనం సాక్షి) : నెక్కొండ మండల కేంద్రంలోని దీక్షకుంట గ్రామంలో 13 రోజుల నుండి జరుగుతున్న జూట్ బ్యాగుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నకిలీలను అరికట్టి విధంగా మరియు ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి మహిళా సంఘ సభ్యులు నడుం బిగించి వాటికి సంబంధించిన ఉత్పత్తులను గ్రామాలలోని తయారుచేసి ఆర్థికంగా నిలదొక్కు కోవాలని సూచించారు, గ్రామంలో పశుసంపద పెంచుకొని నాణ్యమైన పాలు గుడ్లు మాంసం అందించే విధంగా చూడాలని చెప్పారు అదేవిధంగా గ్రామ సంఘ సమావేశం మందిరానికి అదన గదుల నిర్మాణం మరియు జూట్ బ్యాగుల కుట్టడానికి మిషనరీ అందిస్తానని మార్కెటింగ్ కూడా సహాయం చేస్తానని తెలియజేశారు , ఈ కార్యక్రమంలో 14 సంఘాలకు రెండు కోట్ల 70 లక్షల రూపాయల బ్యాంకుల ఇంకా రుణాలు చెక్కును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాంరెడ్డి , నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ , నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి , అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుకా దేవి , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత , జేడీఎం శ్రీనివాస్, నేను కిరణ్ కుమార్ ఏపిఎం, సీసీ మోహన్ బాబు, ఎస్.బి.ఐ నుండి బషీర్ శిక్షకురాలు అనిత, వివో ఏలు ఏకాంబరం, మధుకర్, గ్రామ సంఘం అధ్యక్షురాలు లతా, గ్రామ సంఘ పాలకవర్గ సభ్యులు, 35 మంది శిక్షణ తీసుకున్న వారు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
10 నవంబర్ 2025

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు ఖాయం



**ఖమ్మం రూరల్, నవంబర్ 9 (జనం సాక్షి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ బోరబండ డివిజన్లో ప్రచారానికి వచ్చిన బోరబండ డివిజన్ ఇంచార్జ్ మందుల సామేలు కుమారుడు,మందుల సూర్య కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, ఖమ్మం రూరల్ మండలం నాయకులు మద్ది వీరారెడ్డి, తోట వీరభద్రం, తేజావత్ పంతులు నాయక్,అజ్మీర అశోక్ నాయక్,ముత్యం కృష్ణారావు, గునిగంటి సురేష్, అరేంపల రామయ్య, మొండెం వెంకటేష్,సంగిరెడ్డి బోసిరెడ్డి, మద్ది వెంకటరెడ్డి స్థానిక నాయకులతో ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి హస్తం గుర్తుపై అత్యంత మెజారిటీ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజా ఆశయాలను నెరవేర్చగల సామర్థ్యం కలిగిన నాయకుడు నవీన్ యాదవ్ విజయంతో జూబ్లీహిల్స్ అభివృద్ధికి కొత్త దశ ప్రారంభం అవుతుందని ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదాలు కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు సామాజిక తెలంగాణ నిర్మాణంలో కీలక అడుగు

● **ప్రొఫెసర్ కోదండరాం**

**సూర్యాపేట ప్రతినిధి, నవంబర్ 9 (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన సామాజిక తెలంగాణ నిర్మాణంలో కీలక అడుగు అని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ జన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువజన సమితి నాయకులు నారబోయిన కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన సామాజిక తెలంగాణ బీసీ రిజర్వేషన్లు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంపై జరిగిన సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ప్రజలు ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం వర్గాల నుండి తెలంగాణ ఆధిపత్య వర్గాలకు అధికార బదలాయింపు కొరకు కాదని, ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించడం కొరకు సాధించుకున్నామని అన్నారు.ఆ దిశగా అడుగులు వేయడమే తెలంగాణ ప్రజల యొక్క కర్తవ్యమని అన్నారు.బీజేపీ మొదటి నుంచి కుల గణనకు వ్యతిరేకమని, రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.అందరూ ఐక్యంగా పోరాడి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించాలన్నారు.ప్రజలకు కావాల్సింది ఉచిత పథకాలు కాదని సమానత్వం, ఆత్మగౌరవం అన్నారు.రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాలు, ఆర్డినెన్సులను ఆమోదం లభించకపోవడం దురదృష్టకరమన్నారు.రిజర్వేషన్లు 50 శాతం దాటొద్దు అనేది సుప్రీం కోర్టు తీర్పు కాదని,1931 బీసీ సెన్సస్, 1961 సెన్సస్, 1979 మండల కమిషన్ రిపోర్టులను పరిగణనలోకి తీసుకొని అప్పటి పరిస్థితుల్లో కోర్టు ఆ అభిప్రాయం వ్యక్తం చేసిందని చెప్పారు.రిజర్వేషన్లు సవరించుకోవచ్చని మండల కమిషన్ రిపోర్టులోనే ఉందన్నారు. రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి న్యాయ సమీక్ష నుండి రక్షణ కల్పించాలని అన్నారు.సామాజిక అసమానతలను నిర్మూలించడంలో రిజర్వేషన్లు కీలక సాధనమని, తెలంగాణ జన సమితి పార్టీ ఏర్పడినదే సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసమని పేర్కొన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, ఉన్న రిజర్వేషన్లను కూడా తగ్గించారని విమర్శించారు.రాబోయే నవంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా సదస్సులు, సెమినార్లు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని, డిసెంబర్లో హైదరాబాద్లో భారీ ర్యాలీ, జనవరిలో ఢిల్లీలో దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని ప్రకటించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ మాట్లాడుతూ బిజెపి నాయకులు ఇక్కడ మద్దతు తెలపడం కాదని,ఢిల్లీలో ఉన్న పార్టీ వైఖరి ఏమిటో చెప్పే విధంగా ఆ పార్టీ నాయకత్వం మీద ఒత్తిడి తేవాలని అన్నారు. గతంలో తెలంగాణ బిల్లు కొరకు కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ మెట్ల మీద నిరసన తెలిపారని, అదే తరహాలో నేడు బిజెపి ఎంపీలు ఢిల్లీలో పోరాటం చేయాలని అన్నారు.బీసీ రిజర్వేషన్ సాధన కొరకు వివిధ రకాలుగా జరుగుతున్న ఉద్యమం సమన్వయంతో సాగాలని అన్నారు.అనంతరం సదస్సులో పలు తీర్మానాలను ఆమోదించారు.కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల బిల్లును 9వ



షెడ్యూల్లో చేర్చాలన్నారు.రాబోయే శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని కోరారు.బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ ఉద్యమ రీతిలో ఐక్య ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర పాలకులతో చర్చించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్, బీసీ జేఏసీ కన్వీనర్ చలమల్ల నరసింహ, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ నాయక్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, యువజన సమితి జిల్లా కార్యదర్శి నాగు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, పార్టీ జిల్లా నాయకులు సుమన్ నాయక్, బిసి సెల్ జిల్లా నాయకులు పిట్టల మురళి, పట్టణ మైనార్టీ ఎస్టీ సెల్ కన్వీనర్ సతీష్, నాయకులు భాషబోయిన వేణు, సతీష్, లోకేష్, భరత్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఊరి ప్రజల గొంతు తడిపారు



**పెనుబల్లి, నవంబర్ 9 (జనం సాక్షి) :** సొంత ఊరుకోసం తనవంతు సేవచేయాలనే సంకల్పంతో గ్రామ ప్రజల దాహర్తి తీర్చాలనె సదుద్దేశంతో అదే గ్రామానికి చెందిన ఈమని దుర్గాప్రసాద్ శ్రీ చైతన్య విద్యాసంస్థల జిఎంఆదివారం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్ ను గ్రామ పెద్దలు చిన్న వెంకటేశ్వరరావు, ఈమనివెంకట్రావు, మాజీ సర్పంచ్ కనగాల జయలక్ష్మి ప్రారంభించారుఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ దాత ఈమని దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కీర్తిశేషులు మా మాతృమూర్తి,ఈమని సాంబవతి,మృతి చెంది తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, తాతయ్య అమ్మమ్మ కీర్తిశేషులు కనగాల బాపమ్మ ల జ్ఞాపకార్థం రూ. 5 లక్షల వ్యయంతో గ్రామ ప్రజలకోసంవారికి ప్రధాన అవసరమైన త్రాగు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.,ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగ పరుసుకోవలని కోరారు,గ్రామ అభివృద్ధి, ప్రజలకు సహాయసాకారాలు తన శక్తి మేర అందిస్తామని తెలిపారు, ఈ సందర్భంగాఈమని దుర్గాప్రసాద్ కు తన కుటుంబ సభ్యులకు గ్రామస్థులు ప్రత్యేక అభినందనలు తెలిపి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కనగాల సాంబశివరావు, మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షులు కనగాల సురేష్ బాబు,ఈమని సతీష్, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## చేవెళ్లలో మొకొన్నజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చేవెళ్ల, నవంబరు 9 (జనంసాక్షి) :** ఈనెల 10వ తేది సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని చేవెళ్ల ప్రాథమిక సహకార సంఘం సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ...చేవెళ్ల సహకార సొసైటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతులు మీదుగా మొక్కజొన్నల కొనుగొలు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. మండలంలోని రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు..

# వరి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

**మర్రిగూడ, నవంబర్ 9 (జనం సాక్షి) :** వరి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని, మద్దతు ధర చెల్లించాలి అని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. ఆదివారం మర్రిగూడ మండలం శివన్న గూడెం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం నాయకులు సందర్శించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల ధాన్యం వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పోశారనీ, అయితే నేటికీ ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు ప్రారంభించకపోవడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరుస్తోందని అన్నారు. రైస్ మిల్లుల కేటాయింపు ఇప్పటికీ జరగలేదని, రైతులు మాచర్ వచ్చినప్పటికీ ధాన్యం కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో రైతులు నేరుగా రైస్ మిల్లులకు ధాన్యం ఇచ్చే పరిస్థితి ఏర్పడి, క్వింటాలుకు రూ.1600 నుండి 1800 మాత్రమే ఇస్తూ మధ్యవర్తులు దోపిడీ చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పత్తి పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, పెట్టుబడులు తిరిగి రాని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇవ్వకపోవడం రైతులపై



పెద్ద భారమని విమర్శించారు. "రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వెంటనే ధాన్యం కొనుగోలు చర్యలు ప్రారంభించి, రైస్ మిల్లులను కేటాయించి, బోనస్ చెల్లించాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, రైతు సంఘం మండల నాయకులు మైల నాయకులు సత్తయ్య,డివైఎఫ్ఐ మండల నాయకులు ఏరుకొండ రాఘవేంద్ర, ప్రజానాట్యమండలి మండల నాయకులు గడ్డం రాంబాబు, రైతులుఎరుకలి బిక్షం,నీలకంఠం శివ, జంగయ్య, రాములు,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 1969 ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



సూర్యాపేట ప్రతినిధి, నవంబర్ 9 (జనంసాక్షి) : 1969 ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామరాజు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మినారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 1969 ఉద్యమకారులను మరిచిందన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 1969 ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించి వారికి ఇంటి స్థలంతో పాటు జీవనభృతి కల్పిస్తామని హామీ ఇచ్చి మరిచిందన్నారు.తాము తమ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఉద్యమానికి మించి పోరాడుతున్న తమను విస్మరిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు 1969 ఉద్యమకారులకు ఇంటి స్థలంతో పాటు జీవన భృతి, ఉచిత వైద్యం, ఉచిత ప్రయాణ సౌకర్యం అందించాల్సిందిగా డిమాండ్ చేశారు.తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై మరో ఉద్యమానికి శ్రీకారం చూడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు సీతారాంరెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి, ముత్తినేని వెంకట్, చెలినమ్మ, బంధు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ, కిషన్ నాయక్, జగిని దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

● **తప్పిన పెను ప్రమాదం**



టేకులపల్లి, నవంబర్ 9 (జనంసాక్షి) : ఇల్లందు, కొత్తగూడెం ప్రధాన రహదారిలో టేకులపల్లి మండల పరిధిలోని బేతంపూడి సమీపాన మూలమలుపు వద్ద ముందు వెళ్తున్న కారును ఓవర్టేక్ చేసే క్రమంలో వెనుకాల నుండి ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో కారు వెనుక భాగం ధ్వంసం కాగ కారులోని ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ప్రత్యక్షంగా చూసిన స్థానికుల కథనం ప్రకారం కారులో ప్రయాణిస్తున్న వారు కొత్తగూడెం నుండి గుంజేడు ముసలమ్మ దైవ దర్శనానికి వెళ్తున్న క్రమంలో కొత్తగూడెం వైపు నుండి ఇల్లందుకి వెళు_న్న ఆర్టీసీ బస్సు బేతంపూడి సమీపాన మూలమలుపు వద్ద ఆర్టీసీ డ్రైవర్ అతి జాగ్రత్త మూలాన ఓవర్టేక్ చేసే క్రమంలో కారు వెనుక భాగాన్ని ఢీ కొట్టాడు. దీంతో కారు వెనుకాల టైరు తో పాటు వెనుక భాగం ధ్వంసం అయ్యింది. కారు డ్రైవర్ చేకచక్యంగా అదుపు చేసుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు.దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. సమాచారం తెలుసుకున్న టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఏ రాజేందర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. వాహనాలను టేకులపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐటీసీ సన్ ఫీస్ట్ ఫెంటాస్టిక్ చాకో ఆవిష్కరణ

**హైదరాబాద్, నవంబర్ 9 (జనం సాక్షి) :** అనుకూలమైన ప్యాకేజింగ్ రూపంలో స్క్వీజబుల్ (నొక్కబడే) రిచ్ అండ్ స్మూత్ మోల్టన్ చాకో, చాకో మెల్ట్ ను కేవలం రూ.5 సరసమైన ధరకు ప్రారం భించడం ద్వారా ఐటీసీ సన్ ఫీస్ట్ ఫెంటాస్టిక్ మరో నూతన ఉత్పత్తిని విడుదల చేసినట్టు ఐటీసీ ఫుడ్స్ డివిజన్ మార్కెటింగ్ హెడ్ అనుజ్ బన్సల్, ఎఫ్సీబీ ఉల్కా క్రియేటివ్ డైరెక్టర్ సుచిత్రా గహ్లోట్ ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకట నలో తెలిపారు.సన్ ఫీస్ట్ ఫెంటాస్టిక్ చాకో మెల్ట్ అనేది ఒక ప్రత్యేకమైన ఉత్పత్తి అని, ఇది చాక్లెట్ ను కేవలం బార్ లేదా బైట్ గా మాత్రమే కాకుండా, విలక్షణమైన అనుభవంగా కూడా తిరిగి ఊహిస్తుం దన్నారు. ప్యాక్ నుండి నేరుగా తాగినా, బ్రౌనీస్ పై చల్లినా, పరాఠా, టోస్ట్ పై రాసినా, లేదా ఐస్ క్రీంలు, పండ్లపై పోసినా చాకో మెల్ట్ బాగుంటుందని అన్నారు.లాంచింగ్ తో సన్ ఫీస్ట్ ఫెంటాస్టిక్ కాటగిరి ఆవిష్కరణ శ్రేణిలో ప్రముఖమైనదిగా కొనసాగు తోందని అన్నారు. చాకొలెటీ ఆనందాన్ని ఏ సమ యంలోనైనా, ఎక్కడైనా ఆనందించడానికి ఆధుని క వినియోగదారులకు ఆధునికమైన, ఉత్తేజకర మైన పద్ధతిని అందిస్తోందని అన్నారు.

## భువనగిరి అర్బన్ కాలనీలో అగ్నిప్రమాదం



**భువనగిరి, నవంబర్ 9 (జనం సాక్షి) :** భువనగిరి అర్బన్ లోని తడక ప్రమీల భర్త లేట్ ప్రకాష్ లోని ఇంట్లో అగ్నిప్రమాదం ఆదివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో ఇంట్లో మంటలు అంటుకొని ఇంట్లో ఉన్న డబ్బు, బంగారం, బియ్యం బట్టలు, బీరువులో ఉన్న పూర్తిగా దగ్ధమయ్యాయి, మంటలు అంటుకున్న సమయంలో ఇంట్లో ఎవరూ లేరు, ఇంట్లో నుండి మంటలు రావడంతో ఇరుగు పొరుగు వారు చూసి ఇంటి తాళం పగలకొట్టి మంటలు ఆర్పారు, సుమారు 5 లక్షల వరకు నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.

## రైతు కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం



**చౌటుప్పల్, నవంబర్ 9 (జనం సాక్షి) :** అప్పుల బాధతో మృతిచెందిన మండలం పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పత్తి రైతు ఇటికాల ఉపేందర్ రెడ్డి (43) కుటుంబాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పరామర్శించారు. రైతు కుటుంబాన్ని ఆదుకునేందుకు చలమల్ల కృష్ణారెడ్డి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు ప్రకటించారు.ఉపేందర్ రెడ్డి పిల్లల చదువులకు తాను అన్ని విధాలా సహకరిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ కోసం ఉమ్మడి జిల్లా స్థాయి సెలక్షన్స్



**సూర్యాపేట ప్రతినిధి, నవంబర్ 9 (జనంసాక్షి) :** ఈ నెల 13 నుంచి సిద్దిపేటలో జరగనున్న 8వ తెలంగాణ సీనియర్ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ కొరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ గుండారి ప్రకాష్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వాలీబాల్ సెలక్షన్స్ నిర్వహించినట్లు సూర్యాపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రహరి నాగరాజు తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సెలక్షన్స్ ను ప్రారంభించి మాట్లాడారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ విభాగంలో ఎంపికలను నిర్వహించామన్నారు.ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరఫున పాల్గొనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి మన్నెం సీతారాంరెడ్డి, మోత్కూరి సందీప్, రాచకొండ కృష్ణ, గుడిసె శేఖర్, ఉపేందర్, నరేష్, కిరణ్, నవీన్, శ్రీనివాస్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# భట్రాజులు అన్ని రంగాల్లో రాణించాలి

● **మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 9 (జనం సాక్షి) :** భట్రాజు కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం గాజుల రామారం డివిజన్ పరిధి నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ప్రాంగణంలో భట్రాజు సంఘం మేడ్చల్ శాఖ,కుత్బుల్లాపూర్ శాఖల ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భట్టు దీవెన బ్రహ్మ దీవెన అని పండిత విద్వాంసులుగా ఎంతో ప్రాచుర్యం గల కులమన్నారు. కులస్తులందరూ సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.భట్రాజు సంఘం భవన నిర్మాణం కోసం తన వంతు సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.వనభోజన వేడుకలు ఐక్యతకు నిదర్శనమన్నారు.మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కూరపాటి కరుణాకర్ రాజు,లోలబట్టు కృష్ణంరాజు లు మాట్లాడుతూ కులస్తులందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలనే సంకల్పంతో ఇటువంటి వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం కీర్తి శేషులు పూడిమూడి విజయలక్ష్మి నారాయణరాజు శారద దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉడిమూడి రాఘవరాజు ఇంటర్,డిగ్రీ బీ.టెక్ లలో ఉత్తమ ఫలితాలు సాధించిన భట్రాజు కుల విద్యార్థులకు "మెరిట్ విద్య స్కాలర్షిప్"లను కార్పొరేటర్ రావుల శేషగిరి,బిజెపి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె.శేఖర్ యాదవ్,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి,సంఘ సభ్యులతో కలిసి ఎంపీ.చేతుల మీదుగా అందజేశారు. అనంతరం క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వివిఎల్. నరసింహరాజు,చిత్రాల రేవతి నంద్ భట్, జిల్లా కోశాధికారి ఏనుగుదాటి శివాజీ రాజు,సంఘ సభ్యులు సరికొండ శ్రీనివాసరాజు,వీణ వీరరాజు,వెంగల్ రాజు శ్రీనివాసరాజు,వి.వి.రాఘవ రాజు,మొగసాటి సుధీర్ కుమార్



రాజు,వేమరాజు శేషరాజు,బాహటం కృష్ణార్జున రాజు,దురేందర్ రాజు, కూరపాటి శ్రీరామరాజు,సరస్వతి నరేందర్ రాజు, కుత్బుల్లాపూర్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు,తంగెళ్ల రాధాకృష్ణ భట్,సరికొండ పాపరాజు, మహిళ ప్రతినిధులు ఏనుగుదాటి పరమేశ్వరి, తంగెళ్ల సుజాత, ఉడిమూడి సత్యవాణి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## 2019లో భర్తకు విడాకులు.. ఆరేళ్లుగా లక్షల కోట్లు విరాళం



డబ్బు సంపాదించే కొద్దీ ఇంకా పోగుచేసుకుందాం అనే ఆలోచన కొందరికి, సంపాదించే దాంట్లోనే నలుగురికి సహాయం చేసేద్దాం అనుకునే మనుషులు ఇంకొంతమంది. ఇలాంటి కోవకు చెందినవారిలో ఒకరు జెఫ్ బెజోస్ మాజీ భార్య 'మెకెంజీ స్కాట్'. 2020 నుంచి ఈమె 19 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విరాళంగా ఇచ్చినట్లు.. ఫోర్బ్స్ నివేదించింది. 2019లో మెకెంజీ స్కాట్ జెఫ్ బెజోస్ విడాకులు తీసుకున్నప్పుడు.. అమెజాన్‌లో ఆమె వాటా దాదాపు 4 శాతం. ఎందుకంటే ఆమె ఈ-కామర్స్ దిగ్గజం స్థాపన, ప్రారంభ కార్యకలాపాలలో కీలక పాత్ర పోషించింది. ఆ సమయంలో ఈ నాలుగు శాతం వాటా దాదాపు 139 మిలియన్ షేర్లకు సమానం. 2019 నుంచి స్కాట్ తన వాటాలో 42 శాతం.. దాదాపు 58 మిలియన్ షేర్ల విలువను విరాళంగా ఇచ్చారు. మొత్తం మీద 19.25 బిలియన్ డాలర్లను (రూ. 1.70 లక్షల కోట్లు) విరాళంగా ఇచ్చినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. దీనికోసం ఆమె అమెజాన్‌లో తన వాటాను అమ్ముతూనే ఉంది. భారీ మొత్తంలో విరాళాలు అందిస్తున్నప్పటికీ.. మెకెంజీ స్కాట్ నికర ఆస్తుల విలువ 35.6 బిలియన్ డాలర్లు (రూ. 3.15 లక్షల కోట్లు)గా ఉంది .మెకెంజీ స్కాట్.. హొవార్డ్ విశ్వవిద్యాలయానికి 80 మిలియన్ డాలర్లు, వర్జీనియా స్టేట్ విశ్వవిద్యాల యానికి 50 మిలియన్ డాలర్లు, ఆల్కార్న్ స్టేట్ విశ్వవిద్యాలయానికి 42 మిలియన్ డాలర్లు, స్పెల్మాన్ కళాశాలకు 38 మిలియన్ డాలర్లు, యునైటెడ్ నీగ్రో కళాశాల నిధికి 70 మిలియన్ డాలర్లు, ఆఫ్రికన్ అమెరికన్ కల్చరల్ హెరిటేజ్ యాక్షన్ ఫండ్‌కు 40 మిలియన్ డాలర్లు, సెంటర్ ఫర్ డిజాస్టర్ ఫిలాంత్రోపీకి 60 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చారు.

### ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ ఆదాయం రూ. 656 కోట్లు

**క్యూ2లో అత్యధికంగా 375 వాహనాల డెలివరీ**

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మౌలిక రంగ దిగ్గజం ఎంఈఐఎల్ గ్రూప్‌లో భాగమైన ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రూ.656.62 కోట్ల ఆదాయం ప్రకటించింది. గత క్యూ2లో నమోదైన రూ. 523.70 కోట్లతో పోలిస్తే ఇది సుమారు 25 శాతం అధికం. లాభం రూ. 47.65 కోట్ల నుంచి 4 శాతం వృద్ధితో రూ. 49.43 కోట్లకు చేరింది. సమీక్షాకాలంలో 375 ఎలక్ట్రిక్ వాహనాలను డెలివర్ చేశామని, వీటిలో 25 ఎలక్ట్రిక్ టిప్పర్లు కూడా ఉన్నాయని ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ ఎండీ మహేష్ బాబు చెప్పారు. ఒక త్రైమాసికంలో ఇదే అత్యధికమని వివరించారు. కంపెనీ ఇప్పటివరకు 3,254 వాహనాలను అందించింది. 9,818 వాహనాలకి ఆర్డర్లతో భవిష్యత్ వృద్ధి అవకాశాలు పటిష్టంగా ఉన్నట్లు మహేశ్ బాబు చెప్పారు. నిర్వహణ సామర్థ్యాలను పెంచుకోవడంపై దృష్టి పెట్టడమనేది ఇటు ఆదాయం, లాభదాయకత వృద్ధికి దోహదపడినట్లు తెలిపారు.

## మర్చిపోయినా పరవాలేదు

- **గ్యాడ్జెట్ గుర్తు చేస్తుంది!**

**మాయా ట్యాగ్!:**

తాళాలు ఎక్కడో, వాలెట్ ఏ సోఫా కిందో, బ్యాగ్ ఎవరో తీసుకెళ్లారో? ఇలా మీ రోజూ వివిధ వస్తువుల 'సర్చ్ మిషన్'లా మొదలవుతుందా? ఇకపై ఏది పోయినా కంగారు పడాల్సిన పని లేదు! ఎందుకంటే నీ వస్తువులకి ఇప్పుడు బాడీగార్డ్ వచ్చేశాడు. అదే అమెజాన్ బేసిక్స్ ఏరో ట్యాగ్! ఇది మీ వస్తువులు ఎక్కడ ఉన్నాయో చెప్తుంది, అది కూడా ఒక్క బీప్‌తోనే! ఈ చిన్న తెల్ల ట్యాగ్‌లో బ్లూటూత్ 5.3 టెక్నాలజీ, ఆపిల్ ఫైండ్ మై నెట్‌వర్క్ సపోర్ట్, 80 డెసిబెల్స్ సౌండ్ అలర్ట్ ఉన్నాయి. వాలెట్, కీస్, బ్యాగ్ ఇలా దేనికైనా తగిలించుకొని వాడుకోవచ్చు. అవి కనిపించనప్పుడు, ఒక్కసారి ఫోనులో యాప్ ఓపెన్ చేసి బటన్ నొక్కితే చాలు, ఆ వస్తువు ఎక్కడుందో చెప్తుంది. తేలికగా ఉంటుంది, సిమ్ అవసరం లేదు, బ్యాటరీతో పనిచేస్తుంది. ధర రూ. 537 మాత్రమే!



**ప్రతి చిన్న విషయం గుర్తుపెట్టుకోలేని వారంతా ఇప్పు డు, టెన్షన్ పడాల్సిన పనిలేదు. ఎందుకంటే, ఇప్పుడు ఈ గ్యాడ్జెట్స్ మీ జ్ఞాపకాలను జాగృతం చేసే గ్యారంటీ ఇస్తున్నా యి. చీకట్లో బెడ్‌మీద పుస్తకం చదవాలంటే ఒకవైపు లైట్ కోసం పోరాటం, మరోవైపు 'స్విచ్ ఆఫ్ చెయ్యి!' అనే డిస్టర్బ్ చేసే డైలాగులు! ఇవన్నీ దూరం చేయడానికి ఇప్పుడు ఒక హీరో వచ్చేశాడు. అదే గ్లోకుసెంట్ బుక్ లైట్! చిన్నగా కనిపించే ఈ లైట్ పనిలో మాత్రం బాస్ లెవెల్! మూడు కలర్ మోడ్‌లు, ఐదు బ్రైట్‌నెస్ లెవెల్స్‌తో కళ్లకు ఇబ్బంది లేకుండా సాఫ్ట్‌గా వెలిగిస్తుంది. పుస్తకానికి క్లిప్‌లా తగిలించుకుని చీకట్లో చంద్రుడి వెలుగులో చదివేయొచ్చు. ఒక్కసారి చార్జ్ చేస్తే ఎనభై గంటల వరకు నిరంతరామంగా వెలుగుతుంది. యూఎస్‌బీ రీచార్జబుల్, ఫ్లెక్సిబుల్, పోర్టబుల్, క్యూట్ పుస్తకప్రియుల రాత్రుల కోసం పర్ఫెక్ట్ స్నేహితుడు! దీని ధర రూ. 1,449. - జనంసాక్షి:**

**టచ్‌తోనే తెలిసిపోతుంది**


చల్లని నీళ్లు తాగాలనుకుని బాటిల్ ఓపెన్ చేస్తే లోపల మరిగిన నీరు! చేతికి వేడి, ముఖానికి షాక్! ఇక ఆ కన్ఫ్యూజన్ స్టోరీకి ఎండ్! ఎందుకంటే ఎల్ఈడి స్మార్ట్ టెంపరేచర్ బాటిల్ నీళ్లు చల్లగా ఉన్నాయా, వేడిగా ఉన్నాయా ముందే చెప్తుంది. ఈ బాటిల్‌లోని డిస్‌ప్లేను టచ్ చేస్తే వెంటనే నీళ్ల ఉష్ణోగ్రత చూపిస్తుంది. చల్లగా ఉన్నాయా, వేడిగా ఉన్నాయా అన్నది సెకన్లలో బాటిల్ ఓపెన్ చేయకుండానే తెలుసుకోవచ్చు. హాట్ డ్రింక్స్‌ను పన్నెండు గంటలు, కూల్ డ్రింక్స్‌ను ఇరవై నాలుగు గంటల వరకు అదే టెంపరేచర్‌లో ఉంచుతుంది. స్టెయిన్లెస్ స్టీల్‌తో తయారైన ఈ బాటిల్ తేలికగా, క్యూట్‌గా, ఫ్యాన్సీగా ఉంటుంది. ధర రూ. 295 మాత్రమే!

## నైకా లాభాల కేక..

**ఏడాదిలో ట్రిబుల్**



**న్యూఢిల్లీ:** ఎఫ్ఎస్ఎన్ ఈ-కామర్స్ (నైకా మాతృ సంస్థ) సెప్టెంబర్ క్వార్టర్‌లో పటిష్ట పనితీరు నమోదు చేసింది. లాభం రూ. 34.4 కోట్లకు దూసుకుపోయింది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ. 10 కోట్లతో పోల్చి చూస్తే మూడింతలైంది. ఆదాయం 25 శాతం పెరిగి రూ. 2,346 కోట్లకు చేరుకుంది. క్రితం ఏడాది ఇదే కాలంలో ఆదాయం రూ. 1,875 కోట్లుగా ఉంది. జూన్ త్రైమాసికంతో పోల్చి చూస్తే లాభం 47 శాతం, ఆదాయం 9 శాతం చొప్పున పెరిగాయి. స్థూల వస్తు విక్రయ విలువ (జీఎంవీ) 30 శాతం పెరిగి రూ. 4,744 కోట్లకు చేరింది. వివిధ విభాగాల్లో వృద్ధి వేగాన్ని అందుకున్నట్టు నైకా వ్యవస్థాపకురాలు, సీఈవో ఫాల్గుణి నాయర్ తెలిపారు. సెప్టెంబర్ త్రైమాసికంలో 19 కొత్త స్టోర్లను ప్రారంభించినట్టు, దీంతో తమ ఓమ్ని ఛానల్ నెట్‌వర్క్ (ఆన్‌లైన్/ఆఫ్‌లైన్) మరింత బలపడినట్టు చెప్పారు. ఫ్యాషన్ విభాగం జీఎంవీ 37 శాతం పెరిగి రూ. 1,180 కోట్లుగా, బ్యూటీ జీఎంవీ 28% పెరిగి రూ. 3,551 కోట్లుగా ఉన్నాయి. త్రైమాసిక ఫలితాలు నైకా తన ప్రధాన సౌందర్య వ్యాపారాన్ని రెట్టింపు చేయడం ద్వారా లాభదాయకతపై దృష్టిపెట్టిన ట్లుచూపిస్తున్నాయి. బాలీవుడ్హీరోయిన్కత్రినా కైఫ్, హాలీవుడ్బ్యూటీరిహన్నాచేసిన యాడ్స్కలిసొచ్చాయి. అలాగేవ్యూహాత్మక భాగస్వామ్యాలను పెంచడం, ఆఫ్ లైన్ ఉనికిని విస్తరించడంవంటిబ్రాండ్ఉత్పత్తులఅమ్మకానికిదోహదపడ్డాచయి.




### తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అంబానీ

తిరుమల: భారతదేశంలో అత్యంత సంపన్నుడు, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేంకటేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులతో.. భక్తులకు మా నిరాడంబరమైన సేవను కొనసాగిస్తూ, తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కొరకు ఒక ఆధునికమైన, అత్యున్నత ప్రమాణాలతో కూడిన వంటశాలను (కిచెన్) నిర్మించనున్నట్లు తెలియజేయడానికి మేము ఎంతో గౌరవంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా అంబానీ పేర్కొన్నారు. ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానములు భాగస్వామ్యంతో మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో చేపడుతున్నాము. ఈ కొత్త వంటశాల అధునాతన ఆటోమేషన్‌ను కలిగి ఉంటుంది. ఇది ప్రతిరోజూ రెండు లక్షల కంటే ఎక్కువ మందికి కావలసిన భోజనాలను తయారుచేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. తద్వారా, ప్రతి భక్తుడికి అత్యంత భక్తి, పరిశుభ్రత, శ్రద్ధతో తయారుచేసిన పౌష్టికాహార అన్నప్రసాదం ప్రేమతో అందించడం జరుగుతుంది. తిరుమల.. విశ్వాసం, కరుణ నిస్వార్థ సేవకు శాశ్వత చిహ్నంగా నిలుస్తోంది. ఈ ప్రయత్నం ద్వారా, దేవాలయాలన్నింటికీ అన్నసేవ సంప్రదాయాన్ని విస్తరించాలనే ఏపీ సీఎం ఉన్నత ఆశయానికి సహకరించడం మాకు అదృష్టంగా భావిస్తు న్నాము. వేంకటేశ్వర స్వామివారికి సేవ చేయడం, 'ఏ భక్తుడూ ఆకలితో ఉండకూడదు' అనే తిరుమల దివ్య సంకల్పంలో ఒక చిన్న భాగం కావడం మాకు లభించిన భాగ్యం. ముఖేష్ అంబానీ.. కేరళలోని త్రిస్సూర్ జిల్లా, గురువాయూర్ పట్టణంలో ఉన్న గురువాయూర్ శ్రీ కృష్ణ దేవాలయాన్ని కూడా సందర్శించారు. ఆయన ఆ దేవాలయానికి రూ. 15 కోట్ల రూపాయలను విరాళంగా అందించారు.



## బంగ్లాకు పాక్ యుద్ధనౌక..

- **ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్?**

**ఢాకా:** దాయాది పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయి. బంగ్లాదేశ్ తాత్కాలిక సారథిగా మహమ్మద్ యూనస్ అధికారం చేపట్టిన తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయి. పాకిస్తాన్‌కు చెందిన కీలక నేతలు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా పాకిస్తాన్‌కు చెందిన నేవీ యుద్ధనౌక చిట్టగాంగ్ ఓడరేవుకు చేరుకుంది. పాక్ నేవీకి చెందిన యుద్ధనౌక, %ూచీఖీ ూూ×ఖీ%.. నాలుగు రోజుల సౌహార్ద పర్యటన నిమిత్తం బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ ఓడరేవుకు చేరుకుంది. ఈ విషయాన్ని బంగ్లా నేవీ సోషల్ మీడియా పోస్ట్‌లో ప్రకటించింది. బంగ్లాదేశ్ నేవీ పాక్ యుద్ధనౌకకు హృదయపూర్వక స్వాగతం పలికింది. అయితే, 1971 తర్వాత పాక్ యుద్ధనౌక బంగ్లాదేశ్ సందర్శించడం ఇదే తొలిసారి. ఇది పాక్ కొత్త ఎత్తుగడగా భారత్ భావిస్తోంది. ఆపరేషన్ సిందూర్‌తో ఎదురుదెబ్బ తగిలిన తర్వాత పాక్.. బంగ్లాదేశ్ ద్వారా మన దేశాన్ని చుట్టుముట్టాలని కుట్ర పన్నుతోందని




సమాచారం. ఇదిలా ఉండగా.. కెప్టెన్ షుజాత్ అబ్బాస్ రాజా నేతృత్వంలోని జుల్ఫికార్-క్లాస్ ఫ్రిగేట్ పిఎన్ఎస్ సైఫ్ సద్భావన పర్యటనలో భాగంగా బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ పోర్టుకు యుద్ధనౌక చేరుకుంది . పాకిస్తాన్ నేవీ చీఫ్ అడ్మిరల్ నవీన్ అష్రఫ్ ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి అధికారిక పర్యటన నిమిత్తం బంగ్లాదేశ్‌లో ఉన్న సమయంలో ఈ సందర్శన జరిగింది. మరోవైపు.. గత అక్టోబర్ ప్రారంభంలో పాక్ సైన్యంలో రెండో అత్యున్నత సైనిక కమాండర్ జనరల్ సాహిర్ షంషాద్ మీర్జా కూడా బంగ్లాదేశ్‌ను సందర్శించారు. మీర్జా తాత్కాలిక ప్రభుత్వ అధిపతి ముహమ్మద్ యూనస్, ఆర్మీ చీఫ్‌తో సమావేశమయ్యారు.

## మునీర్‌కు మరింత 'పవర్'..

- **పాక్ సర్కార్ కీలక నిర్ణయం!**

**ఇస్లామాబాద్:** పాకిస్తాన్ ప్రభుత్వం త్రివిధ దళాలను ఏకీకృత కమాండ్ కిందికి తీసుకు వచ్చేందుకు వీలుగా 'చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్'అనే కొత్త పోస్టును సృష్టించింది. ఇందుకోసం షెహబాజ్ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేపట్టింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243లో ప్రతిపాదించిన మార్పులతో 27వ రాజ్యాంగ సవరణ బిల్లును శనివారం సెనేట్‌లో ప్రవేశపెట్టింది. దీని ప్రకారం.. ఆర్మీ చీఫ్‌ను, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్‌ను ప్రధానమంత్రి సిఫారసు మేరకు అధ్యక్షుడు నియమిస్తారు. అనంతరం, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రధానితో చర్చించిన తర్వాత నేషనల్ స్ట్రాటజిక్ కమాండ్ అధిపతిని నియమిస్తారు. సైన్యం, వైమానిక, నౌకా దళాల మధ్య సమన్వయం కోసం సీడీఎఫ్ అధిపతిగా ఉంటారు. కాగా, ఈ నెల 28న పదవీ విరమణ చేయనున్న ఆసిఫ్ మునీర్‌ను కొత్తగా సృష్టిస్తోన్న సీడీఎఫ్‌గా నియమించనున్నట్లు పాకిస్తాన్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అదే జరిగితే మునీర్‌కు పాక్ సైన్యంపై మరింత పట్టు పెరుగుతుంది. ఆయనకు మరిన్ని పవర్ వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్తాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. భారత్ దాడుల కారణంగా పాకిస్తాన్ తీవ్రంగా నష్టపోయింది. పాక్ ఆర్మీకి భారత్ చుక్కలు చూపించింది. అనంతరం, దాడుల నుంచి తేరుకున్న పాక్.. తమ సైన్యంపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం అసిమ్ మునీర్‌ను ఫీల్డ్ మార్షల్ హోదాకు పదోన్నతి కల్పించింది. తద్వారా ఆయన దేశ చరిత్రలో ఈ పదవికి ఎదిగిన రెండవ అత్యున్నత సైనిక అధికారిగా నిలిచారు. అప్పటి నుంచి షెహబాజ్ ప్రభుత్వం మునీర్‌ను హైలైట్ చేస్తోంది.





## రష్యాలో కూలిన కుప్పకూలిన హెలికాప్టర్..

### ఐదుగురి మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు

**మాస్కో:** దక్షిణ రష్యాలో ఆర్మీకి చెందిన ఓ హెలికాప్టర్ అదుపుతప్పి ఒక్కసారిగా కుప్ప కూలిపోయింది. యుద్ధ విమానాల విడి భాగాలు తయారు చేసే కంపెనీకి చెందిన సిబ్బందితో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తూ డాగేస్తాన్‌లోని కాస్పియన్ సముద్ర తీరంలో నిర్మాణంలో ఉన్న అతిథి గృహంపై కూలిపోగా.. దీంతో హెలికాప్టర్‌లోని ఏడుగురు ప్రయాణికుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం.. సాంకేతిక లోపం కారణంగానే జరిగిందని ప్రాథమిక సమాచారం. ఈ ఘటనకు సంబంధించి.. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ హెలికాప్టర్‌లో కిజ్ల్యార్ ఎలక్ట్రో మెకానికల్ ప్లాంట్‌కు చెందిన సిబ్బంది ఉన్నట్లు రష్యా మంత్రి యారోస్లావ్ గ్లాజోవ్ వెల్లడించారు. సుఖోయ్, మిగ్ అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్‌లకు అవసరమైన గ్రౌండ్ కంట్రోల్, డయాగ్నస్టిక్ సిస్టమ్స్‌ను కిజ్ల్యార్ ఎలక్ట్రో మెకానికల్ ప్లాంట్ తయారుచేస్తుంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో హెలికాప్టర్ టెయిల్ విరిగిన తర్వాత పైలట్ దాన్ని నియంత్రించేందుకు చేసిన ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. పైలట్.. అత్యవసర ల్యాండింగ్ కోసం సముద్రం వైపు దాన్ని మళ్లించేందుకు ప్రయత్నించినప్పటికీ, హెలికాప్టర్ నిర్మాణంలో ఉన్న భవనంపై పడి మంటల్లో కాలిపోయింది. ఈ ఘటనపై రష్యా ఫెడరల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీ విచారణ చేపట్టింది..

## వైద్య చరిత్రలో అరుదైన ఘనత

**మొదటిసారి మరణానంతరం శరీరంలో రక్తప్రసరణ**

**న్యూఢిల్లీ వైద్యుల అద్భుత ప్రతిభ**

**న్యూఢిల్లీ (జనంసాక్షి):** దిల్లీ వైద్యులు వైద్య చరిత్రలో మరో కొత్త అధ్యాయానికి నాంది పలికారు. ద్వారకలోని మణిపాల్ ఆస్పత్రి వైద్యులు మరణించిన మహిళ శరీరంలో ఆగిపోయిన రక్తప్రసరణను తిరిగి ప్రారంభించారు. మరణించిన ఆమె అవయవాలను దానం చేసేందుకు వీలుగా ఈ ప్రక్రియను చేపట్టినట్లు వారు వెల్లడించారు. ఆసియాలోనే ఈ ఘనతను సాధించిన మొదటి ఆస్పత్రి తమదేనని ఛైర్మన్ డాక్టర్ శ్రీకాంత్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. మోటార్ న్యూరాన్ వ్యాధి కారణంగా పక్షవాతం బారిన పడిన గీతా చావ్లా (55) అనే మహిళ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండగా కుటుంబసభ్యులు నవంబర్ 5న అమెను మణిపాల్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. పరిస్థితి మరింత దిగజారడంతో నవంబర్ 6న మరణించింది. అయితే ఆమె అవయవాలు దానం చేయాలనుకుంటున్నట్లు మృతురాలి కుటుంబం తెలియజేయడంతో అక్కడి వైద్యబృందం నార్మోథెర్మిక్ రీజినల్ పెర్ఫ్యూజన్ అనే అరుదైన ప్రక్రియను నిర్వహించింది. ఎక్స్‌ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేటర్‌ను ఉపయోగించి వైద్యులు మృతురాలి ఉదర అవయవాలలో రక్త ప్రసరణను విజయవంతంగా పునఃప్రారంభించారు. అనంతరం అవయవాలు సేకరించారు. ఎన్ఆర్పీని ఉపయోగించి కాలేయం, మూత్ర పిండాలను సురక్షితంగా తీసి ఇతరులకు విజయవంతంగా అమర్చినట్లు వైద్యులు పేర్కొన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వారి నుంచే కాకుండా ఇకపై సహజ మరణాల తర్వాత కూడా మృతుల నుంచి అవయవాలు సేకరించడం సాధ్యమేనని నిరూపించామన్నారు.

## దుబాయ్‌లో ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలు

- **డిసెంబర్ 12 నుంచి 14 వరకు నిర్వహణ**

అబుదాబి: ప్రపంచ తెలుగు ఐటీ మహా సభలు 2025 డిసెంబర్ 12 నుంచి 14 వరకు యుఎఇలోని.. ప్రతిష్టాత్మక దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించనున్నట్లు ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్ల్యూటీఐటీసీ) అధికారికంగా ప్రకటించింది. మూడు రోజుల ఈ అంతర్జాతీయ మహా సభలు డిసెంబర్ 12న ప్రత్యేకమైన నెట్‌వర్కింగ్ ఈవెంట్ %ఱ% యాచ్ పార్టీతో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత డిసెంబర్ 13, 14 తేదీల్లో ప్రధాన సమావేశాలు, డబ్ల్యూటీఐటీసీకు నూతన నాయకత్వం వహించేవారు ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుంది. ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించబడే "ప్రపంచ తెలుగు ఐటీ మహా సభలు" ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సాంకేతిక నిపుణులు, ఆవిష్కర్తలు, వ్యాపారవేత్తల అత్యంత ప్రాధాన్యమైన ప్రపంచ సమావేశాల్లో ఒకటిగా అవతరించింది. 2023లో సింగపూర్‌లో నిర్వహించిన గత మహాసభలో 100 దేశాలను ప్రాతినిధ్యం వహించిన 3,000 మందికి పైగా ప్రతినిధులు పాల్గొని, సాంకేతిక రంగంలో తెలుగు వృత్తిపరుల ప్రపంచంలో వివిధ దేశాల్లో జరుగుతున్న మార్పులు, అధునాతన సాంకేతికతపై పెద్ద ఎత్తున్న చర్చించారు. 2025లో దుబాయ్‌లో జరగబోయే ఈ మహా సభ విజయ వారసత్వాన్ని కొనసాగిస్తూ, 2027లో జరగబోయే తదుపరి ద్వైవార్షిక ఎడిషన్‌కు వేదికను ఏర్పాటు చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా 100కి పైగా దేశాల నుంచి తెలుగు సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు ఒక వేదికపైకి రానున్నారు. ఈ మహాసభ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), బ్లాక్‌చైన్, క్వాంటం కంప్యూటింగ్, సెమీకండక్టర్ డిజైన్, క్లౌడ్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ, అగ్రిటెక్, ఫిన్‌టెక్, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ వంటి అత్యాధునిక రంగాల్లో జరుగుతున్న పురోగతులను ప్రదర్శించనున్నారు. యూఏఈ ప్రభుత్వానికి చెందిన మంత్రులు, రాజ కుటుంబ ప్రతినిధులు, విధాననిర్మాతలు అలాగే ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా నుంచి వచ్చే అంతర్జాతీయ ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఈ కార్యక్రమానికి తమ అధికారిక మద్దతును ప్రకటించాయి. రెండు రాష్ట్రాలు కూడా ఈ కాన్ఫరెన్స్‌లో తమ ప్రధాన సాంకేతిక, స్టార్టప్ అండ్ ఆవిష్కరణ కార్యక్రమాలను ప్రదర్శించనున్నాయి. రెండు రాష్ట్రాల నుంచి ముఖ్యాధికారులు, మంత్రులు పాల్గొని, తమ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ రోడ్‌మ్యాప్స్ ఇన్వెస్ట్‌మెంట్ అవకాశాలను వివరించనున్నారు. ఈ



భాగస్వామ్యం ద్వారా భారతదేశం ఒక గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా ఉన్న స్థాయిని మరింత బలపరచనుంది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి సిద్ధంగా ఉండేందుకు, డబ్ల్యూటీఐటీసీ దుబాయ్ లీడర్‌షిప్ టీమ్ ఇటీవల దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఒక ప్రణాళికా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో 40 మందికిపైగా కోర్ సభ్యులు, నిర్వాహకులు పాల్గొని, ఈ మహాసభకు సంబంధించిన లాజిస్టిక్స్ అమలు ప్రణాళికలను తుది రూపమిచ్చారు. ఈ సమావేశానికి డబ్ల్యూటీఐటీసీ అంతర్జాతీయ సమన్వయకర్తలు, యూఏఈ చాప్టర్ నాయకులు, ప్రముఖ ఐటీ నిపుణులు హాజరయ్యారు. ఈ సమావేశం ద్వారా భారతదేశం వెలుపల జరగబోయే ?అతిపెద్ద తెలుగు సాంకేతిక సదస్సు కోసం అధికారికంగా ప్రారంభమైనట్లు గుర్తించబడింది. ఈ కార్యక్రమంలోని ప్రధాన ఆకర్షణగా 2026-2028 కాలానికి నియమించబడిన డబ్ల్యూటీఐటీసీ గ్లోబల్ లీడర్‌షిప్ టీమ్ గ్రాండ్ ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సాంకేతిక నాయకత్వం, సహకారంలో ఒక కొత్త యుగానికి నాందిగా నిలవనుంది. సింగపూర్‌లో పొందిన అపార విజయానంతరం, ప్రపంచవ్యాప్తంగా తెలుగు సాంకేతిక నిపుణులను ఏకైకంగా కలపడానికి మా తదుపరి స్థానం దుబాయ్ అవుతుందని డబ్ల్యూటీఐటీసీ ఛైర్మన్ సందీప్ కుమార్ మక్తాలా తెలిపారు. ఈ మహాసభ కేవలం సాంకేతికత గురించి కాదు, ఇది తెలుగు గౌరవం, ఆవిష్కరణ, ప్రపంచ వేదికపై నాయకత్వం గురించి అని ఆయన పేర్కొన్నారు. డబ్ల్యూటీఐటీసీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలు, స్టార్టప్‌లు, పరిశోధకులు, అకాడెమిక్‌లు, వ్యాపార నాయకులు ఈ చారిత్రక కార్యక్రమంలో పాల్గొనడానికి ఆహ్వానిస్తున్నది. ప్రతినిధులు, ప్రసంగకారులు, స్పాన్సర్లు, భాగస్వాముల కోసం నమోదులు ఇప్పుడు ప్రారంభం అయ్యాయి.

## ఆడ్వాణీపై థరూర్ ప్రశంసలు.. అవి వ్యక్తిగత అభిప్రాయాలు

**కాంగ్రెస్**

**న్యూఢిల్లీ:** భాజపా సీనియర్ నేత ఎల్‌కే ఆడ్వాణీపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ప్రశంసలు కురిపించడంపై కాంగ్రెస్ స్పందించింది. అవి ఆయన వ్యక్తిగత అభిప్రాయాలని, పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేసింది. పార్టీలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని ఇవి ప్రతిబింబిస్తాయని తెలిపింది. "ఎప్పటి మాదిరిగానే శశి థరూర్ వ్యక్తిగత అభిప్రాయాలు వెల్లడించారు. ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలకు పార్టీతో సంబంధం లేదు. కాంగ్రెస్ ఎంపీగా, సీడబ్ల్యూసీ సభ్యుడిగా ఉన్న ఆయన.. అలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామ్య, ఉదారవాద స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది" అని కాంగ్రెస్ నేత పవన్ ఖేడా వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. భాజపా అగ్రనేత ఆడ్వాణీ 98వ పుట్టినరోజు సందర్భంగా శశిథరూర్ సోషల్ మీడియాలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత, ఆధునిక భారతాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ఆడ్వాణీ పాత్ర ఉందంటూ ఈ సందర్భంగా ప్రశంసలు కురిపించారు. దీనిపై మిశ్రమ స్పందనలు వచ్చాయి. సుప్రీం కోర్టు న్యాయవాది సంజయ్ హెగ్డే స్పందిస్తూ.. 1990లో చేపట్టిన రథయాత్రను ప్రస్తావిస్తూ థరూర్‌పై విమర్శలు గుప్పించారు. అయితే, థరూర్ మాత్రం ఆడ్వాణీని నెహ్రూ, ఇందిరాగాంధీలతో పోల్చుతూ తన వ్యాఖ్యలను సమర్థించుకునే ప్రయత్నం చేశారు.

# బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందే

- బీసీ రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య



**కామారెడ్డి నవంబర్ 9 (జనంసాక్షి):** కామారెడ్డి ఎన్నికల సమయంలో కామారెడ్డి కేంద్రంగా కర్ణాటక సీఎంతో ప్రకటన చేయించిన విధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందేనని 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ లో 42 శాతం రిజర్వేషన్ సాధనలో భాగంగా కామారెడ్డిలో ఈ నెల 15న నిర్వహించనున్న బీసీ ఆక్రోశ సభ సన్నాహక సమా వేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ 23 శాతం నుంచి 42 శాతానికి పెం చు తామని, విద్య, ఉద్యోగాల్లో 42శాతం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధి కోసం ఏడాదికి 20వేల కోట్లు ఖర్చు చేస్తామన్నారని, ఒక్కో మండలంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి నవోదయ స్టాండెడ్ లో విద్య అందిస్తామని, జిల్లాకు ఒక బీసీ కళాశాల ఏర్పాటు చేస్తామని, కులవృత్తులు, కుల సంఘాలకు చేయుతనిస్తామన్నారని తెలిపారు. 2023లో ప్రభుత్వం ఏర్పాటైతే కులగణన కోసమే ఏడాది సమయం తీసుకున్నారని, నాడు ఆర్టికల్ 342(ఏ)3 కింద కుల గణన చట్టం చేయవచ్చని ఓ చట్టాన్ని తాను రాసిచ్చా నని, దాని ప్రకారం కాకుండా వేరే విధంగా ఇచ్చా రన్నారు. రిజర్వేషన్ రాద్ధాంతం జరుగుతుంటే ముసా యిదా డ్రాఫ్ట్ ఇచ్చానని తెలిపారు. తమిళనాడు తరహాలో తెలం గాణలో కూడా రిజర్వేషన్ పెం చుకోవడానికి చట్టాన్ని రాసి ఇస్తే దానిని చూడలేదన్నారు. పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇదొక్కటే మార్గమని సీఎంను పిలుచుకుని ముసాయిదా తయారు చేసుకుని రెండు బిల్లులు తయారు చేసినట్టు పేర్కొన్నారు. ఈ రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపిస్తే ఆయన కేంద్రానికి పంపారని తెలిపారు. ఆ తర్వాత పంచాయతీరాజ్ చట్టం సవరణ చేస్తూ ఇచ్చిన జీఓలను సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధం గా ఉన్నాయని స్టే ఇస్తే సుప్రీంకు వెళ్లారని తెలిపారు. దీనికి 9వ షెడ్యూల్ చేర్చడమే పరిష్కార మార్గమని బీసీలను చైతన్యం చేయడం కోసం సభలు నిర్వహి స్తున్నట్టు తెలిపారు. తాము ఏ పార్టీ, సంఘానికి అను బంధం కాదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ కోసం సీఎం రేవంత్ రెడ్డి సిన్సియర్ గా ప్రయత్నం చేయ లేదని, ప్రధానిని కలవలేదని తెలిపారు. బీసీ రిజర్వే షన్ పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదని, బీజేపీ బీసీల పార్టీ కాదన్నారు. రిజర్వేషన్ అమలు చేస్తే కాంగ్రెస్ కు పేరొస్తుందని, తద్వారా అన్ని రాష్ట్రాల నుంచి ఈ డిమాండ్ పెరుగుతుందని రిజర్వేషన్ అమలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ కు కూడా చిత్తశుద్ధి లేద న్నారు. 2017 లోనే బీఆర్ఎస్ కులగణన ఎందుకు చేయలేదని, బీసీ రిజర్వేషన్ కోసం ఎందుకు ఆలోచిం చలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కూడా చారిత్రాత్మక తప్పిదం చేసిందన్నారు. బీజేపీతో కాంప్రమైజ్ అయి 33 శాతం నుంచి 23 శాతానికి తగ్గించుకుం దన్నారు. ప్రస్తుతం పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాల్సి వస్తే 23 శాతం తోనే వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 15 తర్వాత అన్ని జిల్లాలలో సభలు నిర్వహి స్తామని, అన్ని జిల్లాలలో కమిటీలు వేస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత జాతీయ స్థాయిలో ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

# అతి పెద్ద సైక్లింగ్ ఈవెంట్ హెచ్‌సిఎల్ సైక్లోథాన్

### హైదరాబాద్-2025 రికార్డు :

### ప్రారంభించిన గవర్నర్



**హైదరాబాద్, నవంబర్ 09 (జనంసాక్షి):** భారతదేశ సైక్లింగ్ చరిత్రలో మరో మైలురాయి నెలకొల్పుతూ, హెచ్సీఎల్ గ్రూప్ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా () పర్యవేక్షణలో నిర్వహి ంచిన సైక్లోథాన్ హైదరాబాద్ 2025 రికార్డు స్థాయి హాజరుతో విజయవంతంగా ముగిసిం ది. దేశవ్యాప్తంగా నుండి వచ్చిన 1,900 మందికి పైగా ప్రొఫెషనల్, అమెచ్యూర్ సైక్లిస్టులు, ఫిట్‌నెస్ ప్రియులు ఈ ప్రతిష్టాత్మక సైక్లింగ్ పోటీలో పాల్గొన్నారు. ఉస్మాన్ నగర్, వట్టినాగులపల్లి ప్రాంతంలోని ప్రైమ్ అరేనా నుంచి ప్రారంభమైన ఈ రేస్, నగరంలోని ఆధునిక దృశ్యాలు, పచ్చని పరిసరాలను దాటుతూ అదే ప్రదేశంలో ముగిసింది అనే థీమ్‌తో నిర్వహించిన ఈవెంట్ వ్యక్తిగత ఆరో గ్యం, ఫిట్‌నెస్, సస్టైనబుల్ లైఫ్‌స్టైల్‌పై దృష్టి పెట్టింది. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్ర మానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సైక్లిస్టు లు వివిధ విభాగాల్లో పోటీ పడి, మొత్తం రూ. 33.6 లక్షల బహుమతి నిధి కోసం తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇది భారతదేశంలో ఏ సైక్లింగ్ రేస్‌కీ లేని అత్యధిక బహుమతిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ.. హెచ్సీఎల్ సైక్లోతాన్ వంటి కార్యక్రమాలు ఫిట్‌నెస్, సస్టైనబిలిటీ, కమ్యూనిటీ వెల్‌బీయింగ్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న అవగాహనకు నిదర్శన మన్నారు. సైక్లింగ్ ఒక ఆరోగ్యవంతమైన, పచ్చని భారత దేశం వైపు పయనించే మార్గం అని వెల్లడించారు.. హెచ్సీఎల్ గ్రూప్ ప్రెసిడెంట్ (స్ట్రాటజీ) సుందర్ మహాలింగం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో సైక్లోతాన్ రెండవ ఎడిషన్ విజయవంతం కావడం గర్వకారణం అని, దేశవ్యాప్తంగా 16,000 మందికి పైగా రైడర్లను కలిపే కమ్యూనిటీగా ఇది ఎదిగిందన్నారు. సైక్లింగ్ కేవలం పోటీ మాత్రమే కాకుండా ఆరోగ్యం, పట్టుదల, సమాజంతో అనుబంధానికి చిహ్నం అని అన్నారు. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి మనిందర్ సింగ్ మాట్లాడు తూ.. ఈ ఎడిషన్ భారత్‌లో సైక్లింగ్ పెరుగు తున్న ప్రజాదరణకు స్పష్టమైన ఉదాహరణ అని అన్నారు. హెచ్సీఎల్ మద్దతుతో ప్రతిభా వంతులను ప్రోత్సహించడం, ఫిట్‌నెస్, సస్టైన బిలిటీ సంస్కృతిని పెంపొందించడం జరుగుతోందన్నారు.

# మంత్రి వివేక్‌తో కలిసి విస్తృత ప్రచారం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 09 (జనంసాక్షి):** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారం చివరి రోజైన ఆదివారం షేక్ పేటలో గల 61, 62వ బూత్ లలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విస్తృత ప్రచారం నిర్వహిం చారు. రాష్ట్ర కార్మిక, గనుల శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సునీతా రావులతో కలిసి ఆయన గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపివ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే చేసి చూపించిందని, కాంగ్రెస్ పార్టీ అనాదిగా గరీబోళ్లకు అండగా ఉంటుందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, పార్టీ నాయకులు బండారు రమేష్, నందగిరి రవీంద్ర చారి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, మోరపల్లి రమణారెడ్డి, సత్య ప్రసన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులే కాంగ్రెస్ ను ఓడిస్తారు



**హైదరాబాద్, నవంబర్ 09 (జనంసాక్షి):** జూబ్లీ హిల్స్‌లో కాంగ్రెస్ ను ఓడించాలని నిరుద్యోగులు తిరుగుతు న్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి కొత్త నోటిఫికేషన్ ఒక్కటైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పిజిఆర్ ను చంపిందే కాంగ్రెస్ పార్టీ అని.. 2004 నుంచి 2014 వరకు స్వర్ణయుగం అని సిఎం అన్నారని ఎద్దేవా చేశారు. సిఎం సొం త జిల్లాలోనూ ఆకలిచావులు మర్చిపో యారా? అని.. మాజీ సిఎం కెసిఆర్ ఏం చేశారో అధికారులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. కార్పొరేట్ తో పోటీపడి కెసిఆర్ పేదలకు విద్య అందించారని, తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసిందే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అని జగదీష్ రెడ్డి కొనియాడారు. ఉచిత బస్సు పేరు చెప్పి అసలు బస్సులే లేకుండా చేశారని, మహిళలకు ఉచితమన్నారని.. మగవాళ్లకు ఛార్జీలు డబుల్ చేశారని విమర్శిం చారు. కెసిఆర్ కుటుంబ సమస్యల గురించి సిఎం మాట్లాడా రని, కెసిఆర్ కుటుంబ విషయాలతో పార్టీకి ఏం సంబంధం? అని నిలదీశా రు. సిఎం అన్న కుమార్తె పెళ్లికి.. సిఎం భార్య, ఆయన కుమార్తె ఎందుకెళ్ల లేదని జగదీష్ రెడ్డి ప్రశ్నించారు.

# అత్తాపూర్‌లో కార్పొరేటర్ నూతన గృహప్రవేశం



**రాజేంద్రనగర్, నవంబర్9(జనంసాక్షి):** అత్తాపూర్ కార్పొరేటర్ మొంద్రా సంగీత గౌరీ శంకర్ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే కార్పొరేట్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ గౌడ్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, జిల్లా బిజెపి కార్యదర్శి మొంద్ర కొమరయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాజేందర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, సీనియర్ జర్నలిస్ట్ మ్యాడం మధు, కోలన్ సుభాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 9 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద శైవ క్షేత్రమైన వేము లవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. వరుసగా 2 రోజులు సెలవు రోజులు రావడం, కార్తీక మాసం కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లిం చుకున్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి పనులు ప్రారం భమైన క్రమంలో భక్తులకు లఘు దర్శనానికి మాత్ర మే అనుమతిస్తున్నారు. భీమేశ్వరా లయంలోనే భక్తులు కోడె మొక్కులు, అన్నపూజలు, అభిషేకాలు, నిర్వహించి తమ మొక్కులు చెల్లిం చుకు ంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

# మాగంటి సునీత గెలుపు ఖాయం





- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- షాద్ నగర్ నుంచి జూబ్లీహిల్స్ కు తరలిన గులాబీదండు

**షాద్ నగర్ (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీతమ్మ గెలుపు ఖాయమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సీనియర్ నాయకులు వై.రవీందర్ యాదవ్ అన్నారు. తమదైన శైలిలో ఓటర్లను ప్రసన్నం చేసుకునేలా గడపగడపకు బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ లో ఎక్కడ చూసినా భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాగంటి సున్నితమ్మను గెలిపించాలని కోరారు. షాద్ నగర్ నుంచి జూబ్లీహిల్ లో ప్రచారానికి భారీ ఎత్తున గులాబీదండు తరలి బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, యువ నాయకులు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ ఉప ఎన్నికల్లో ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించేలా బీఆర్ఎస్ విజయం ఉండబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**హైడ్రాతో పేదల బతుకులు ఆగం చేసిన కాంగ్రెస్**

హైడ్రాతో పేద ప్రజలను ఆగం చేసిన కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై రాష్ట్రమంతా చర్చ జరుగుతుందన్నారు. ఏ పార్టీ గెలిస్తే మేలు జరుగుతుందో ప్రజలకు తెలుసని, బీఆర్ఎస్ విజయాన్ని బలంగా ఓటర్లు కోరుకుంటున్నారన్నారు. ఏది ఏమైనా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని అన్నారు.

# మరో పంటకు సిద్ధమవుతున్న రైతన్న






**పెద్ద కొడప్గల్ నవంబర్ 09 (జనంసాక్షి):** గత సంవత్సరం పత్తి పంట దిగుబడి కంటే ఈసారి పెద్ద కొడప్గల్ మండలంలో దిగుబడి తగ్గింది. గతంలో పత్తి పంట ఎకరానికి సుమారు 12 క్వింటాళ్ల పైనే దిగుబడి వచ్చేది. ఈ సంవత్సరం వాన కాలంలో అధికంగా వర్షాలు కురవడంతో రైతులు ఆశించినంత పత్తి పంట దిగుబడి రాలేదు. ఈ సారి పత్తి పంట ఎకరాకు సుమారు 8 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. దీంతో నిరాశ చెందిన రైతన్న పత్తి కాడలను తొలగించి రెండో పంటకు సిద్ధమవుతున్నాడు. రెండవ పంటలో భాగంగా శనగ, జొన్న, మొక్కజొన్న పంటలు పెట్టడానికి ఏర్పాటు చేసుకుంటున్నారు.

# విద్యార్థులకు న్యాయ సేవలపై అవగాహన



**సుల్తానాబాద్,నవంబర్ 09(జనంసాక్షి) :** జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని మహాత్మా జ్యోతి రావు పులే బాలికల హాస్టల్ లో న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు పై రిటైనర్ లాయర్ ఆవుల శివకృష్ణ, పారా లీగల్ వాలంటీర్ పూర్ణ చందర్‌లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అససియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, పిఎల్వీ శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.


# గూగుల్ మ్యాప్స్‌లోనూ ఆర్టీసీ టికెట్లు




**హైదరాబాద్, నవంబర్ 09 (జనంసాక్షి):** ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు గుడ్ న్యూస్! ఇకపై ఆర్టీసీ యాప్ లేదా వెబ్‌సైట్‌లోనే కాకుండా గూగుల్ మ్యాప్స్ ద్వారా కూడా బస్సు టికెట్లు బుక్ చేసుకోవచ్చు. టికెట్ బుకింగ్ మాత్రమే కాదు.. మీరు వెళ్లాలనుకునే రూట్‌లో గమ్యస్థానానికి చేరుకునేందుకు బస్సులు ఎప్పుడెప్పుడు ఉన్నాయి? ఏ బస్సు ఎక్కితే ఎంత సమయంలో వెళ్లవచ్చనే తదితర వివరాలను కూడా చూసుకోవచ్చు. ఈ మేరకు ఏపీఎస్ ఆర్టీసీ కొత్త సదుపాయం తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. ఇప్పటికే గూగుల్ మ్యాప్స్‌తో అనుసంధానం కూడా అయ్యింది. సాధారణంగా మనం ఎక్కడికైనా వెళ్లాలంటే రూట్ మ్యాప్ కోసం గూగుల్ మ్యాప్స్‌లో వెతుకుతుంటాం. అప్పుడు కాలినడక, మోటర్ సైకిల్, బస్సు, ట్రైన్ వంటి ఆప్షన్లు కనిపిస్తాయి. వాటిలో ఏది సెలెక్ట్ చేసుకుంటే, దాని ప్రకారం ఎంత సమయంలో వెళ్లవచ్చు? ఏ రూట్‌లో వెళ్తే తక్కువ టైమ్‌లో గమ్యస్థానాలకు చేరవచ్చనే అన్ని వివరాలు కనిపిస్తాయి. ఇప్పుడు ఏపీఎస్ఆర్టీసీ అనుసంధానం కారణంగా.. మనం ఏదైనా రూట్ సెర్చ్ చేసినప్పుడు బస్సు ఆప్షన్ కూడా చూపిస్తుంది. బస్సు ఆప్షన్ ఎంచుకున్నప్పుడు మనం వెళ్లాల్సిన రూట్‌లో ఏ సమయంలో బస్సు ఉందనే వివరాలను చూపిస్తుంది. ఏ బస్సు ఎక్కితే ఎంత సమయంలో గమ్యస్థానాలకు వెళ్లవచ్చనే వివరాలను చూపిస్తుంది. అలాగే బుక్ టికెట్ అనే సదుపా యం కూడా ఉంటుంది. బుకింగ్ ఆప్షన్ మీద క్లిక్ చేయగానే.. నేరుగా అది ఏపీఎస్ఆర్టీసీ వెబ్‌సైట్‌కు రీడైరెక్ట్ అవుతుంది. అక్కడ ప్రయాణి కులు తమ వివరాలను ఎంటర్ చేసి, ఆన్‌లైన్‌లో ఈజీగా టికెట్ బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ విధానాన్ని ఇప్పటికే విజయవాడ – హైదరాబాద్ రూట్‌లో ప్రయోగాత్మకంగా పరిశీక్షించారు.

ఈ పైలట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలను ప్రారంభిం చేందుకు చర్యలు చేపట్టారు. త్వరలోనే ఏపీలో ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# తెలంగాణ అడవుల్లో 60 కొత్త సీతాకోక చిలుక జాతులు



**హైదరాబాద్, నవంబర్ 09 (జనంసాక్షి):** తెలంగాణలోని ములుగు జిల్లా అడవుల్లో కొత్త జీవ వైవిధ్య సంపద వెలుగులోకి వచ్చింది. లక్నవరం, తాడ్వాయి, పస్రా అడవుల్లో నిర్వహించిన ప్రత్యేక సర్వేలో మొత్తం 60 రకాల కొత్త సీతాకోక చిలుక జాతులు గుర్తించబడి నట్లు తెలుస్తోంది. ఈ సర్వేలో దేశంలోని 8 రాష్ట్రాల వైల్డ్‌లైఫ్ విభాగాలు, వరల్డ్ వైల్డ్ ఫర్ నేచర్ సంస్థల నిపుణులు పాల్గొన్నారు. మొత్తం 60 మంది పరిశోధకులు మూడు రోజుల పాటు ములుగు అడవుల్లో పర్యటించి సీతాకోక చిలుకల వివిధ జాతులను గుర్తించారు. ఈ సర్వేలో బయటపడ్డ కొత్త జాతులు తెలంగాణ జీవ వైవిధ్యానికి కొత్త అందాన్ని తెస్తాయని నిపుణులు పేర్కొన్నారు. జిల్లాలో ఇంత పెద్ద స్థాయిలో సీతాకోక చిలుకల జాతులు గుర్తించబడటం ఇదే మొదటిసారి అని స్థానిక రేంజర్ నరేందర్ తెలిపారు. ఈ పరిశోధనతో ములుగు జిల్లా పేరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందనుందనే నమ్మకం వారు వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌తోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి



### డివిజన్ ప్రచారంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, నవంబర్ 09 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఆయన మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను దారి పొడవునా ప్రజలను కలుస్తూ.. వారితో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్నారు. మోతినగర్ వీధుల్లో తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. ప్రజలతో మాట్లాడుతూ మీరు వేసే ఓటుతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన చెప్పారు. మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారం చూపిస్తాన్నారు. మేం వేసే ప్రతి అడుగు భావితరాల భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధి కోసమేనని భట్టి విక్రమార్క చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ... స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న నవీన్ యాదవ్ ను ఇక్కడ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉప ఎన్నిక రోజు తప్పనిసరిగా ప్రతి ఓటరు.. తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలునిచ్చారు.

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ను గెలిపిస్తాయి





- నవీన్ యాదవ్ కు ప్రజల నుంచి అపూర్వ మద్దతు
- రేవంత్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు స్వాగతిస్తున్నారు : నీలం మధు ముదిరాజ్
- ఆఖరి రోజు షేక్ పేట్ డివిజన్ లో మంత్రి వివేక్ తో కలిసి విస్తృత ప్రచారం

**హైదరాబాద్, నవంబర్ 09 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలు పు ఖాయమైందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. జుబ్లిహిల్స్ ఉపఎన్నికల ప్రచారానికి చివరి రోజైన ఆదివారం షేక్ పేట్ పరిధిలోని పలు వార్డులు, కుమ్మరి బస్తీ, మున్నూరు కాపు సంఘం, గంగపుత్ర సంఘం వారితో, తదితర ప్రాంతాలలో మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి, ఇంచార్జీలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప పోరులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అన్నివర్గాల నుంచి అపూర్వ మద్దతు లభిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో 14000 కి పైగా నూతన రేషన్ కార్డు లను అందించడంతో పాటు 8000 మందికి పైగా లబ్ధి దారులను ఆయా రేషన్ కార్డు లలో చేర్చడం జరిగిందన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. ఉచిత బస్ పథకం ద్వారా జూబ్లిహిల్స్ లో పది లక్షల మందికి పైగా లబ్ధి పొంది సుమారుగా రూ.130 కోట్లను అదా చేసు కోవడం జరిగిందన్నారు.గృహ లక్ష్మీ పథకం ద్వారా 25,925 కుటుంబాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు 19,658 కుటుంబాలకు రూ. 500 వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని వెల్లడించారు. దానికి తోడు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణాలకు టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ మాత్రం నిత్యం బస్తీ ప్రజలకు అందుబాటులో ఉండే బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయిం చిదన్నారు. నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లినా ప్రజలు నవీన్ యాదవ్ కు బ్రహ్మరథం పడుతున్నారని స్పష్టం చేశారు. జూబ్లిహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమైం దన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

# త్వరలో టెట్ నోటిఫికేషన్..!?



**మలి విడత నోటిఫికేషన్‌పై కసరత్తు**

**హైదరాబాద్, నవంబర్ 09 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాదికి తొలి విడత టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ టెట్ 2025నిర్వహించిన సంగ తి తెలిసిందే. ఇక మలి విడత నోటిఫికేషన్‌పై కసరత్తు ప్రారంభమైంది. టెట్ నిర్వహించేందుకు అనుమతి కోరుతూ తాజా గా పాఠశాల విద్యా శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్.. ఈ మేరకు ఈ ఏడాదికి రెండో సారి టెట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంది. 2025 సంవత్స రానికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ ఈ ఏడాది జూన్‌లో జారీ చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తిచేయగా జులై 22న ఫలితాలు కూడా వెల్లడించారు. ఇక జాబ్ క్యాలెండర్ ప్రకారం రెండో విడతకు నోటిఫికేషన్ నవంబర్‌లో ఇవ్వాల్సి ఉంది. మరోవైపు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల ల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కూడా టెట్‌లో అర్హత సాధించాలని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగ తి తెలిసిందే. ఇందులో భాగంగా వారంతా తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే టెట్ పాస్ కావాల్సి ఉంది. దీంతో నవంబర్‌లో విడుదల చేసే టెట్‌కు ప్రభుత్వం ముందుగా జీవోలో సవరణ చేసి నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది.తాజాగా విద్యాశాఖ పంపిన ప్రతిపాదనలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఉపాధ్యాయుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా టెట్ పాస్ కాని ఉపాధ్యా యులు సుమారు 45 వేల మంది వరకు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ గణాంకాలు తేల్చాయి. మరోవైపు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా డిసెంబరు 12 వరకు సెలవులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో ఇన్‌ఛార్జి కార్యదర్శిగా ఉన్న శ్రీదేవసేన దీనిపై ఏ విధమైన నిర్ణయం తీసుకుంటారనేది వేచిచూడాలి. ఇదిలా ఉంటే టెట్‌పై రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నాయి. టెట్ నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నాయి.

# వరి ధాన్యం దొంగతనం



**దాదాపు 10క్వింటళ్లు ధాన్యం దోపిడీ జరిగిందన్న మహిళ రైతు**

**చిగురుమామిడి నవంబర్ 09(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలోని ఐకెపి సెంటర్ వద్ద పోసిన వరి ధాన్యాన్ని గుర్తు తెలియని దొంగలు ఆదివారం తెల్లవారుజామున ఎత్తుకెళ్లారని బాధిత మహిళా రైతు శ్యామకూర అంజవ్వ విలపి ంచారు.కొనుగోలు సెంటర్ వద్ద వడ్లు ఆరబోయగా అందులోనుండి దాదాపు 10క్వింటాళ్ల వరకు వరి ధాన్యంను ట్రాక్టర్లో పోసుకొని ఎత్తుకెళ్లి నట్లు పేర్కొన్నారు.వెంటనే సమాచారాన్ని ఐకెపి మహిళా సంఘం సెంటర్ నిర్వాకులకు,ఐకెపి అధికారులకు, పోలీసులకు బాధిత మహిళ రైతు సమాచారం అందించారు.ఐకెపి సీసీ సత్యనారాయణ,మహిళా సంఘం సెంటర్ నిర్వాహకులు శ్రీమూర్తి లత,బుర్ర శ్రీలతతోపాటు పోలీసు లు వచ్చి వరి ధాన్యాన్ని పరిశీలిం చారు.ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద రైతులు ఆరుగాలం కష్టపడి పండి ంచి పోసిన పంటకు రక్షణ లేకపోవడం దారుణ మని కానవేణి రాజు అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అకాల వర్షాలతో నానా ఇబ్బందులు పడుతూ ధాన్యాన్ని కొనుగోలు సెంటర్ కు తరలిస్తే కొను గోలు సెంటర్ల వద్ద పరిస్థితి ఇలా ఉంటే తమా పరిస్థితి ఎలా అని రైతులు ప్రశ్నించారు.మహిళా సంఘం సభ్యు లు మాట్లాడుతూ గతంలో ఎప్పుడు కూడా ఇలాంటి సంఘటన జరగలేదని భవిష్యత్తులో జరగకుం డా చూస్తామని వారు రైతులకు హామీ ఇచ్చారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డా ఖమ్మం కార్పొరేషన్

- ప్లాన్లో చూపేది ఒకటి.. కట్టేది మరొకటి
- నిద్రావస్థలో టౌన్ ప్లానింగ్

**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం కార్పొరేషన్ పరిధి లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఎంతలా అంటే.. బహుళ అంతస్తుల నిర్మాణాలు నిబంధనలను తుంగలో తొక్కి యదేచ్చగా సాగుతున్నాయి. ఖమ్మం నగరం అక్రమ నిర్మాణాల నిలయంగా మారుతుంది. ప్లాన్ ఒకటి ఉంటే కట్టేదో మరోలా చేస్తున్నారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డొమెస్టిక్, కమర్షియల్ అని తేడా లేకుండా పలువురు నిర్మాణదారులు ఇష్టానుసారంగా అంతస్తులు పెంచేస్తుండటంపై నగర వాసులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

**ఏ వీధి చూసినా అక్రమమే..**

వైరా రోడ్, నెహ్రూ నగర్, నిజాంపేట, శ్రీనగర్, రాపర్తి నగర్, బ్యాంకు కాలనీ, వీడియోస్ కాలనీ, ఇల్లందు రోడ్, శ్రీరామ్నగర్ వంటి ప్రాంతాల్లో నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా భవనాలు కట్టుకుంటూ రోడ్లను ఆక్రమించడం పరిపాటిగా మారింది. సిటిజన్ పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో అనుమతులు తీసుకోవడం సులభతరం కావడంతో, పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రణాళిక ప్రకారం నిర్మాణాలు జరగాలంటే అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాల్సి ఉండగా, ఫిర్యాదులు వచ్చినప్పుడే కదిలే పరిస్థితి నెలకొంది. ఇక షాపింగ్ మాల్స్, ఆసుపత్రులు కూడా నిబంధనలకు లోబడకుండా అనుమతులకు మించి అంతస్తులు నిర్మిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.



కొంతమంది పెద్దల రాజకీయ జోక్యంతో అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనుకాడు తున్నారన్న మాటలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. నగరంలో నిబంధనలు పాటించని నిర్మాణాలు పెరగడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ సమస్యలు తీవ్రమయ్యాయని, వెంటనే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# మా 2,500 రూపాయలు ఎప్పుడిస్తారు?







**హైదరాబాద్, నవంబర్ 09 (జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నాయ క త్వాన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు రోడ్ షోకు గులాబీ సైనికులు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక సందర్భంగా ఆదివారం సాయంత్రం లక్ష్మీనరసింహా నగర్ చౌరస్తా లో కేటీఆర్ రోడ్ షో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజర య్యేం దుకుగాను ఎంపీ రవిచంద్ర నేతృత్వంలో ప్రగతినగర్, లక్ష్మీనరసింహా నగర్, యూసఫ్ గూడ బస్తీ, చెక్ పోస్ట్, కృష్ణానగర్ తదితర చోట్ల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, మహిళలు, మైనారిటీలు, యువత పెద్ద సంఖ్యలో ఉత్సాహభరిత వాతావరణం లో కాలినడకన బయలుదేరారు. బీఆర్ఎస్ ప్రచార రథాలు, భారీ గులాబీ జెండాలు చేతబట్టి ఒంటెలు, గుర్రాలపై, ఒగ్గ డోలు వాయి స్తూ, కళాకారులు నృత్యం చేస్తూ, తీన్మార్, డీజే, డప్పు చప్పుళ్లు, కేరింతలు, మహిళలు బోనాలను తలలపై పెట్టుకుని, బతుకమ్మలు ఆటాపాటల మధ్య గులాబీ కండువాలు మెడలో వేసుకుని.. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కారు గుర్తుకే మన ఓటు అని పెద్ద పెట్టున నినాదాలిస్తూ కాలినడకన ముందుకు సాగారు. మా ఫ్రీ స్కూటీలు ఏవి?, మా 2,500 రూపాయలు ఎప్పుడిస్తారు, మా 4,000 రూపాయల పింఛన్ ఏమైంది?, మా బతుకుల్ని కూల్చేస్తున్న ఈ హైడ్రా సర్కార్ మాకొద్దు? అనే ప్లకార్డులు చేతబట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ సుమారు 5వేల మందికి పైగా కేటీఆర్ ఉత్తేజి త ప్రసంగాన్ని వినేందుకుగాను రోడ్ షోకు తరలివెళ్లారు. ఈ సంద ర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట పార్టీ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, పుస్తె శ్రీకాంత్, మర్రి రంగారావు, వాసాల వెంకటేష్, ఆర్వీ మహేందర్, గొల్ల నర్సింగరావు యాదవ్, గుండ్లపల్లి శేషగిరిరావు, జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులు ఉన్నారు.

# మా భూమి మారడం లేదు..!

**రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పెట్టుకున్న**

**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు రైతుల భూ సమస్యలు తీర్చేటందుకు వచ్చాయని ప్రతి రైతు భావించారు. ఇందులో రైతులకు ఉన్న భూమి చిక్కులు ఏమున్నా ఈ సదస్సుల ద్వారా తొలుగుతాయని ప్రభుత్వం సూచించింది. అదేవిధంగా రైతులు వారి భూమి సమస్యలు తొలగించాలని రెవెన్యూ సదస్సులో దరఖాస్తు పెట్టుకున్న అధికారులు వాటిని ముట్టుకున్న పాపాన పోలేరు. ఇందులో భాగంగానే రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా మండల పరిధిలో రెవెన్యూ సదస్సులు కొనసాగాయి. ఇందులో చాలా మంది రైతులు తన భూమి సమస్యల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా సాలుకాలేవని రైతులు పేర్కొంటు న్నారు. ప్రధానంగా కొన్ని పట్టా భూములకు పొర పాటున నిషేధిత భూములుగా భూభారతిలో చూపెట్టడం జరిగింది. పూర్వం నుంచి పట్టాగా ఉన్న నిషేధించబడిన భూములుగా గత ప్రభుత్వంలో పడ్డాయి. ఈ అడ్డంకులను తొలగిం చమని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో దరఖా స్తులు పెట్టి నెలలు గడుస్తున్నా మా భూములు నిషేధిత భూమి జాబితాలో నుంచి అధికారులు తొలగించడం లేదు. ఆ భూమి కొడుకు, బిడ్డలకు విరాసత్ చేద్దామన్న కావడం లేదు. మా భూము లను ఈ జాబితాలో నుంచి తీయండి సారుఅని రైతులు మొరపెట్టుకు ంటున్నారు. షాద్నగర్ పరిధిలో ఉన్న భూములకు డిమాండ్ ఎక్కువ ఉందని కలెక్టర్ వాటిని ముట్టుకోవడం లేదని అధికారులు పేర్కొం టున్నారు ఆర్డీవో పరిధిలో ఉన్న రైతు భూ సమస్య ఏ మాత్రం క్లియర్ కావడం లేదని రైతులు గగో లు పెడుతున్నారు. ఇకనైనా మా భూములను నిషేధించబడిన జాబితాలో నుండి తొలగించగలరని రైతులు వాపోతున్నారు.




# నిట్‌లో అన్నివర్గాల విద్యార్థులకు 'గేట్' ఉచిత శిక్షణ



**హనుమకొండ (జనంసాక్షి):** నేషనల్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్) ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యయనార్థం ప్రవేశపెట్టిన ఉచిత గేట్ కోచింగ్ క్లాసులను ఇప్పుడు అన్ని వర్గాల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కార్యక్రమ ం ద్వారా జనరల్, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర వర్గాలకు చెందిన విద్యార్థులు, అలాగే నిట్, వరంగల్ పరిసర ప్రాంతాల ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు ప్రయోజనం పొందవచ్చని నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి తెలిపారు. ఈ కోచింగ్ కార్యక్రమం అన్ని ఇంజినీరింగ్ విభాగాలను కవర్ చేస్తూ ఈనెల 17 నుంచి జనవరి 9 వరకు వరకు 8 వారాలపాటు కొనసాగుతుందన్నారు. గేట్ పరీక్షకు సన్నద్ధమవుతున్న ప్రతి విద్యార్థికి సమాన అవకాశం, నాణ్యమైన మార్గదర్శకత్వం అందించాలనే నిట్ సంకల్పాన్ని ఈ విస్తరణ ప్రతిబింబిస్తుందన్నారు. ఆసక్తిఉన్న విద్యార్థులు సూచించిన మార్గదర్శకాలప్రకారం నమోదు చేసుకుని తరగతులను హాజరుకావచ్చన్నారు. అప్లికేషన్ ఫారం, నిబంధనలు, ఇతర వివరాలు వరంగల్ నిట్ వెబ్‌సైట్‌లోని నోటిఫికేషన్ల విభాగంలో nitw.ac.in వద్ద అందుబాటులో ఉన్నాయని నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి తెలిపారు.

# హైడ్రా కాపాడిన పార్కులో వనభోజనాలు

- సత్యనారాయణ వ్రతం చేసి సంబరాలు చేసుకున్న నివాసితులు
- హైడ్రాకు మద్దతు తెలిపిన కాలనీవాసులు




**హైదరాబాద్, నవంబర్ 09 (జనంసాక్షి):** నిజంపేట మున్సిపాలిటీ కోశల్యానగర్లోని హైడ్రా కాపాడిన బనియన్ ట్రీ పార్కులో స్థానికులు ఆదివారం వనభోజనాలు చేశారు. కార్తీకమాసం కావడంతో సత్యనారాయణ వ్రతం నిర్వహించిన అనంతరం స్థానికులంతా కలసి హైడ్రా కాపాడిన పార్కులో ఆదివారం సంబరాలు చేసుకున్నారు. నిజాంపేట మున్సిపాలిటీలో ఇటీవల హైడ్రా రెండు పార్కులను హైడ్రా కాపాడింది. బృందావన్ కాలనీలో 2300 గజాల పార్కును కాపాడగా.. కౌశల్యానగర్ కాలనీలోని 300ల గజాల విస్తీర్ణంలో ఉన్న బనియన్ ట్రీ పార్కును కబ్జాల నుంచి రక్షించింది. కౌశల్యానగర్ కాలనీలోని 300 గజాల పార్కుకు చుట్టూ ఆక్రమణదారులు ప్రహరీ నిర్మించి కాజేశారు. ఎవరూ పార్కులోకి రాకుండా అడ్డుకున్నారు. అలా ఆక్రమణలో వున్న పార్కును కాపాడి కోశల్యానగర్ కాలనీవాసులకు హైడ్రా అప్పగించింది. అందుకే కాలనీవాసులు బనియన్ ట్రీ పార్కుకు చేరుకుని కార్తీక వనభోజనాలు చేశారు. అదేపార్కులో కాలనీ వాసులు శ్రీ సత్యనారాయణ స్వామివ్రతం చేసారు. దాదాపు వెయ్యి మంది కలసి ఈ ఉత్సవాలను జరుపుకున్నారు. పిల్లలు పెద్దలు హైడ్రా జిందాబాద్ అంటూ హైడ్రాకి హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలియచేసారు. ప్లకార్డులు ప్రదర్శించి హైడ్రాకు మద్దతు పలికారు. అలాగే బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీలో ఫార్చ్యూన్ మెడోస్ కాలనీలో అడ్డుగోడలు తొలగించి వెనువెంటనే సిమెంట్ రోడ్డు వేసిన హైడ్రాకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. హైడ్రా వచ్చింది దారులు తెరిచిందంటూ కీర్తించారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్లు లేక అవస్థలు

## బాధితుల ఆవేదన



**నెరడిగొండ నవంబర్9(జనంసాక్షి):** మండలంలోని చిన్న బుగ్గారాం గ్రామానికి చెందిన అనిల్ ఆదివారం రోజున సాయంత్రం ఓ గుర్తు తెలియని కారు ఢీకొనడంతో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన వ్యక్తిని తక్షణ చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రథమి ఆరోగ్య కేంద్రం ఆస్పత్రికి తరలించగా,అక్కడ డ్యూటీ డాక్టర్లు అందుబాటులో లేకపో వడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చికిత్స కోసం ఆస్పత్రికి చేరుకున్న బాధితులు,వారి కుటుంబ సభ్యులు ఆవే దన వ్యక్తం చేస్తూ,ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు లేని పరిస్థితి వల్ల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా యని వాపోతున్నారు.స్థానికులు వైద్య సిబ్బ ందిపై చర్యలు తీసుకోవాలని, ఆస్పత్రిలో ఎల్లప్పుడూ డ్యూటీ డాక్టర్లు అం దుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రకృతి ఒడిలో పరవశిస్తూ..

## సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచీ ప్రయాణం



**హైదరాబాద్, నవంబర్ 09 (జనంసాక్షి):** కృష్ణానదిపై నల్లమల అందాలను తిలకిస్తూ ప్రకృతి ఒడిలో పరవశిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల నుంచి శ్రీశైలానికి సాగే లాంచీ ప్రయాణం శనివారం పున ఃప్రారంభమైంది. వారానికి మూడుసార్లు అంటే మంగళవారం, గురువా రం, శనివారాల్లో ఉదయం 9 గంటలకు లాంచీ సోమశిల నుంచి పర్యాటకులతో ప్రారంభమవుతుంది. ఈ ప్రయాణానికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1600 టికెట్ ధరలు వసూలు చేస్తున్నారు. సోమశిల నుం చి శ్రీశైలం వెళ్లడానకి లాంచీకి ఆరు గంటల సమయం పడుతుంది. నిర్వాహకులు పర్యాటకులకు మధ్యాహ్న భోజనం, స్నాక్స్ వంటివి అందజేస్తారు. తొలిరోజు 65 మంది టూరి స్టులు శ్రీశైలం బయల్దేరారు. ముందుగా గంగమ్మకు పూజలు నిర్వహించి ప్రయాణాన్ని పర్యాటక శాఖ అధికారి నరసింహ తదితరులు ప్రారం భించారు. శ్రీశైలం నుంచి మళ్లీ ఆదివారం ఉదయం 9 గంటలకు తిరుగు ప్రయాణం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. పూర్తి వివరాల కోసం www.tgtdc.in అనే వెబ్సైట్లో సంప్రదించవచ్చు.

## ముల్కనూరు విద్యార్థి ఆదిత్యకు

# రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్

## హర్యానా నేషనల్‌కు ఎంపిక



**భీమదేవరపల్లి నవంబర్ 09(జనంసాక్షి) :** ఇటీవల హైదరాబాద్ జింఖానా గ్రౌండ్‌లో జరిగిన ఎస్జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ముల్కనూరు ఏకేవీఆర్ కళాశాల విద్యార్థి మాడుగుల ఆదిత్య క్రీడా ప్రతిభతో మెరిశాడు.400 మీటర్ల ఆడిల్స్ పోటీలో పాల్గొన్న ఆదిత్య ఒక్క నిమిషంలో లక్ష్యాన్ని చేధించి గోల్డ్ మెడల్ సాధించాడు.ఈ విజయంతో ఆదిత్య ఈ నెల 25న హర్యానాలో జరగనున్న నేషనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి,ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ అధ్యాపకులు విద్యార్థులు ఆదిత్యను సన్మానించి అభినందించారు. ఆదిత్య మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఫుడ్డులో పురుగులు.. శుభ్రతలో డొల్ల

- పరిశుభ్రత పాటించని హోటల్స్, రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లు
- కన్నెత్తిచూడని అధికార యంత్రాంగం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లాలో రోజురోజుకు విచ్చలవిడిగా వెలుస్తున్న బిర్యానీ కేంద్రాల్లో హోటల్స్, రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లలో పరిశుభ్రత నాణ్యత పాటించకపోవడంతో తినే ఆహారంలో తరచుగా పురుగులు ఈగలు దోమలు రావడం పరిపాటిగా మారింది. సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే హోటల్స్ బిర్యాని సెంటర్లు టిఫిన్ సెంటర్లపై అధికార యంత్రాంగం కనీసం కన్నెత్తి చూడకపోవడంతోనే వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. గత కొన్ని రోజులు క్రితం షాద్ నగర్ పట్టణంలోని ఓ బిర్యాని రెస్టారెంట్లో బిర్యాని తిని ఆ కుటుంబం మొత్తం ఆసుపత్రి పాలైన ఘటన జిల్లావ్యాప్తంగా చర్చనియంశంగా మారింది. ప్రతిరోజు ఎక్కడో చోట టిఫిన్ సెంటర్లో బిర్యానీలో పురుగులు, దోమలు, ఈగలు బొద్దింకలు వస్తున్న పరిస్థితి నెలకొన్న అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. షాద్ నగర్, శంషాబాద్, రాజేంద్రనగర్, మహేశ్వరం, చేవెళ్ల, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో ఎక్కువగా ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఒకరోజు ముందుగా మిగిలిన చికెన్ ముక్కలను ఫ్రీజ్ లో పెట్టి మరుసటి రోజు బిర్యానీలో కలిపి కస్టమర్లకు ఇస్తున్నరన్న ఆరోపణలు పెద్దఎత్తున వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి పూర్తిస్థాయిలో బిర్యాని కేంద్రాలు హోటల్స్ రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లను తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



**అధికారులపై విమర్శల వెల్లువ...**

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎన్నో రకాల పేరు గాంచిన హోటల్లు రెస్టారెంట్లు బిర్యాని కేంద్రాలు కొనసాగుతున్నాయి ప్రజల కోసం పనిచేసే అధికారులు సైతం కాసులకు కక్కుతి పడి పనిచేస్తున్నారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. ఏదైనా హోటల్లు రెస్టారెంట్లపై వార్తలు వచ్చినప్పుడు మాత్రమే హడావిడి చేసి ఆ తర్వాత మామూలు తీసు కొని మేనేజ్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తు న్నాయి. సగటు సామాన్య పౌరులపై బాధ్యతా యుతంగ వ్యవహరించాల్సిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు అన్ని గాలికి వదిలేసి హోటల్ల పైన చర్యలు తీసుకోకుండా ఏదో నామమాత్రంగా తనిఖీలు చేసి వెళ్తున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
10 నవంబర్ 2025

# నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

- వేలకోట్లతో జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి చేసుకోవచ్చు
- హరీష్ రావుకు, టిఆర్ఎస్ నేతలకు మతిభ్రమించింది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్ (జనంసాక్షి) : అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వేల కోట్లతో అభివృద్ధి పనులు చేసుకునే అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన యూసుఫ్ గూడాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నవీన్ యాదవ్ స్థానికుడు, మంచి సేవకుడు, ఈ పదవి ఉన్నా లేకున్నా స్థానికంగా సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టిన వ్యక్తి అని డిప్యూటీ సీఎం వివరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న తపన, సత్తా, సంకల్పం ఉన్న యువ నాయకుడు నవీన్ యాదవ్ అని తెలిపారు. అటువంటి యువకుడిని గెలిపించుకోవడం ద్వారా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వసతి, రేషన్ కార్డులు వంటి పనులు వేగంగా పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున నవీన్ యాదవ్ ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలను విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసారని డిప్యూటీ సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సుమారు 100 కోట్లతో కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోనే అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడు ఎకరాలు వంటి గొప్ప గొప్ప కార్యక్రమాలు చేపడతామని భ్రమలు కల్పించిన బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పరిపాలించి ఏ ఒక్క హామీని పూర్తి చేయలేదని విమర్శించారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలకి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికి లక్ష కోట్లకు పైగా ఖర్చు చేస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం, టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలుగా ఇవ్వలేని రేషన్ కార్డులను కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం కాదు చేర్పులు మార్పుల కార్యక్రమాన్ని పూర్తి చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పెద్ద సంఖ్యలో ఉన్న పేద బిడ్డలు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఉచితంగా చదువుకునేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు మహిళా సంక్షేమాన్ని విస్మరించారని, వడ్డీ లేని రుణాలను పక్కకు పెట్టారని అన్నారు. కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 15 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసాం అన్నారు. ఓవర్సీస్ స్కాలర్షిప్, ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని, పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 10 లక్షలకు పెంచామని తెలిపారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం రాష్ట్రంలో మొదటి దశలో 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చి శరవేగంగా నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. రెండేళ్ల కాలంలోనే గ్రూప్ టు పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు కూడా అందించామని 70 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం, ప్రైవేట్ రంగంలో లక్షలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించిందని తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలిస్తే మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- వచ్చే 10ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది
- సినీ కార్మికులకు, టెలివిజన్ రంగం వారికి మా ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది
- టెలివిజన్ రంగం వారికి కూడా త్వరలో అవార్డులు ఇవ్వబోతున్నాం
- సినీ,టెలివిజన్ రంగం ప్రతినిధుల కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి




హైదరాబాద్ (జనంసాక్షి) : బేగంపేట టూరిజం ప్లాజాలో తెలంగాణ టెలివిజన్ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో 24 క్రాఫ్ట్స్ సినీ కార్మికుల కార్తీక మాస ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సమ్మేళనంలో మాజీ కేంద్రమంత్రి వేణు గోపాల చారి, సినీ పరిశ్రమకు చెందిన 38 సంఘాల ప్రతినిధులు, ప్రముఖ నటీనటులు, సినీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సినీ కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలపై విశ్లేషణాత్మక చర్చ జరిగింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ "మీ అందరికీ కార్తిక మాసం శుభాకాంక్షలు. మీరంతా మా కుటుంబ సభ్యులు. మీ ఆత్మీయ సమ్మేళనానికి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా,మీ మనిషిగా ఇక్కడికి రావడం సంతోషంగా ఉన్నది. నవీన్ యాదవ్ గెలిస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. మీ చిత్రపురి సమస్యను తప్పక పరిష్కరిస్తాను. చిన్న నటులకు కూడా అందులో అవకాశం కల్పించాలనే నిర్ణయం తీసుకున్నాం. త్వరలో టెలివిజన్ రంగం వారికి కూడా అవార్డులు ప్రకటించబోతున్నాం. మీరు ఓటు రూపంలో మాకు అండగా ఉండండి, మీకు కావలసిన సహాయాన్ని నేను భరోసా ఇస్తున్నాను. హైదరాబాద్‌కు చిత్ర పరిశ్రమ రావడానికి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీనే, ప్రోత్సహించింది కూడా కాంగ్రెస్ పార్టీనే. సినీ కార్మికులు, టెలివిజన్ రంగం నటీనటులు, టెక్నికల్ నిపుణులు అందరికీ మా ప్రభుత్వం అండగా ఉంటుంది. పిలిస్తే పలికే మంత్రిగా నేనున్నాను, మీకు ఏ సమస్య ఉన్నా నా దగ్గరికి రావచ్చు.కాంగ్రెస్ పార్టీ అందరిదీ, అందరినీ ముందుకు తీసుకెళ్లే పార్టీ.సినీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే నవీన్ యాదవ్‌ను గెలిపించాలని మీ కుటుంబ సభ్యునిగా అడుగుతున్న.కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా టెలివిజన్ రంగాన్ని ఆదుకుంటుందనీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా మాటిస్తున్న." అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తికి ఖైదీ బెదిరింపు మెయిల్

లక్నో (జనంసాక్షి) : జైలులో ఉన్న ఖైదీ హైకోర్టు న్యాయమూర్తికి బెదిరింపు మెయిల్ పంపాడు. ఆయనను చంపుతానని బెదిరించాడు. పోలీస్ కానిస్టేబుల్ మొబైల్ నుంచి ఈ మెయిల్ పంపాడు. దర్యాప్తు చేసిన పోలీసులు ఆ ఖైదీతోపాటు కానిస్టేబుల్‌పై కేసు నమోదు చేశారు. అనుభవ్ మిట్టల్ అనే వ్యక్తి నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా సుమారు ఏడు లక్షల మంది పెట్టుబడిదారులను రూ.3,700 కోట్ల మేర మోసగించాడు. ఈ కుంభకోణానికి సంబంధించి ఇప్పటికే 324 క్రిమినల్ కేసులు అతడిపై నమోదయ్యాయి. 2017లో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ అనుభవ్ మిట్టల్‌ను అరెస్ట్ చేసింది. సహ నిందితులైన భార్య ఆయూషి, తండ్రి సునీల్ మిట్టల్ కూడా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. లక్నో జైలులో ఉన్న అనుభవ్ మిట్టల్, మరో ఖైదీ ఆనందేశ్వర్ అగ్రహారి మధ్య శతృత్వం ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పుడు కేసులో అతడ్ని ఇరికేందుకు కుట్ర పన్నాడు. నవంబర్ 4న విచారణ కోసం అనుభవ్‌ను కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్కార్ట్‌గా పోలీస్ కానిస్టేబుల్ అజయ్ కుమార్ ఉన్నాడు. మరోవైపు తన కేసు స్థితిని తెలుసుకునే నెపంతో ఆ కానిస్టేబుల్ మొబైల్ ఫోన్‌ను అనుభవ్ తీసుకున్నాడు. శతృత్వం ఉన్న తోటి ఖైదీ ఆనందేశ్వర్ పేరుతో నకిలీ ఈ మెయిల్ ఐడీ క్రియేట్ చేశాడు. హత్య చేయబోతున్నట్లు అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి బెదిరింపు మెయిల్ పంపాడు. మరునాడు ఆ మెయిల్ సెండ్ అయ్యేలా టైమ్ సెట్ చేశాడు. నవంబర్ 5న హైకోర్టు న్యాయమూర్తికి అందిన బెదిరింపు మెయిల్‌పై పోలీసులు దర్యాప్తు చేశారు. పోలీస్ కానిస్టేబుల్ అజయ్ కుమార్ మొబైల్ నుంచి బెదిరింపు మెయిల్ వచ్చినట్లు సైబర్ సెల్, క్రైమ్ బ్రాంచ్ పోలీసులు తెలుసుకున్నారు. ఆ పోలీస్‌ను ప్రశ్నించగా జరిగిన సంగతి చెప్పాడు. ఈ నేపథ్యంలో అనుభవ్ మిట్టల్‌తోపాటు కానిస్టేబుల్ అజయ్ కుమార్‌పై పలు సెక్షన్ల కింద నవంబర్ 7న కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# ఢిల్లీలో వాయుకాలుష్యంపై ఆందోళన



జనం నిరసన

న్యూఢిల్లీ (జనంసాక్షి) : దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత స్థాయిలు మరింత దిగజారుతున్నాయి. దీంతో ఢిల్లీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఇండియా గేట్ వద్ద భారీ నిరసన చేపట్టారు. ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో గాలి నాణ్యత స్థాయిలు 400 కంటే ఎక్కువగా నమోదయ్యాయి. దీంతో దేశ రాజధాని రెడ్ జోన్‌లోకి ప్రవేశించింది. ఆదివారం ఢిల్లీలో భారీ నిరసన ప్రదర్శన జరిగింది. ఆప్, కాంగ్రెస్ కార్యకర్తలతోపాటు ఢిల్లీ వాసులు ఇండియా గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. జీవించే హక్కు తమకు ఉన్నదని నినాదాలు చేశారు. దేశ రాజధానిలో వాయు కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన విధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఇండియా గేట్ వద్ద ఎలాంటి నిరసనలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. కేవలం జంతర్ మంతర్ వద్ద మాత్రమే నిరసనలు చేయాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసుల చర్యపై ఢిల్లీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్‌కు రాష్ట్ర ఉర్దూ అకాడమీ 'జీవిత సాఫల్య పురస్కారం'



అమరావతి (జనంసాక్షి) : ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత ప్రస్తుత సయ్యద్ నశీర్ అహమ్మద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉర్దూ అకాడమీ ప్రతి ఏడాది మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకుని జరుగు విద్యా దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తున్న "జీవిత సాఫల్య" పురస్కారానికి ఎంపికయ్యారు. ఈమేరకు ఆదివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ముఖ్య కార్యనిర్వహణాధికారి షేక్ మహమ్మద్ గౌస్ పీర్ నుండి నశీర్ అహమ్మద్ వర్తమానం అందుకున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లిం జనసముదాయాలు నిర్వహించిన పాత్రను వివరిస్తూ గత మూడు దశాబ్దాలుగా విశేష కృషి చేస్తున్న నశీర్ 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి వెలువరించారు. ఈ గ్రంథాలు ఉర్దూ భాషతోపాటుగా తెలుగు, హిందీ, తమిళం, కన్నడం, గుజరాతి భాషలలో వెలువడ్డాయి. నశీర్ అహమ్మద్ కేవలం చరిత్ర గ్రంథ రచన, ప్రచురణతో సరిపెట్టుకోకుండా స్వాతంత్ర్య సమర యోధుల త్యాగమయ, సాహసోపేత పోరాటాలను, స్వాతంత్ర్య సాధనలో వారి పాత్రను ప్రజలకు, ముఖ్యంగా యువత, విద్యార్థులకు తెలియపర్చుతూ పలు ప్రచార కార్యక్రమాలను దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అవిశ్రాంతంగా నిర్వహిస్తున్నారు. చరిత్ర గ్రంథాల రచన, ప్రచురణను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృష్టితో నిర్వహిస్తున్న నశీర్ అహమ్మద్ తన కుటుంబం, తన సన్మిత్రుల ఆర్థిక సహకారంతో ప్రచురించిన గ్రంథాలను ఎంపిక చేసిన వందలాది గ్రంథాలయాలను, చరిత్రకారులకు, జర్నలిస్టులకు తమ వదాన్యుల చిరుగానుకగా అందిస్తున్నారు. ఈ గ్రంథాల పీడీఎఫ్ ఫైళ్ళను ప్రత్యేకంగా తయారుచేయించి కోరినవారికి అంతర్జాలం ద్వారా వేలాది పాఠకులకు అందజేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాఠకుల సౌకర్యార్థం తన గ్రంథాలన్నిటినీ అంతర్జాల మాధ్యమాల ద్వారా అందుబాటులో ఉంచారు. ఈ విధంగా సుమారు మూడు దశాబ్దాలుగా సయ్యద్ నశీర్ అహమ్మద్ అవిశ్రాంతంగా సాగిస్తున్న కృషికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉర్దూ అకాడమీ 2025 ఏడాదికి గాను ఆయనకు ప్రతిష్టాత్మక 'జీవిత సాఫల్య' పురస్కారం ప్రకటించింది. ఈ పురస్కారం క్రింద 25,000 రూపాయలు నగదు, జ్ఞాపికతో సయ్యద్ నశీర్ అహమ్మద్ ను నవంబరు 11న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేస్తున్న పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తదితర ప్రముఖులు పాల్గొని పురస్కార గ్రహీతలను సత్కరించనున్నారు.

# ఇప్ప పువ్వు లడ్డూలతో ఆదాయం

- 1.27 కోట్ల టర్నోవర్
- ఆదివాసీ మహిళల విజయగాథ





హైదరాబాద్, నవంబర్ 9 (జనంసాక్షి) : ఆర్థికాభివృద్ధిలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న భీమ్ భాయి ఆదివాసి మహిళా సహకార సంఘం ఇప్పపువ్వు లడ్డూల ఉత్పత్తితో ఆదివాసీ మహిళలు వార్షికంగా రూ 1.27 కోట్ల టర్నోవర్ సాధిస్తున్నారు. ఆదివాసీ మహిళలను అభినందించారు.

మహిళల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం చేయూతగా ఉంటున్నది. ఆదివాసీ గిరిజన మహిళల సంపూర్ణ ఆర్థిక చేకూర్పుకు ఉట్నూర్ ఐటిడిఎ నైపుణ్యాభివృద్ధి విభాగం ద్వారా కృషి చేస్తున్నది. ఆరోగ్యసంరక్షణలో ప్రకృతిసిద్ధంగా లభించే ఆహార పదార్థాలకు ప్రాధాన్యత పెరుగుతున్నది. అందులో ఆదివాసీ గిరిజనుల జీవన విధానంలో అత్యంత పోషక విలువలున్న ఇప్పపువ్వు కు చాలా విశిష్ఠత ఉంది. స్వయం సహాయక సంఘాలతో ఆదివాసీ గిరిజన మహిళలు ఆర్థిక అక్షరాస్యత సాధించారు. వారికి ప్రకృతిసిద్ధంగా లభిస్తున్న ఇప్పపువ్వు తో లడ్డూల తయారిపై మహారాష్ట్ర లోని యవత్మాల్ జిల్లాకు 12 మందిని పంపి, శిక్షణ ఇప్పించారు. ఉట్నూర్ లో రూ 40 లక్షల వ్యయంతో నెలకొల్పిన ఇప్పపువ్వు లడ్డు తయారీ యూనిట్ కు ట్రైకార్ నుండి సబ్సిడీగా 60% ఇచ్చారు. 30% బ్యాంకు రుణం కాగా, మహిళల వాటాగా 10% భరించడం జరిగింది. ఇప్పపువ్వు లడ్డుల తయారిలో జాతీయ పోషకాహార సంస్థ నిపుణులు నిర్దేశించిన ప్రమాణాలు ప్రకారం ఇప్పపువ్వు కు పల్లీలు, నువ్వులు,బెల్లం, కాజు, ఎండు ద్రాక్ష లను కలిపి,సన్ ఫ్లవర్ ఆయిల్ తో రుచి నాణ్యత, పోషక విలువలుండే లడ్డూలు తయారు చేస్తున్నారు. ఈ పదార్థాలను స్థానికంగా హోల్ సేల్ షాప్స్ నుండి తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం మార్చి నెలలో లభించే ఇప్పపువ్వు ను ఉమ్మడి ఆదిలాబాద్ ముఖ్యంగా కుమరం భీం- ఆసిఫాబాద్ జిల్లా నుండి ఆదివాసీ గిరిజనుల నుండి దాదాపు 150 క్వింటాళ్ళును సేకరించి, ఐటిడిఎ గోడౌన్ లో నిల్వ చేస్తున్నారు. దాదాపు వంద కుటుంబాలు ఇప్పపువ్వు సేకరణ ద్వారా లబ్ధిపొందుతున్నాయి.

గిరిజన పోషణ మిత్ర పథకం కింద పోషక విలువలున్న ఇప్పపువ్వు లడ్డులను ఉట్నూర్ ఐ టి డి ఎ పరిధిలోని 77 ఆశ్రమ పాఠశాలలకు ప్రతి నెలా 2,300 కిలోలను సరఫరా చేస్తున్నారు. ఓపెన్ మార్కెట్ లో ప్రతి నెలా 900 కిలోల లడ్డూలు విక్రయిస్తున్నారు. ఆశ్రమ పాఠశాలలకు కిలో రూ. 320/- చొప్పున, ఓపెన్ మార్కెట్ లో కిలో రూ 360/- చొప్పున విక్రయిస్తున్నారు. హైదరాబాద్ శిల్పరామం లోని ఇందిరా మహిళా శక్తి కేంద్రం లో ఒకటి, బాలాపూర్ లో ఒక ఇప్పపువ్వు లడ్డు విక్రయ కేంద్రం ఏర్పాటుచేశారు. శిల్పారామం లో వారానికి 15 కిలోలు, బాలాపూర్ లో వారానికి 25 కిలోల ఇప్పపువ్వు లడ్డులు విక్రయం అవుతున్నాయి. ఆదివాసీ గిరిజనులే ఇక్కడ ఇప్పపువ్వు లడ్డులు అమ్ముతున్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా దర్బార్ సందర్భంగా ఐ టి డి ఎ ప్రాంగణంలో ఒక స్టాల్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పపువ్వు లడ్డూలు తయారీ,విక్రయం ద్వారా వార్షికంగా రూ. 1 కోటి 27 లక్షలు టర్నో వర్ సాధించినట్లు భీం భాయి ఆదివాసీ మహిళా సహకార సంఘం నిర్వాహకురాలు భగూ భాయి తెలిపారు. తద్వారా తమ సంఘం కు ప్రతి నెలా రూ 3 లక్షలు లబ్ది చేకూరుతున్నట్లు ఆమె తెలిపారు. ఉట్నూర్ లో పర్యటించిన సందర్భంగా ఆదివాసీ మహిళల సాధికారతను తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క), ఆదివాసీ మహిళలను అభిందించారు. మహిళల కృషిని, ఆర్థిక స్వావలంబన గురించి మన్ కీ బాత్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తావించారు. గిరిజన ప్రాంతంలోని సహజ వనరుల ఆధారిత జీవనోపాధి పెంపుదలకు, ఐ టి డి ఎ చేపట్టిన ఆదివాసీ మహిళా సాధికారతకు ఇదొక ప్రతీకగా ఎదుగుతున్నది.



# ఎన్ని జిమ్మిక్కులు చేసినా జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



హైదరాబాద్ (జనం సాక్షి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ కపట నాటకాలు ఆడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను తట్టుకోలేక రకరకాల జిమ్మిక్కులు ఆడుతున్నారని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్నారు కాబట్టి.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చి ఎన్నికల్లో గెలవాలని కుయుక్తులు చేసిందని ఆరోపించారు. కానీ ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఆశాభంగం తప్పదని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పార్టీ లేకపోతే ముస్లింలు లేరని ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయని కొప్పుల ఈశ్వర్ తెలిపారు. దీనిపై ముస్లిం వర్గాల్లో తీవ్రమైన చర్చ జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఎన్నికల ప్రచారం కోసం వెళ్తుంటే ప్రజల నుంచి తీవ్ర నిరసనలు వస్తున్నాయని అన్నారు. ప్రజలకు చేసేందేమీ లేక.. చెప్పుకోవడానికి ఏమీలేక తిట్ల పురాణంతో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షోలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎంతసేపు కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను నిందించడం తప్ప.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చెప్పుకునే విధంగా ఏదీ చేయలేదని విమర్శించారు.

జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి హైడ్రా దెబ్బ తగులుతుందని కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఓటమి భయంతోనే ఇప్పుడు రకరకాల జిమ్మిక్కులు చేస్తున్నారని అన్నారు. ఓటర్లను కొనే ప్రయత్నంలో భాగంగా ఒక్కో ఓటుకు రూ.5వేలు ఇచ్చే పనిలో మంత్రులు బిజీగా ఉన్నారని అన్నారు. ఎన్ని చేసినా ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని స్పష్టం చేశారు. ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370